శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, ఇక్కడ రెండు పాయింట్సు. ఇప్పుడు గౌరవ సభ్యులు లెవ దీసిన సమస్యలో లీగల్ యాస్పెక్ట్ వుంది. ఆ లీగల్ యాస్పెక్ట్ శాసనసభయొక్క మెజారిటీ ఒపీనియన్ పైన డిసైడ్ చేయవలసిన లీగల్ యాస్పెక్ట్ కాదేమో అని నామనవి. అది కోర్టులో డిసైడ్ కావలసి వున్నది. ఇక్కడ మెజారిటీ వుందని పోలీసులు పెళ్లగించును అన్నంతమాత్రాన ఒక ఇల్లీగల్ థింగ్ లీగల్ కాదని నా మనవి. ఇల్లీగలిటీ మెజారిటీ ఓటుపైన లీగల్‌గా మార్చడానికి వీలువుండదు. ఆ అడ్జర్నమెంటు మోషనుకు సంబంధించినంతవరకు రాజధాని నగరమైన హైదరాబాదు సిటీ కార్పొరేషను మేయరుపైన జరిగిన అవమానం అనే సమస్యయే కాకుండా ఈ ఇన్సిడెంటు వల్ల రాష్ట్రము మొత్తముమీద అటు ఆంధ్రప్రజలు అని, ఇటు తెలంగాణాప్రజలు అని ఉద్రేకాలు చెలరేగి అవమానాలకు, అరాచకాలకు, దౌర్జన్యాలకు దారి తీసే ఈ దురదృష్టకరమైన గవర్నమెంటు నిర్ణయము చాల ప్రమాదకరమైన నిర్ణయము. దీనిని నార్మల్‌గా చూడవలసినది కాదు. అందువల్ల అడ్జర్నమెంటు మోషను అలౌ చేయడము, ధర్మము అవుతుంది.

మిస్టర్ స్పీకర్ :— అడ్జర్నమెంటు మోషను కాని, రూలు 74 కాని పార్టీల లీడర్సుకు పంపిస్తాను. ఏవి ఎడ్మిట్ చేయాలి, ఏమి చేయక్కరలేదు అని మీరే డిసైడ్ చేయండి అని నేను అడిగినదానికి సమాధానము చెప్పండి.

శ్రీ కె. లక్ష్మీనారాయణ :— అధ్యక్షా, జనరల్ ఇష్యూగా తీసుకొని మెంబర్సమీదే వదిలిపెడతాను అంటే ఎలా ? It is a special situation. You are hearing the leaders of different parties.

Mr. Speaker :—If I abrogate my responsibility under the rules, I don't think I can be here. I am only saying that I want guidance of the leaders of the parties on this issue.

Sri G. Sivaiah :—The hon. Speaker has to adhere to the rules. We can only represent. Therefore you can decide on these things. I only raise a legal issue. You can have the clarification from the Government regarding the island question. I can decide matters about this, Sir,

Mr. Speaker :—If I once admit the matter, all the other points you can raise at your liberty. So far as I am concerned, I am concerned only with the procedure as laid down under the rules. I am telling the House I will strictly follow the procedure. Under Rule 74 also I will be compelled to admit hereafter only one per day.

Sri V.B. Raju :—The matter here is actually for interpretation. మీరు ఆ స్థానములో కూర్చున్నప్పుడు దృష్టిలోకి తీసుకోవలసిన విషయాలు రెండు. మీకు సలహా యివ్వడానికి, మీకు సహాయము చేయడానికి, హౌస్‌లో బిజినెస్ సక్రమముగా జరగడానికి ఇక్కడున్న అన్ని పార్టీల లీడర్సు మీతో సంప్రతించడము మంచిదే. దానిని ఎవరూ కాదనడము లేదు. అది అవసరము కూడ లేదు. మీరు ప్రైమాఫేసీగా చూడవలసిన విషయాలు రెండు. రీసెంట్ అక్కరెన్స్ అవునా కాదా అనేది. మేటర్ ఆఫ్ అర్జెన్సీ ఇందులో వున్నదా లేదా అనేది. లచ్చన్నగారు కలసిచ్చినట్లుగా ఇంతవున్న ఇంపార్టెంట్ మేటర్ మన దురదృష్టము కాని, చరిత్రలో ఇంకవుండదు? అధ్యక్షా, ఇంత మీరు ఆలోచిస్తున్నారు.

Mr. Speaker :—I am not expressing any opinion in this respect.

శ్రీ వి. బి. రాజు :— తమరు ప్రొసీజరు సంగతి చెబుతున్నారు.

Mr. Speaker :— I only say I am pointing out to the House the procedure laid down. So far as this is concerned I am not expressing any opinion.

శ్రీ వి. బి. రాజు :— ఇక్కడ ప్రొసీజరు కాదు అధ్యక్షా, పెషెంటు చచ్చిపోతే ఎట్లా చచ్చిపోయడని ఆలోచిస్తూ కూర్చోము. అప్పుడు పర్వడిన పరిస్థితులవైపు దృష్టిని వెంటనే మరల్చుతాము. అక్కడ సలహా యిచ్చేదాని కన్న లీడర్సు యిక్కడే వున్నారు. అందరూ చెబుతున్నారు. ప్రొసీజరు వుండనివ్వండి, లేకపోనివ్వండి ఏదైనా కాని గవర్నమెంటు ఇంటువంటి పరిస్థితిని పర్వాటు చేసినపుడు మనయొక్క సేఫ్ మరియు మెటుకు, డెమక్రటిక్ ఫంక్షనింగ్‌కి యిబ్బంది కలిగే విధంగా గవర్నమెంటు ఒక సిచ్యుయేషనును క్రియేట్ చేసినప్పుడు దానిని చర్చించక పోతే దేనిని చర్చించాలి ?

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్) :— అధ్యక్షా, మూలు రోజుల క్రింద అడ్జర్నమెంటు మోషను యిచ్చినప్పుడు ఈ రోజే కాదు. తమరు పదే పదే ఈ విషయము కలవిస్తున్నారు. ఏదో ఎక్స్‌ట్రాడినరీ గ్రేవ్ సిచ్యుయేషను ఎరైజ్ అయితే తప్ప జనరల్‌గా అడ్జర్నమెంటు మోషను అడ్మిట్

చేయడము అని ప్రిసైడింగ్ ఆ సర్స్ కాన్ఫరెన్స్‌లో ఒక పాలసీగా నిర్ణయించ బడినది అనేది చెబుతూ వుంటారు. ప్రిసైడింగ్ ఆఫీసర్స్ దృష్టిలో ఎక్స్‌ట్రాడినరీ ప్రొసీడ్ సిచ్యుయేషను ఏది అనేది నిర్వచనము చెబితే మంచిది. అడ్జర్న్ మెంటు మోషను అనవసరమని ఈసభలో అభిప్రాయపడితే దానిని రూల్స్ఆఫ్ ప్రొసీజరులో రూలు రీసి క్రింద ఎందుకు పొందుపరిచారో అర్థము కాకుండా వున్నది. 1, 2 సార్లు అలా చేసినట్లు లచ్చన్నగారు చెబుతున్నారు. అది ఎక్స్ట్రాడినరీ సిచ్యుయేషనేమో నాకు తెలియదు. ప్రొసీడ్ సిచ్యుయేషనులో అడ్జర్న్ మెంటు మోషను అడ్మిట్ చేసి తుణ్ణముగా చర్చించి ఒక నిర్ణయము చేయాలని కదా రూల్సులో ప్రొవైడ్ చేశారు. అలాంటి ప్రొసీడ్ సిచ్యుయేషను వున్నదా లేదా అనేది తమరు పరిశీలించాలి. లచ్చన్నగారు చెప్పినట్లు మేయరును అరెస్ట్‌చేయడమో, లేక వారు చెప్పినట్లు నలుగురు పిల్లలను హృదయము లేకుండా కొట్టి, చంపడమో అనే మాట అట్లా వుంచి ఇది మరల రాష్ట్ర విచ్ఛిత్తికి దారితీసే ఒక ప్రొవాకేటివ్ ఛాలెంజి ఆఫ్ ది గవర్న్‌మెంటుగా కన్పిస్తున్నది. తెలంగాణా ఉద్యమముతో సంబంధము లేని బోటి వారికి అంటే బలపరచడము, వ్యతిరేకించడము అనే సమస్య కాదు, తెలంగాణా ప్రజలు దీనిని గురించి నిమగ్నులై వున్నారు. అది వేరు విషయము. అధ్యక్షా, తమరు ఇచ్చిన నిర్వచనంలోకి వచ్చే విషయాలు రెండు ముఖ్యమైనవి వున్నాయి. కార్పొరేషన్ ఈజ్ యన్ ఎటానమస్ బాడీ. ఆ కార్పొరేషన్ ఫైనాన్సెస్‌కు ఇన్‌వాల్వ్ కానంతవరకు చేసే తీర్మానాలతో ఇంటర్‌ఫియర్ అయే హక్కు కార్పొరేషన్ రూల్స్ ప్రకారం కాని, యాక్టు ప్రకారం కాని ప్రభుత్వానికి లేదు. రూల్స్ ఉల్లంఘించి, యాక్టులో వున్న ప్రొవిజన్ ఉల్లంఘించి ఏదైనా తీర్మానం చేసి వుంటే గవర్న్‌మెంటు ఎలెక్షన్ ఎట్రాక్ట్ అయితే చర్య తీసుకోవచ్చు. కాని అటువంటిది ఎక్కడా లేదు. రెండవ విషయం మఖసల్ మేయర్‌ను అరెస్టు చేశారు అది కూడా తీవ్రమైన చర్య. అన్నిటికంటె ప్రధానమైనది, నేను గంట క్రిందనే విజయవాడనుండి విమానంలో వచ్చాను. ఇక్కడ నర్సింగరావుగారు చెప్పారు ఆంధ్రా రూలర్స్‌ను వెళ్లిపొమ్మనటమే గాని ఆంధ్రులను వెళ్లిపొమ్మని చెప్పము అని, అక్కడ చదువుకొనే స్టూడెంట్స్ విజయవాడ వచ్చేశారు. ఫ్యామిలీస్ వచ్చేశాయి. గోడల మీద మీకు ఇన్ని గంటలు టైమ్ ఇచ్చాము, మీరు వెళ్ళి పోవాలి అంటూ వార్నింగ్ ఇస్తూ వ్రాశారు. అక్కడి ప్రజలు గత సంఘటనలు దృష్టిలో వున్నందువల్ల భయభ్రాంతులై వున్నారు. ప్రొసీడ్ సిట్యూయేషన్ కాదని స్పీకరుగారు అంటే.... I am only submitting most respectfully to you, Sir that this is a situation which comes under the purview of the Presiding Officers The Presiding Officers have decided to admit adjournment motions only when there is a grave situation. The situation prevailing in the State since yesterday, day before yesterday and to-day comes under that category. So, I beg of you the desirability of admitting the adjournment motion and thoroughly dealing with it.

(శ్రీ) కె.ఎస్. నారాయణ :—అధ్యక్షా, నాకు అవకాశం ఇస్తానని అన్నారు.

Mr. Speaker :—You belong to a particular party. Number of speakers have spoken regarding admissibility. Now there is another member who wants to speak. Kindly wait for your turn.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय। कौल साहब की किताब में एडजोर्नमेंट मोशन की एडमिसिबिलिटी के बारे में पहली शर्त यह है कि वह डेफनेट मेटर हो। तो यह एक डेफनेट मेटर है दूसरी शर्त यह है यह अरजेंट मेटर हो। यह मेटर अरजेंट है और तीसरी बात यह कि वह मेटर आफ पब्लिक ईपारटेंस हो। यह शर्त भी पूरी होती है। यह तीन आधार पर एडजोर्टमेंट मोशन को एडमिट करने का निर्णय करने का आप को अधिकार है। मैं समझता हूं शहर में और प्रदेश में परिस्थिति ऐसी है कि आप इस मोशन पर विचार कर सकते है और आप को इन आधारों पर इसे स्वीकार करना चाहिए।

एक और बात यह कि लोक सभा में और ईगलेंड की पारलियामेंट में भी जब कोओ एडजोर्नमेंट मोशन आता है तो दूसरे बिजिनेस को रोक कर, एडजोर्न करके एडजोर्नमेंट मोशन पर विचार किया जाता है यहां भी आप उसी तरह से इस पर विचार कर सकते है।

(శ్రీ) కె. యస్. నారాయణ :—అధ్యక్షా, ఇప్పుడు స్నేహితులు చెప్పిన ప్రకారం ఈజ్ ఎ మేటర్ ఆఫ్ పబ్లిక్ ఇంపార్టెన్స్ అనే విషయంలో ఎవరికీ డిస్‌ప్యూట్ లేదు. కనుక దీనిని ఎడ్జర్‌న్‌మెంట్ మోషన్ క్రిందనే కన్సిడర్ చేయవలసి వుందని మనవిచేస్తున్నాను. నిన్నటి ఇన్సిడెంట్ వల్ల జంటనగరాలలో టెన్స్ వాతావరణం ఏర్పడింది. ప్రజల మనస్సులలో భయాందోళనలు బయలు దేరాయి. ఈరోజు జంట పట్టణాలలో జరిగిన బంద్ వల్ల ప్రజల అండ సహకారం వుందని తెలుస్తున్నది.....

Mr. Speaker :—I am telling you one thing. After hearing the concerned Minister, I am asking the Member who has given notice under rule 63 to seek the leave of the House.

(శ్రీ) జి. లచ్చన్న :—ఛాంబర్‌లో వున్న ముఖ్యమంత్రిగారిని పిలిపించండి ఇంత సీరియస్ మేటర్ డిస్కస్ చేస్తుంటే వారు ఇక్కడ లేకపోతే ఎలా ?

మిష్టర్ స్పీకర్ :—అవసరం లేదు.

(శ్రీ) జి. లచ్చన్న :—ఎందుకు అవసరం లేదండీ ? రాజీనామా చేయమనండి.

మిష్టర్ స్పీకర్ :—రాజీనామా చేసినా మీకు అవకాశం వచ్చేది లేదు.

(శ్రీ) జి. లచ్చన్న :—నాకు అక్కరలేదు. ఇంత సీరియస్ మేటర్ ఇక్కడ డిస్కషన్‌కు వచ్చినప్పుడు వారు ఇక్కడ ఎందుకు వుండటంలేదో నాకు అర్థం కావడం లేదు.

Mr. Speaker :—I suppose you have understood my mi d. If you have understood there is n> need for me to further argue the matter.

(శ్రీ) కె. యస్. నారాయణ :—కార్పొరేషన్ ఎటానమస్ బాడీ. ఆ కార్పొరేషన్ మేయర్‌గారు గన్‌పార్క్‌లో ఫౌండేషన్ స్టోన్ వేయాలని ఒక

రిజల్యూషన్ యునానిమస్‌గా పాస్ చేసినప్పుడు మేయర్‌గారు ఆ రిజల్యూషన్ ప్రకారం అఫిషియల్ ఫంక్షన్‌ను డిస్‌చార్జ్ చేయటానికి వస్తే....

(Many members rose up)

Mr. Speaker :—You have not understood me at all.

శ్రీ కె. ఎస్. నారాయణ :—నేను చెప్పేది వినండి అధ్యక్షా, దీనిలో లీగల్ యాస్పెక్ట్ వుంది.

మిస్టర్ స్పీకర్ :—లీగల్ యాస్పెక్ట్ లేదు. I am going to put it to the House. It is for the House to give leave or not. If the House gives leave, you can discuss the entire matter.

శ్రీ జె. వెంగళరావు :—స్టేటుమెంటు చేయమంటే చేస్తాను.

Mr. Speaker :—No statement is necessary. Now I am asking the member to seek the leave. Are you objecting.

శ్రీ జె. వెంగళరావు :— లీవ్ ఆఫ్ ది హౌస్ తీసుకొంటే నాకు అభ్యంతరం లేదు. I have no objection.

Mr. Speaker :—Such of those members who are in favour of leave being granted for the motion, please stand in their seats.

Sri J. Vengala Rao :—For motion ?

Mr. Speaker :—Yes. You have no objection for leave being granted.

Sri J. Vengala rao :—I object to it.

Mr Speaker :—Since more than 20 members are in favour of giving leave, leave is granted. Discussion will be taken up to-morrow at 12-30 P. M.

శ్రీ జి. లచ్చన్న :—ఎడ్జరన్‌మెంటు మోషన్ వెంటనే తీసుకోవాలి.

శ్రీ జె. వెంగళరావు :—నాకు కౌన్సిల్‌లో పి. డి. యాక్టు వుంది. రేపు ఇది తీసుకోండి.

శ్రీ వి. బి. రాజు :—ఎడ్జరన్‌మెంట్ మోషన్ ఎడ్మిట్ అయినప్పుడు వెంటనే టేకప్ చేయాలి.

Mr. Speaker :—Why I said to-morrow was, notice has been given now. If we take it up now, the Minister concerned may not be in a position to get the information.

Sri V. B. Raju :—Emergency matters do not need information or explanation.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :—ఇవాళ చర్చ జరిగితే మినిష్టరుగారు సమాధానం రేపు ఇవ్వవచ్చు.

Sri V. B. Raju :—Council and other excuses are not good, Sir. As accepted, this is an urgent matter. The whole business must be suspended and this should be taken up. That is the democratic procedure. What is the meaning of the adjournment motion? It is very clear sir. The motion shall be taken up two hours before the termination of the business scheduled for the day or if the Speaker so

directs, at any earlier hour at which business of the day may terminate.

(శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇది రేపు తీసుకోవచ్చు.

Sri V. B. Raju :—Supposing the business will be over by 8 O' Clock to day. Two hours before it, will be at 6 O' Clock.

Mr. Speaker :—If all of you agree that will be taken up tomorrow.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय आप इस पर पुरविचार करें ...

Mr. Speaker :—Strictly speaking this notice was given to me actually when the Question Hour was going on. This notice should have been given to me as per rules one hour before the commencement of the business for the day. Since all of you are of the opinion that it is an important matter, I have no objection to consider it. The notice is not sent as per rules. The notice should have been given at 2 O Clock.

(Many members stood)

I will dispense even if it is not in order.

Sri V. B. Raju :— You have been kind enough to properly dispose it of.

(శ్రీ టి. పురుషోత్తమరావు :—నా పాయింట్ ఆఫ్ ఆర్డరు వినండి. వీరు గ్రాంటు చేసిన తరువాత డిస్కషనుకు తీసుకునే సమయంలో దాని పూర్వాపరాలు చర్చించడం న్యాయంకాదు.

Mr. Speaker :—Even though it is not in order, I have given permission. I have dispensed with that rule.

Sri V.B. Raju :— You have been kind enough to put it to the House and properly dispose it of. But the grace of the motion must be respected, Sir. Anyhow, you are admitting discussion and anyhow the Government is going to answer. Let that ceremony be done.

Mr. Speaker ; —I could have easily thrown out the notice that it is not in order.

Sri T. Purushothama Rao : —Please hear my Point of Order.

Mr. Speaker :—The discussion on the adjournment motion will be taken up today from 7 p.m. to 9 p.m. I now go to the next item on the agenda.

(Sri Konda Lakshman Bapuji was seen standing)

Mr. Speaker : — I am going as per the rule.

Sri Konda Lakshman Bapuji :—According to the rule it should be one hour before the termination of the business. So, it should commence at 5 p.m.

Mr. Speaker :—Today the sitting is from 3 p.m. to 8 p.m. The rule is very clear 'that the motion shall be taken up one hour before the termination of the business scheduled for the day. So, it will be taken up at 7 p.m. and concluded at 9 p.m.

## BUSINESS OF THE HOUSE

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय । कल ही आंध्र प्रदेश हाईकोर्ट का फैसला आया है कि :

"The Division Bench of Andhra Pradesh High Court today observed that the then Minister for Forests who was responsible for....."

Mr. Speaker:—You (to Mr. Pitti) have already given a Censure Motion against the Minister for Municipal Administration and it is coming up on the 26th It looks as though you do not want to leave him unless he goes home.

श्री बदरी विशाल पित्ती :—वह आपकी भी इच्छा होनी चाहिए और पूरे सदन की इच्छा होना चाहिए कि ऐसा आदमी मंत्री न रहे ।

Mr. Speaker :—What I am saying is, it is posted to 26th, if I remember correct.

Sri K. Lakshman Bapuji :—I request that copy of the High Court Judgement may be given to us. In this, three Ministers are responsible. Finance Minister, Law Minister and the Forest Minister. Let them say, Sir. The Deputy Chief Minister is there for everything and he is sitting quiet.

Mr. Speaker :—The judgment was pronounced on Friday: Saturday and Sunday are holidays for High Court. Only yesterday they could have got a copy of the judgement. I do not know whether they have got a copy of the judgment already.

Sri K. Lakshman Bapuji :—A carbon copy will be all right.

Mr. Speaker :—If a copy of the judgment is available, I will ask them to place one copy of the floor of the House.

Sri K. Lakshman Bapuji :—An extract can be given.

Mr. Speaker :—Extract is no good. An entire copy must be placed on the Table of the House.

Sri V. B. Raju :—If the Chief Minister is not here, on his behalf somebody must say something. Otherwise, the Speaker has to answer every question. It is unfortunate. We do not want to trouble you.

Mr. Speaker:—I am not answering any question ; I am going as per the rules.

Sri V. B. Raju :—I want the Government to answer. I do not want to trouble you.

Mr. Speaker :—At least you do not want to trouble me, though there are others who want to trouble me.

Sri K. Lakshman Bapuji :—There is nobody on the Treasury Benches to take note of this.

Sri P. Narsing Rao :—I have given notice of a privilege motion against the Minister for Municipal Administration.

Mr. Speaker :—That file has not yet been sent to me for my orders. When it comes to me, I will go through it.

(శ్రీ జి లచ్చన్న:— మంత్రిగారిని చెప్పమనండి.

Mr. Speaker :—The concerned Minister is not here.

(శ్రీ జి. లచ్చన్న :- కాపి టేబులుమీద పెట్టిస్తామన్నారు.

* * * * *
* * * * *

Mr. Speaker :—All this will not be allowed : it won't become part of the record,

There is one matter in which Badri Vishal Pitti has given notice of a censure motion against the Minister Mr. Chenchurama Naidu then Minister for Forests That will be taken up the 26th.

So far as this matter is concerned, I have asked the Government to secure a copy of judgment as early as possible and placed it on the table of the House. After it is placed on the floor of the House, then the question will arise whether the House should take it up for discussion or not.

Sri N. Ramachandra Reddy :—Will this case only be taken up? There is another judgment where there are strictures against the Minister, i.e. in the matter of promotions of Municipal Engineers. It went to the Supreme Court and the case was not admitted; even a contempt case was filed against the Minister and it was not admitted and then the case was taken to the Supreme Court and it was not admitted even in Supreme Court. The Government is evading a decision on the judgment.

श्री बदरी विशाल पित्ती :—१० फरवरी को मैंने एक सेनसार मोशन मुख्य मंत्री के खिलाफ दिया था और प्रिवीलेज मोशन भी दिया था।

Mr. Speaker :—I have not received yet.

श्री बदरी विशाल पित्ती :—मैंने दिया है।

Mr. Speaker :—I will get it examined.

డాక్టర్ బి. వి. ఎస్. చలపతి రావు :—గాలరీలు ఖాళీగా ఉన్నాయి. రూల్సు ఏమయినా రివైజు చేశారా ?

Mr. Speaker :—You know that Members have to apply for the pass the previous day. During these days Members would have gone home and so no passes would have been given.

Sri D. Venkatesam :- I would like to know the instructions given to the Police. We have no passes. I was coming along with a friend in his car and the car was stopped at the gate. I requested the police constable and the Legislature peons to allow my friend to drop me inside the premises and leave by the other gate. They refused and my friend was forced to get down from the car. మీరు ఏమి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారో మాకు అర్థంకాదు. కన్వేయన్సుకూడ లేదు. మా స్నేహితుడు నన్ను దించి వెళ్ళిపోతారంటెకూడ వినలేదు. మీరిచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ఏమిటో అర్థంకాదు.

Smt. J. Eswari Bai :—We cannot tolerate this kind of insults. This is an insult to the members. ఇక్కడ కూర్చుని న్యాయంచేసే మమ్ములనే లోపలకు రానివ్వడంలేదంటె అవి మేము టాలరేటు చెయ్యము.

*** Expunged as ordered by the Chair.

Mr. Speaker :—I will consider what has to be done about it

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆ డబుల్ మర్డర్ విషయములో ఇన్వెస్టిగేషన్ ఇస్తారా ?

శ్రీ కె. లక్ష్మీనరసింహారావు (జగిత్యాల) :—గేటువద్ద అంబరికి ఇబ్బంది ఉన్నది, దాన్ని గురించి నిర్ణయము చేయకుండా ఆలోచిస్తాను అంటే ఎట్లా. ఈ రోజు తీసుకొనేవి ఏమి ఇంపార్టెంటండి ?

Mr. Speaker :—I am not prepared to answer.

శ్రీ కె. లక్ష్మీనరసింహారావు :—మీరు ఆన్సర్ చేయకపోతే మేము ఏమి చేయాలి ?

మిస్టర్ స్పీకర్ :—డబుల్ మర్డర్ విషయం గురించి నోటీసు ఇచ్చారా ?

శ్రీ కె. లక్ష్మీనరసింహారావు :—ఏమి నోటీసండి, అన్నిటికి నోటీసులు.

మిస్టర్ స్పీకర్ :—చయ వేసి కూర్చోండి, లక్ష్మీనరసింహారావుగారు.

శ్రీమతి ఎన్. విమలాదేవి :—దానికి కూడా నోటీసేనా ? చాలా విచారకరము.

Mr. Speaker :—You can't be talking so lightly. మీరు ఎంతో గౌరవము, మర్యాద చూపించాలని నేను ఆ విధంగా చెప్పుతూవుంటే, మీరు ఈ విధంగా ఇష్టానుసారంగా మాట్లాడితే ఏమి చెప్పలేను.

శ్రీమతి ఎన్. విమలాదేవి :—నేనుకూడా మిమ్ములను మర్యాదగానే అడుగుతున్నాను. గేటు దగ్గర ఒక ఎం. ఎల్. ఏ. వేరొక ప్రైండు కారులో వస్తూఉంటే, ఆ కారు లోపల పోవడానికి వీలులేదని అంటే దానికి కారణము ఏమిటో అర్థం కావడంలేదు.

మిస్టర్ స్పీకర్ :—దానికి ఒక లిమిట్ ఉన్నది. మీరు వాడు మీరి పర్యవసిస్తే ఏమి ఉపయోగము ? అది మంచిదికాదు. వెంకటేశంగారు ఆ విషయం దృష్టికి తెచ్చారు. ఇకమీదట అటువంటివి జరగకుండా నేను చూస్తాను. అని చెప్పిన తరువాత ఇంకా మీరు మాట్లాడితే ఏమి ప్రయోజనము ?

శ్రీమతి ఎన్. విమలాదేవి :—అసలు మిమ్ములను అగౌరవపరిచేమిటని అడుగుతున్నాను. మేము దానిని గురించి అడుగుతున్నాము, అంతే.

Mr. Speaker :—Give respect and take respect.

## CALLING ATTENTION TO MATTER OF URGENT PUBLIC IMPORTANCE

### *re* :—IMPLEMENTATION OF THE RECOMMENDATIONS OF THE KOTHARI COMMISSION

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, గవర్నమెంటు ఎప్పుడయితే ఈ కమీషన్ నియమించారో ఆ రోజునుంచి ఈ ఉపాధ్యాయులు, పాపము వారికి ఏదోకొంత ఆర్థిక సౌలభ్యము లభిస్తుందనే ఆశతో రోజు రోజు ఎదురుచూస్తున్నారు.

ఈ విషయము పైన ఇదివరకే మనము చాలా విపులముగా చర్చించినాము. మంత్రి గారు దీనిని చాటివేసే పద్ధతి చూస్తే? లేపు చారు తీసుకొనే నిర్ణయము ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉండదని స్పష్టంగా చెప్పేదానికి వీలవుతుంది. నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే, సెంట్రల్ గవర్నమెంటు ఏమో మన రిక్వెస్టును రిజెక్టిట్ చేసింది. ఇప్పుడేమో మన ఆర్థిక పరిస్థితులు బాగలేవని అంటున్నారు. మనము మద్యపాన నిషేధాన్ని రద్దుచేసి కొంత ఆర్థిక స్థోమత సమకూర్చుకొన్నాము. దానివలన ఏనాడు లాభము వస్తుంది. అటువంటి పరిస్థితులలో చాలా ఎగురుచూస్తున్న ఉపాధ్యాయుల విషయములో మనము తీసుకొనే నిర్ణయము వారికి శుభసూచకముగా ఉంటుందని ఆశిస్తున్న సమయములో రేపు ఇక్కడ వారు ప్రకటించబోతున్నటువంటి ఉపాధ్యాయులు ఆశించినదానికి వ్యతిరేకముగా ఉంటుందేమోనన్న భయం ఉన్నది. కనుక ఈ విషయము సమగ్రంగా చర్చించిన తరువాత మంత్రిగారుతీసుకొనే నిర్ణయము శుభసూచకముగా ఉంటుందని, ఉపాధ్యాయులకు చెప్పడానికి,వారు హామీ ఇస్తే చాలునని కోరుతున్నాను. దురదృష్టవశాత్తు మనము ఉపాధ్యాయులను చాలా కనీసంగా చూస్తున్నాము. దానివలన మన స్టాండర్డ్స్ పడిపోతున్నాయి. వారికి ఇచ్చే జీతాలు ఏమాత్రం చాలడం లేదు. ధరలేమో రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కనుక మంత్రి గారు వారి విషయము సానుభూతితో పరిశీలించి ఏదైనా వారికి శుభము కలుగుతుందని ఒక హామీ ఇస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker in the Chair

(శ్రీ) కె. మునుస్వామి —అధ్యక్షా, నిజంగా చాలా దారుణమైనటువంటి సమస్య ఇది. గత సంవత్సరములోనే ఎన్.జి.ఓ.లకు పే స్కేల్సు పెంచిన సందర్భంలోనే ఉపాధ్యాయులకు కొఠారి కమీషన్ సూచించిన స్కేల్సు ఇస్తామని ప్రభుత్వము కమిట్ చేసింది. గత సమావేశములో కూడా, మేము అడిగినప్పుడు, గౌరవనీయ మంత్రిగారు దీనిని క్యాబినెట్‌లో పెట్టించి ప్రకటిస్తామని చెప్పారు. చాలా సంతోషించాము. కాని ఆ విధంగా జరగలేదు. ఈ నాడు ఉపాధ్యాయుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉన్నది. ఇక్కడ ఉండేటటువంటి ఎం.ఎల్.ఎలు మంత్రులు, ఇతర పెద్ద, చిన్న ఉద్యోగస్తులు,అందరూ కూడా ఉపాధ్యాయులదగ్గర చదువుకొన్నవారే. మరి అటువంటి గౌరవముతో కూడినటువంటి ఉపాధ్యాయుల విషయము తేల్చకుండా ఎందుకు ఇంత ఆలస్యము చేయడానికి ప్రభుత్వము పూనుకుంటున్నదో, ముందంజ వేస్తున్నదో అర్థం కావటం లేదు. ఇంతకుముందు జరిగిన చర్చలకు ఇచ్చిన సమాధానాన్ని బట్టి ఒక అనుమానముకూడా కలుగుతున్నది, ఆ కొఠారి కమీషన్ స్కేల్సు ఇంప్లిమెంటు చేస్తారా లేక దానికి సమానమైన స్కేల్సు ఇంప్లిమెంటు చేస్తారా, లేక అసలే లేకుండా చేస్తారా అనే అనుమానం ఉన్నది. కనుక, దీని విషయంలో ఏరకమైన అలంకారాలతో గాని వేరే భాషలో గాని కాకుండా స్పష్టంగా ఇదిగో ఇవి ఈ రూపులలో ఉంటుంది, కొఠారి కమీషన్ స్కేల్సు అనో లేక దానికి సమానమైన స్కేల్సు అనో అవి ఫలానప్పుడు ఇస్తామని మంత్రిగారు దయచేసి ప్రకటించి

నట్లుఅయితే బాగుంటుంది. నిజంగా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నటువంటి కొన్ని వేల మంది ఉపాధ్యాయులు సంతోషిస్తారు. లేకపోతే ప్రభుత్వము నిందకు గురి అవుతుంది. ఈనాడు ఈ ప్రభుత్వాన్ని గురించి ప్రజలలో ఒక అభిప్రాయము ఉన్నది, ఏ వర్గమైనా ఎటువంటి కోరిక కోరినప్పటికినీ, అది న్యాయమైనప్పటికినీ ప్రభుత్వము దానిని ఆమోదించడంలేదు, దాన్ని గురించి ఏదో ఆందోళన, ఎజిటేషన్ చేస్తూ లేనిపోని గొడవలు చేసినప్పుడే ప్రభుత్వము కళ్లు తెరుస్తుంది గాని లేకపోతే లేదు అనేటటువంటి అభిప్రాయం ఉన్నది. కనుక ఆ విధంగా కాకుండా ఈ ఉపాధ్యాయుల విషయంలో వెంటనే ఈ సమస్య పరిష్కారము కోసం, మీరు ఏది నిర్ణయిస్తారో, అది కొఠారీ కమీషన్ స్కేల్సా లేక మరొక స్కేల్సా, అది ఎప్పుడు ఏవిధంగా ప్రకటిస్తారు అనేటటువంటి విషయం క్లియర్‌గా చెప్పవలెనని ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, కొఠారి కమీషన్ వేసి దాదాపు 5 సంవత్సరములు అయినప్పటికి, ఇంతవరకు ఈ కొఠారీ కమీషన్ రిపోర్టులోఉన్న ఇతర విషయాలు ఒప్పుకొంటూ ఈ సర్వీసెస్ విషయము వచ్చేసరికి ప్రభుత్వము లేనిపోని ఆలోచనలోపడి సంవత్సరాల కొలది దానిని నానబెట్టి, సమస్య ఆందోళనలో దిగేవరకు ఆలస్యం చేస్తున్నారు. ఇది ఒక అలవాటు క్రింద మారి పోతున్నది ; ఏమిటంటే, ఏదైనా సమస్య గురించి గట్టిగా ఆందోళన జరిపినప్పుడే, దాన్ని గురించి ఒక మూవ్‌మెంటు చేసినప్పుడే, ప్రభుత్వము దానిని కన్సిడర్ చేస్తుంది. ప్రభుత్వములో కదలిక వస్తుంది లేకపోతే లేదు అనే అభిప్రాయము అందరిలోకూడా ఉన్నది. అది చూస్తూనే ఉన్నాము. ప్రత్యేక తెలంగాణా మూవ్‌మెంట్ సందర్భంలో ప్రభుత్వము భయపడి వెంటనే ఉద్యోగుల స్కేల్సు పెంచింది. కాని ఉపాధ్యాయుల విషయంలో కొఠారీ కమీషన్ స్కేల్సు ఇస్తామని వారిని మభ్యపెట్టింది. వాళ్ళకు ఆ స్కేల్సు అమలుపరుస్తారని వారు చాలా ఆశించారు. కాని దాదాపు 9 మాసాలు అయినప్పటికి, ఈ అసెంబ్లీలో ఇదివరకు దీన్నిగురించి చర్చలు జరిగినప్పటికీ, ఇంతవరకు దాన్ని గురించి ఏమీ నిర్ణయించలేదు. త్వరలోనే దానిగురించి నిర్ణయించి చెప్పుతామని అంటున్నారు. కాని, కేంద్ర ప్రభుత్వమునుండి దీనికిగాను డబ్బు వచ్చేవరకు ఆలస్యం చేయకుండా, వారినుంచి వచ్చినా రాకపోయినా వెంటనే దీన్ని గురించి నిర్ణయము తీసుకోవలసిన అవసరం ఉన్నది. లేకపోతే ఉపాధ్యాయ వర్గములో ఆందోళన పెచ్చుకావడం, సమ్మెలు చేయడం, దానిమూలకంగా ప్రభుత్వ ఆస్తులు నష్టం కావడం, ప్రజాధనము దుర్వినియోగం కావడం జరుగుతుంది. కాబట్టి ఈ సందర్భంలో ఇంకా ఆలస్యం జరగకుండా వెంటనే కొఠారీ కమీషన్ స్కేల్సు, యాజ్ ఇటీజ్‌గా, ఏ మాత్రము మార్చకుండా, తగ్గించకుండా అమలుపరచాలని, మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా ఇవాళ ప్రశ్నలసమయంలో మంత్రిగారు ఇచ్చిన సమాధానంబట్టి మాకు ఒకటి అర్థం అయింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఇందుకు సహకారం కావాలని అడిగామని, కాని కేంద్రం

ఇవ్వలేదని అందుచేత రాష్ట్రప్రభుత్వమే ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తప్పకుండా చేస్తుందని అన్నారు. అంటే కోఠారికమీషన్ చేసిన సిఫార్సులమేరకు, ఉపాధ్యాయులు కోరుతున్న డిమాండ్స్‌మేరకు వారి జీతాలు పెంచము అనేది వారి సమాధానంబట్టి అర్థం అవుతున్నది. గత నాలుగైదు సంవత్సరాలనుండి ఉపాధ్యాయుల జీతాలు పెంచలేదు. ఈనాడు ఉపాధ్యాయుల జీవిత పరిస్థితులు, పెరిగిన ధరవరలు, కోఠారికమీషన్ సిఫార్సులు దృష్టిలో ఉట్టుకొని ప్రభుత్వం ఉపాధ్యాయుల జీతాలు పెంపుదల విషయంలో న్యాయం చేయాలని కోరుతున్నాము. మన ఆర్థికపరిస్థితి బాగాలేదుకాబట్టి ఏదో కొద్దిగా పెంచుతున్నామనే పద్ధతిలోకాకుండా ఉపాధ్యాయులకు సంతృప్తి కలిగించేటట్లు వారి జీతాలు ప్రభుత్వం పెంచుతారని ఆశిస్తూ, ఆ రకంగా రెండు మూడు రోజుల్లో ప్రకటించాలని కోరుతున్నాను.

(ఆ) ఆర్. మహానంద :—అధ్యక్షా ఇది యీ రోజు సమస్యకాదు. సంవత్సరంపైచిల్లరనుండి దీనిని నానవేస్తూ ఉన్నారు. మన ప్రభుత్వం ఐదవ ఫైనాన్స్ కమీషన్‌కు తన రిపోర్టు సబ్‌మిట్ చేసినపుడు దీనిలోవున్న ఇంప్లికేషన్స్ వారికి తెలిపి ఉన్నారు. కోఠారికమీషన్‌వారు కొన్ని స్కేల్సు సూచించారు. మన ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన పెద్దలు, ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు అందరు కూర్చుని స్థూలంగా కొన్ని నిర్ణయాలకు వచ్చారు. ఈనాడు ఉపాధ్యాయులు ఎటువంటి దర్భరపరిస్థితిలో ఉన్నారో ప్రభుత్వం గమనించాలి. ప్రభవలేనివాడు బడిపంతులు అన్న సామెత ఉంది. ఈనాడు ఉన్నటువంటి పాలకులు, మేధావంతులు అందరూ ఉపాధ్యాయుని కర్మాగారంలో తయారు కాబడినవారే. అటువంటి ఉపాధ్యాయునికి తగినశక్తి, బలం అతని కుటుంబానికి తగిన ఆర్థికస్థోమత కలిగించకపోతే అతని కర్మాగారంలో ఎటువంటివారు తయారవుతారో ప్రభుత్వం గమనించాలి. మనకు ఆర్థిక ఇబ్బందులు ఉండవచ్చును. కొన్ని లక్షలమంది మేధావులను తయారుచేసే ఉపాధ్యాయునికి తగిన శక్తి కలిగించటానికి ప్రభుత్వం ఆర్థికస్థితి పెంచుకోటానికి ఇంకా పన్నులువేసే అవకాశాలు ఉన్నవి. ధనికవర్గాలపైన, కష్టపడకుండా కాలుమీద కాలువేసుకొని కూర్చుని శరీరశ్రమ పడకుండా విపరీతంగా డబ్బు సంపాదిస్తున్న వారిపైన, పెద్ద పెద్ద వ్యాపారస్తులపైన బాగా డబ్బు కూడబెడుతున్నవారిపైన మీరు పన్నులువేసి డబ్బు రాబట్టటానికి ప్రయత్నంచేస్తే దాని మేము బలపర్చటానికి సిద్ధంగా ఉన్నాము. ఆ విధంగా డబ్బు రాబట్టి పేదవర్గాలకు సహాయం చేయటానికి యీ ఉపాధ్యాయుల జీతాలు పెంచటానికి పూనుకొంటే తప్పకుండా మా సహకారం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ విద్యాశాఖ నరసింహారావు గారికి వస్తే బాగుంటుందనేది ఉపాధ్యాయవర్గాలలో, కంటలెక్కువ్వర్సేషన్స్‌లో చాలా ప్రచారం జరిగింది. ఆ మనత వారు దక్కించుకోవాలి. వారు ఎక్కువ చొరవతీసుకొని ఉపాధ్యాయుల పేస్కేల్స్ విషయంలో వెంటనే ప్రకటించాలని కోరుతున్నాను. ప్రక్కరాష్ట్రాలలో విద్యకొరకు ఎంత ఖర్చుపెడుతున్నారో చూసినపుడు మనరాష్ట్రంలో విద్యకొరకు ఖర్చుపెడుతున్నది చాలా తక్కువ అని

చెప్పకతప్పదు. అది మన అవసరాలకు చాలటంలేదు. పల్లెలలో అయ్యవారు కూర్చోటానికి కుర్చీలేదు. పల్లెలలో గంపవేసుకోని కూర్చుంటున్నారు. కాబట్టి ప్రభుత్వం చాలా ఉదారంగా ఆలోచించి ఉపాధ్యాయులకు ఆ కొఠారి కమీషన్ పేస్కేల్స్ అమలుజరపాలని కోరుతున్నాను. రేపు రాబోయే ఉద్యోగాన్ని తగించటానికి ప్రభుత్వం చాలా తొందరగా వారి నిర్ణయాలను ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, కొఠారి కమీషన్ రిపోర్టును ప్రభుత్వం ఎపుడో ఇంప్లిమెంట్ చేయవలసి ఉండెను కాని, యీ ఉపాధ్యాయులు చేసిన పాపం ఏమిటి? అతడు బడిపంతులు కావటమే పాపమా—అన్నట్లు ఉంది. బ్లాక్‌మార్కెటీర్స్ పాపం చేసి బిల్డింగులపైన బిల్డింగులు కడుతున్నారు. వారు ఇన్‌కమ్‌టాక్స్ కట్టకపోయినా వారిని ప్రభుత్వం ఏమిచేయదు. ఉపాధ్యాయుడు ప్రారంభించిన చదువుతోనే పెద్ద పెద్ద సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్స్ తయారవుతున్నారు. ఈ ఉపాధ్యాయులు చేసిన పాపం ఏమిటి? వారిని 9 నెలలనుండి బాధపెడుతున్నారు. ట్రయినింగ్ పాసైన టీచర్స్‌కు 80-150 స్కేలు ఇస్తే వారు ఎట్లాబ్రతకాలి, ఇంటిఅద్దె ఏమి కట్టాలి. వారి బిడ్డలకు చదువు ఏమిచెప్పించాలి అని అడుగుతున్నాను. ఆవాళ ధరలు పెరిగిపోతున్నవి. వీరికొరకు సెంట్రల్ గవర్నమెంటును డబ్బు అడిగాము; వారు ఇవ్వలేదు; అన్నారు. సెంట్రల్ గవర్నమెంటు ఇవ్వకపోతే మన ప్రభుత్వం వీరికొరకు ఇవ్వలేదా అని అడుగుతున్నాను. మంత్రుల సంఖ్య పెంచటానికి, మంత్రులకు కార్లు ఇవ్వటానికి పెట్రోలు ఇవ్వటానికి ఒక్కొక్క మంత్రికి పనివాళ్లను ఇవ్వటానికి మాత్రం యీ ప్రభుత్వానికి డబ్బు ఉంటుంది. కాని బీద ఉపాధ్యాయుడు కడుపు కట్టుకొని ఉదయం 9 గంటలకు స్కూలుకువచ్చి సాయంత్రం 5 గంటలవరకు పిల్లలకు చదువుచెప్పి ఇంటికివెళ్ళేవాడికి సహాయం చేయటానికి యీ ప్రభుత్వం దగ్గర డబ్బులేదు. అది యీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అంటున్నాను. కొఠారికమీషన్ రిపోర్టు తప్పకుండా అమలుజరపాలి. మీరు వెంటనే ఒక నిర్ణయానికి రావాలి.

Sri P. V. Narasimha Rao:—I would appeal to you to consider whether the sentence in question should form part of the record. I leave it to you, Sir.

Mr. Deputy Speaker:—I feel she would reconsider and withdraw it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మీకు నచ్చకుంటే—ప్రభుత్వానికి నష్టం కలిగితే—నేను దానిని విత్‌డ్రా చేసుకొంటున్నాను. మార్చి మొదటివారంలోగా ప్రభుత్వం చేయకపోతే వారు పెద్ద ఆందోళన లేవదీస్తారు. ఇప్పటికే తెలంగాణాలో పిల్లలకు చదువు లేకుండాపోయింది రేపు యీ టీచర్సు ఆందోళనచేస్తే మన పిల్లలకు ఎడ్యుకేషన్ దెబ్బతింటుంది మేముకూడ ఆ ఆందోళనలో టీచర్స్‌కు సపోర్టుచేస్తూ పాల్గొనవలసి వస్తుందని చెబుతూ, వెంటనే కొఠారి

కమీషన్ పేస్కేల్స్‌ను వారికి అమలుజరుపుతూ నిర్ణయం ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :— అధ్యక్షా, యీ కొఠారి కమీషన్ వేసి 4 సం.లు అయింది. ప్రభుత్వం ఆ కమీషన్ వేసినపుడు .. ఆ కమిటీ చేసిన సిఫార్సులను అంగీకరించవలసిన బాధ్యత దానిపై ఉంది. మనమే ఆ కమీషన్ వేశాము. ఆ రిపోర్టును గౌరవించవలసిన బాధ్యత మనపై ఉంది. ఈ కొఠారి కమీషన్ రిపోర్టును ఆచరణలో పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం అనేకమైన దుబారా ఖర్చులు చేస్తున్నాము. ఇది వరకు 17 మంది మంత్రులు ఉంటే, ఇపుడు 28 మంది అయినారు. మనకు ఇదివరకు 250 రూపాయలు జీతం ఉంటే, ఇపుడు 350 జీతం చేశారు. మన మంతా ఎవరిదగ్గరనైతే చదువుకొనివచ్చి, ఇక్కడ శాసనసభ్యులుగా వచ్చామో, ఆ ఉపాధ్యాయులకు, ఆ గురువులకు జీతాలు పెంచటానికి మనం వెనుకంజ వేస్తే అది విచారకరమైన విషయం. తప్పకుండా కొఠారికమీషన్ రిపోర్టును ఆచరణలో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, నేను ఇప్పుడే మనవి చేసినాను. ఈ రోజు ప్రశ్నోత్తరాల సందర్భంలో యిప్పుడు గౌరవ సభ్యులు ఉపాధ్యాయుల ప్రాముఖ్యాన్ని గురించి చెప్పినటువంటి, వర్ణించినటువంటి అన్నిటితో నేను ఏకీభవిస్తూ ఉన్నాను. నేను వేరే దానిలో చెప్పాల్సిన అవసరం లేదు. ఏకీభవించినాము. వారు చాలా ముఖ్యమైన వారు. చాల ముఖ్యమైన ప్రముఖమైన పాత్ర వారు మన సంఘంలో వహిస్తూ ఉన్నారు. వారందరిని గౌరవించవలసిందే. వారి స్థితిగతులను గురించి సానుభూతితో ఆలోచించవలసిందనే విషయంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను, అంగీకరిస్తున్నాను. ఉపాధ్యాయులకు తెలుసును. వారి ప్రతినిధులకు తెలుసును. ఒక సంవత్సరం పొడుగునా వారిని గురించిన ఆలోచనలు ఏ ఏ స్థాయిలలో, ఏ ఏ రకంగా జరుగుతున్న విషయం ఎవరూ దాచినది ఏమీలేదు. అందరికి చెపుతూనే ఉన్నాము. వారితో కాంటాక్టులో ఉన్నాము. అధికారులు ఉన్నారు, నేను ఉన్నాను, ముఖ్య మంత్రిగారు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వాలకి వ్రాయడం వారికి తెలియనిది కాదు. సదుద్దేశ్యంతో ఇన్ ది ఇన్‌టరెస్ట్ అఫ్ టీచర్స్ వ్రాశాము. వారు కూడ దానిని కాదన లేదు. కొంతవరకు హర్షించినారు. అయితే ఆలస్యం అవుతున్నదనే మాట చెప్పినారు. వారు బాధ పడ్డమాట వాస్తవమే. మనం కేంద్ర ప్రభుత్వానికి వ్రాసినప్పుడు వారిదగ్గరనుంచి మళ్ళీ ప్రత్యుత్తరం రావడానికి కొంత సమయం పట్టింది. మొన్ననే వాళ్ళ ప్రత్యుత్తరం వచ్చినది. వచ్చిన తరువాత ఏ మాత్రం ఆలస్యం కాకుండా ప్రత్యుత్తరంలో ఉన్నదానిదృష్ట్యా మన శక్తిననుసరించి ఈనాటి పరిస్థితులను అనుసరించి మనం ఉపాధ్యాయులకు ఏమి చేయవలయుననే దానిని గురించి క్షుణ్ణంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాము. ఆ నిర్ణయం కొద్ది రోజులలోనే నేను సభవారికి మనవి చేస్తాను అని

చెప్పినాను, ఆ నిర్ణయం నావరకు, నా అభిప్రాయంలో ఉపాధ్యాయులకు శుభ సూచకంగా ఉంటుందని నా పూర్ణంగా సమర్థిస్తున్నాను.

Mr. Deputy Speaker:—Call Attention Motion Nos. (2), (3) and (4) will be taken up on the 28th February.

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENT TO THE A. P. PUBLIC SERVICE COMMISSION REGULATIONS, 1963

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to relay on the Table a copy of the Notification issued with G O. Ms. No. 28, General Administration (Services-A) dated 16-1-69 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963, in accordance with clause (5) of Article 320 of the Constitution.

### RULES ISSUED UNDER THE ANDHRA PRADESH EXCISE ACT, 1968

Sri K. Brahmananda Reddy: Sir, I beg to lay on the Table copies of the following Rules issued under the Andhra Pradesh Excise Act, 1968, and published in the Rules Supplement to Part-II Extra-ordinary of the Andhra Pradesh Gazette as shown below, as required under Section 72(4) of the Andhra Pradesh Excise Act, 1968.

| | Name of the Rules | Govt. Order in which issued | Gazette in which published |
|---|---|---|---|
| 1. | The A. P. Excise (lease of right to sell liquor in retail) Rules, 1969 | Memo No. ER-1/69-4 dated 30-10-69 | Rules Supplement to Part II Extra-ordinary Gazette No. 30 dated 1-11-69 |
| 2. | The A. P. Excise (Arrack retail vend special conditions of licences) Rules, 1969 | Memo No. ER-4/69-2 dated 31-10-69 | -do |
| 3. | The A. P. Excise (Disposal of confiscated and other articles) Rules, 1969 | Memo No. ER-6/69-3 dated 12-11-69 | Rules Supplement to Part II Extra-ordinary Gazette No. 32 dated 15-11-69 |
| 4. | The A. P. Excise (Arrack and Toddy Licences General Conditions) Rules, 1969 | Memo No ER 2/69-2 dated 7-11-69 | Rules Supplement to Part II Extra-ordinary Gazette No. 31 dated 7-11-69 |
| 5. | The A. P. Excise (Tapping of trees and toddy shops special conditions) Rules, 1969. | Memo No. ER-3/69-2 dated 7-11-69 | -do- |

### NOTIFICATIONS UNDER SUB-SECTION (1) OF SEC. 69 (1)

Sri T. Ramaswamy :—Sir, I beg to lay on the Table a copy of the following Notifications with which certain rules made under sub-section (1) of section 69 of the Act have been published in the gazette.

| Sl. No. | Reference to the G O. and date with which Notifications have been published in the Gazette | Reference to the Gazette and date |
|---|---|---|
| 1. | G.O.Ms. No. 437 Planning and Panchayati Raj (Samithi) Department, dated 26 8-69. | Pages 1-127 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dated 20-11-69. |
| 2. | G.O.Ms. No 451 Planning and Panchayati Raj (Samithi) Department dated 17-9-69. | Pages 1-3 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dated 16-10-1969. |

CORRECTIONS IN SCHEDULE I TO THE DELIMITATION OF PARLIAMENTARY AND ASSEMBLY CONSTITUENCIES ORDER, 1966

Dr. M N Laxminarasiah (On behalf of the Minister for Home):- Sir, I beg to lay on the Table under sub-sectio n (2) of Section 9 of the Representation of the People Act, 1950, a copy of the Notification which contains certain corrections in Schedule I to the Delimitation of Parliamentary and Assembly Constituencies Order, 1966, sent by the Election Commission of India.

AMENDMENTS ISSU D TO THE ANDHRA PRADESH SAW MILLS (REGULATION) RULES, 1964 AND THE ANDARA PRADESH FOREST OFFENCLS (COMPOUNDING AND PROSECUTION) RULES, 69

Dr. M. N. Laxminarasiah :-(on behalf of the Minister for Forests), Sir, I beg to lay on the Table a copy of the Notification issued in G. O. Ms. No. 1536, Food and Agriculture (Legislation) dated 21-8-69 relating to the amendments issued to the Andhra Pradesh Saw Mills (Regulation) Rules, 1964 and the Andhra Pradesh Forest Offences (Compounding and Prosecution) Rules, 1969, and published in the Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette dated 28-11-69 as required under sub-section (3) of the Section 69 of the Andhra Pradesh Forest Act, 1967.

RULES ISSUED UNDER THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT, 1966

Dr. M. N. Laxminarasiah (On behalf of the Minister for Marketing) :—Sir, I beg to lay on the Table a copy of the Notification issued in G. O. Ms. No. 1900, Food and Agriculture dated 17-10-69 relating to the Rules issued under the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 and published in Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette Extraordinary dated 21-10-69 as required under sub-section (5, of Section 33 of the Act.

Mr. Deputy Speaker: -Papers laid on the Table.

## BUSINESS OF THE HOUSE

Mr. Deputy Speaker :—I am to announce to the House that the latest hour for the receipt of Cut Motions on Budget for 1970-71 is 3-00 p.m. on Thursday, the 26th February, 1970.

Now, we will take up general discussion on the Budget.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71
### GENERAL DISCUSSION

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—అధ్యక్షా, బడ్జెటు ప్రతిపాదనలు నేను జాగ్రత్తగా చదివినాను. బడ్జెట్ ఏ విధంగా ఉండాలంటే బడ్జెట్ చదువుకొన్న తరువాత రాష్ట్రంయొక్క జాతకం పూర్తిగా దానిలో ప్రతిబింబించాలి. ఇప్పుడు ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ లో క్రొత్త ఏ మాత్రం కనిపించడం లేదు. సాదాగానే యున్నది. అందులో అభివృద్ధికి అవసరమైన పథకాలు ఏమీ కనిపించడం లేదు. పన్నులు మాత్రం ఏమీ క్రొత్తవి వేయడం లేదని చెప్పినారు. కాని తరువాత పన్నులు పూర్తిగా వేస్తామనేది అందులోనే స్పష్టం అవుతున్నది. ప్రథమంలోనే ప్రకృతి యొక్క వైపరీత్యం అందులో స్పష్టం చేసినారు. ప్రకృతి యొక్క వైపరీత్యం వల్ల అతివృష్టి, అనావృష్టి వస్తున్నది. మనం దానిని సక్రమంగా ఎదుర్కోలేక పోతున్నాము. దానిని అనుసరించి ప్రొడక్షన్ పడిపోతున్నదని చెప్పారు. ఈ ప్రొడక్షన్ గురించి యిచ్చిన ఫిగర్స్ చూసినట్లయితే — 64-65 లో 75.82 లక్షల టన్నులు ఉంటే 68-69 లో 55.68 లక్షల టన్నులు ఉంది. దాదాపు 20 లక్షల టన్నులు ఫాల్ అయింది. ఏకరేజ్ ఇంక్రీజ్ అయినప్పటికి, యిరిగేషన్ పొటెన్షియల్ యింక్రీజ్ అయినప్పటికి 20 లక్షల టన్నులు దిగజారిపోయింది అంటే రాష్ట్రం ముందుకు జరుగుతున్నదా? లేకపోతే నాలుగు అడుగులు వెనకకు వస్తున్నదా అనే పరిస్థితి యివ్వాళ కలుగుతున్నది. ఏ కార్యక్రమం చెడిపోయినా, ప్రభుత్వం ఏ పని చేయలేకపోయినా నేచర్ యొక్క కెలామిటీస్ ను ఎదురుగా పెట్టే, వెనుభూతం యిది. ఇవి అడ్డం వస్తున్నాయని చెపుతున్నారు. ఇతర రాష్ట్రాలలోను, దేశంలోను, ప్రపంచంలోను యిటువంటి నేచర్ యొక్క అడ్డంకులు కలుగుతూనే ఉంటాయి, వీటిని మనం ఫోర్ సీన్ చేయాలి. అతివృష్టి వచ్చినట్లయితే దానిని ఏ విధంగా ఎదుర్కోవాలి. అనావృష్టి వచ్చినట్లయితే ఏ విధంగా ఎదుర్కోవాలి అనేది ప్రభుత్వం దగ్గర ఆలోచన ఉండాలి. లేకుండా మనకు ఫోర్ సైట్ ఏమిటో చెప్పండి. ఏదో వస్తుంది, కొట్టుకు పోతుంది. కొట్టుకు పోయేది కొట్టుకు పోతుంది. మిగిలేది మిగులుతుంది. చచ్చేది చస్తుంది. చచ్చిన తరువాత పోయి పంచనామా చేసుకుంటాము. వాడి యిల్లు కాలిపోతే వాడికి ఏ యాపాయలు యిస్తాము, అని ఆ విధంగా ఉపన్యాస్యంచెపితే ఉపన్యాసానికి పనికివస్తుంది కాని ప్రజలయొక్కసమస్యలు తీర్చడానికి వీలుకాదు అనేది ఆలోచన చేయవలసిన అవసరం ఉంటుంది. అందుకొరకు ఒక ఫోర్ సైట్ ఉండాలి. అతివృష్టివస్తే దానిని ఎట్లా ఎదుర్కోవాలి అనే దానికి మనదగ్గర పథకాలు ఉండాలి. ఇది కేవలం ఒక సంవత్సరంలోనే కాదు. ఫ్లడ్స్ వచ్చినట్లయితే ఫ్లడ్ కంట్రోల్ ఏ విధంగా చేయాలి? ఫ్లడ్ కంట్రోల్‌కు మనం ఏమైనా చేయగలమా? ఫ్లడ్ కంట్రోల్‌కు చేసినది ఏమీ లేదు. అతివృష్టి, ఫ్లడ్ కంట్రోల్ మెజర్స్. డెల్టా ప్రాంతంలో మురుగు పథకాలు వీటన్నిటిని చేసినట్లయితే ఈ సమస్య ఉత్పన్నం కాదు. కాని ఆ విషయంగా చేసినది ఏమీ కనిపించడంలేదు. రాయలసీమ ప్రాంతం వారు మాకు కరువు, కరువు అని అఘోరిస్తుంటే మీకు ఒక బోర్డు పెట్టుకోండి అని ఒక బోర్డు తీసుకువచ్చి పెట్టినారు. ఒక్క దమ్మిడీ కూడా కనిపించడం లేదు. ఇప్పుడు—తెలంగాణాకు ఒక రీజినల్ కమిటీ, దానికి సాబ్‌కమిటీ

పవర్స్, రాయలసీమకు స్టాట్యుటరీ పవర్స్‌లేని ఒక బోర్డ్ యిచ్చినప్పుడు— రీజినల్ ఫీలింగ్స్ తీసుకురావడానికి గాను యీ బోర్డును తీసుకు వచ్చారా? అనే విషయమున్నది. లేకపోతే, దీనిలో పస ఏమి ఉన్నది? పస ఏమీ లేదనేది సుస్పష్టం. ఇదంతా మసిపూసి మారేడుకాయ చేయడానికి, బోర్డులు పెట్టి, కమిటీలు పెట్టి, ఉపన్యాసాలు చెప్పి, వారిపైన వీరిపైన నెపం పెట్టి, దాటవెయ్యడానికి యివి పనికి వస్తాయి తప్ప, మరెందుకూ పనికిరావని, సమస్యలను యివి పరిష్కారం చేయలేవని చెబుతున్నాను. కనుక, మనకు ఒక పథకం వుండి, దానిని ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలి అనేది ఆలోచించాలి. ప్రోగ్రెడ్ ప్రోగ్రెస్ మనం చూపించాలి. ఈ సంవత్సరం యింత చేయగలిగాము, వచ్చే సంవత్సరం యింత చేస్తాము; యింత చేయగలము అని ఫిగర్స్‌తో సహా ప్రజల ముందుకు వెడితేతప్ప ప్రజలు నమ్మరని, ఉపన్యాసాలతో మోసపోయేవారిప్పుడు ఎవరూ లేరని మనవి చేస్తున్నాను.

ఇంక, యీ బెటర్‌మెంట్ లెవీ అనేదొకటి మనకు ప్రాణాంతకంగా దాపురించింది. ప్రతి ఒక్కదానికి బెటర్‌మెంట్ లెవీ కలెక్షన్ కావాలి అంటున్నారు. దానితో సంతృప్తి చెందక, ఇప్పుడు ఎన్ని వేస్తున్నదో చూడండి ప్రభుత్వం—లెవీ, బెటర్‌మెంట్ లెవీ, అడ్వాన్స్‌డ్ బెటర్‌మెంట లేవీ, ఇవన్నీ గాక పన్నులు యివ్వాలి. పన్నులు యిచ్చుకుంటూ, బెటర్‌మెంట్ లెవీలు, అడ్వాన్స్‌డ్ బెటర్ మెంట్ లెవీలు యిచ్చుకుంటూ గ్రామాలలోని రైతాంగం ఎంత కృంగి, కృశించి పోతున్నారో ఒక్కసారి గమనించండి. ఇది నేనొక సవాల్‌గా మనవి చేస్తున్నాను. గోదావరి బారేజ్ కడతాం అంటున్నారు; దానికి అడ్వాన్స్‌డ్ బెటర్‌మెంట్ లెవీ కావాలి అంటున్నారు. డ్రెయినేజ్ విషయమున్నది; దానికి కూడా బెటర్‌మెంట్ లెవీ. ఇవాళ సర్కారు జిల్లాలో సైక్లోన్ వచ్చి వారు విపరీతమైన భీభత్స పరిస్థితులలో మునిగి వుంటే, వారికి రిలీఫ్ యిస్తున్నామంటున్నారు, అందులో ఎంత కరప్షన్ వుందో ఒక్కసారి పరిశీలించండి. గోదావరి జిల్లాలోను, సర్కారు జిల్లాలోను వుండే రైతులకు సైక్లోన్ రిలీఫ్ ఎంతవరకు మట్టింది? అనే విషయము ఒక కమీషన్‌ను నియమించవలసిన అవసర మున్నది. సగం మధ్య దళారీలకే పోయింది. వాస్తవంగా నష్టపోయినవారికి మాత్రం దీని ఫలితం చెందలేదు అనేది సుస్పష్టం. తెగిపోకున్నా, తెగిపోయినవని కొన్ని చెరువులగూర్చి వ్రాసి లక్షలకు లక్షలు గుట కాయస్వాహా చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కావాలంటే స్పెసిఫిక్‌గా వ్రాసి పంపించమంటే, పంపించడానికి నేను సిద్ధంగా వున్నాను—ఖమ్మంజిల్లాలో నాకు కొన్ని సంఘటనలు స్వయంగా తెలుసు. అక్కడ ఏ పనులూ జరగలేదు, జరిగినవని వ్రాసి గుట కాయస్వాహా చేసిన సంఘటనలు అనేకం వున్నాయి. ఈ విధంగా చూస్తే యీ బడ్జెట్‌లో కొత్త విషయం ఎమీ లేదనేది సుస్పష్టం.

ఇంక నిరుద్యోగ సమస్య ఉన్నది. దీనిని నిర్మూలించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? చెయ్యలేదని వారే చెప్పుకుంటున్నారు. ఎందుకంటే ప్రైవేట్ సెక్టార్‌లోగాని, పబ్లిక్ సెక్టార్‌లోగాని, కొంత యిన్వెస్టుమెంట్

చేయగలిగినప్పటికి, నిరుద్యోగ సమస్యను మాత్రం దూరం చెయ్యలేకపోయాయి. ఉపన్యాసాలు చెప్పడం తప్ప, ఆచరణలో మాత్రం యీ సమస్యను తీవ్రంగా పట్టించుకని, దానిని పరిష్కరించడానికి ప్రయత్నించడం మాత్రం జరగ లేదు. అంతేకాదు, ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిమెంట్ గురించి యీ ప్రభుత్వం ఏమి చేసింది? ఇంజినీర్సు, ఇంత కష్టపడి చదువుకున్న తరువాత, బజారులో పడివుండ వలసిన పరిస్థితి ఎందువలన కలుగుతున్నది? వారికి ఎంతవరకు ఉద్యోగ వసతులు కల్పించారు? ఇంజినీరింగు పాసైనవారికి పెట్రోలు బంకులు పెట్టుకోమంటున్నది యీ ప్రభుత్వం. ఇంజినీరింగు పాసైన తరువాత, పెట్రోలు బంకులకు దరఖాస్తులు పెట్టుకోమంటున్నారు. అంతేకాదు. మెడికల్ గ్రాడ్యుయేట్స్ సమస్యకూడా అట్లాగే వున్నది. మెడికల్ గ్రాడ్యుయేట్స్‌ను ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టుకోమని చెప్పడమేగాని, మన పాపులేషన్ ఎంత వున్నది; ఎంత పాపులేషన్‌కు యిప్పుడు ఏ విధంగా ఎంత మంది డాక్టర్సు వున్నారు; ఇంకా మనకు ఎంతమంది డాక్టర్సు అవసరం. ఎక్కడెక్కడ డాక్టర్సుయొక్క ప్రాముఖ్యత వున్నది; ఎక్కడెక్కడ వారిని పోస్టు చెయ్యాలి, ఏ విధంగా ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించాలనే విధంగా మాత్రం ఆలోచన సాగడంలేదు. ఇప్పుడు ఒక బ్లాకులో ఒక డాక్టరువుంటే సరిపోతుందా? అక్కడ డాక్టరుతో బాటు మందులు వుంటున్నాయా? కనీసం నెల రోజులకు కూడా ఆయిపోని మందులు సరిపోని పరిస్థితి అక్కడ వున్నది. కేవలం ఆ డాక్టర్సు అక్కడ కూర్చుని మందులు కొనుక్కొచ్చి ప్రైవేటు ప్రాక్టీసు చేసుకోవడానికి పనికి వస్తుందేగాని, ఇంకేమీ కాదు. ఇంకా, బాన్ ఆన్ ప్రైవేట్ ప్రాక్టీసు విషయ మున్నది. ప్రభుత్వం దీనిని ఒక ప్రెస్టేజ్ యిస్యూగా తీసుకొంటున్నది. దీనిని ప్రెస్టేజ్‌గా తీసుకొనవలసిన అవసరంలేదు. ఇంతవరకు ఏర్పాటుచేసిన ప్రై క్లినిక్స్ ప్రజలకు ఉపయోగకరంగా వున్నాయా? అని అడుగుతున్నాను. ప్రజలకు వీటివలన ఏమాత్రంకూడా లాభం కలగడంలేదు. అంతేగాక, ప్రభుత్వానికి ఆదాయం లేకపోగా, నష్టం కలుగుతున్నది. డాక్టర్సుకు స్టయిఫండ్, వగైరా యివ్వవలసిన పరిస్థితి వున్నది. ప్రజలద్వారా అంతగా ఆదాయంలేదు, ప్రజలకు సౌకర్యవంతంగా కూడా యీ ఏర్పాటులేదు. ప్రభుత్వం మాత్రం మేము ఒక నిర్ణయం తీసుకున్నాం కాబట్టి, ఎట్లాగైనా సరే మేము దానిని పట్టుకుని కూర్చుంటాము, ఇంకేమీ ఆలోచించము, అని ఒక ప్రెస్టేజ్ కొశ్చన్‌గా తీసుకుంటున్నది. కేవలం అపోజిషన్‌లో కూర్చున్నందువలన నేనీ మాట చెప్పడం లేదు. అక్కడ కూర్చున్న కమాలుద్దీన్‌గారు కూడా యీ సమస్యను లేవదీశారు. వారుకూడా ఎంతో విషయమై యిదేవిధంగా చెప్పారు. అందువలన, గవర్నమెంటు దీనిని ప్రెస్టిజ్ యిస్యూగా ట్రీట్ చేయకుండా, రియలిస్టిక్ యాటిట్యూడ్ తీసుకోవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను. దీనిని తీసివేయండి. తీసివేస్తే, మేముకూడా ఎంతో హర్షిస్తాము; మేముకూడా తప్పకుండా ప్రభుత్వాన్ని సమర్థిస్తాము. కేవలం విమర్శచేయాలనే ఉద్దేశంతో ఈ విషయాన్ని చెప్పడంలేదు. ఒక తప్పటడుగువేస్తే, దానిని వెనుకకు తీసుకోవడానికి ప్రయత్నించడంలో తప్పులేదు. అంతేగాక, అది తప్పటడుగు అని తెలిసిన

తరువాత, దానిని సరిదిద్దుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. అంతేగాని, నేను దానిని సరిచేసుకోను, యింకా గట్టిగా అక్కడనే వేస్తాను అని పట్టుకుని కూర్చునే పద్ధతి మాత్రం మంచిదికాని మనవి చేస్తున్నాను.

అన్నిటికంటే ముఖ్యమైన విషయం స్టాండర్డ్స్ ఇన్ అడ్మినిస్ట్రేషన్ మనం మెయిన్‌టెయిన్ చెయ్యాలి; మనం ట్రెడిషన్స్‌ను బిల్డప్ చెయ్యాలి. కేవలం వ్యక్తిగతంగా ఆలోచిస్తూ, మనం ఎల్లకాలం పదవిలో వుంటామని తలపోయడం సరికాదు. ప్రభుత్వాలు వస్తాయి; ప్రభుత్వాలు పోతాయి. వ్యక్తులయొక్క పార్టీ భావ్యత ఏమీ వుండదు. వ్యక్తులు తమ యొక్క ఇష్టం వచ్చినట్లుగా జరిపించుకోవచ్చుననుకోవడం కేవలం భ్రమే అవుతుంది. మనం ఏవిధంగా అడుగువేస్తున్నామో, దానిని మన తరువాతి తరంవారు వేలుపెట్టి చూపిస్తున్నారా? అనేది మనం ఆలోచించవలసి వుంటుంది; జాగ్రత్తగా గమనించవలసివుంటుంది. మనం ఎంతవరకు ఫంక్షన్ చేయగలుగుతామంటే ఏ వైజ్ రూల్స్ అండ్ రెగులేషన్స్ వుంటాయో, వాటి పరిధిలోనే మనం ఏమైనా చేయడానికి ప్రయత్నించాలి; వాటినిదాటి, వాటిని తోసిపుచ్చి చేయడం ప్రమాదకరం; మన తరువాత జనరేషన్ వస్తుంది; ఇదిగో మనకుముందువున్న ప్రభుత్వం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ లేకుండా, గమనించకుండా వ్యవహరించారు అని చెప్పే ఆస్కారం కల్పించకూడదు. ఎవరూ శాశ్వతంకాదు. అందువలన, మనం యీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను గౌరవించి, జరిపించుకున్నప్పుడే, మనం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడానికి అవకాశముంటుంది. లేకపోతే, ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఏవిధంగా అభిమానం తగ్గిపోతూవున్నదో మనం గమనిస్తూనేవున్నాం. ప్రజాస్వామ్యం యొక్క సిద్ధాంతాలను, సోషలిస్టు సమాజంయొక్క సిద్ధాంతాలను వాటిని గౌరవించి, సక్రమంగా మనం అమలు జరిపిస్తున్నప్పుడే, యితరులు ఎన్నైనా వేరే విధంగా ప్రవర్తించినప్పుడు మనం గట్టిగా అడగడానికి, వేలెత్తి చూపడానికి ఆస్కారముంటుంది. మనం గట్టిగా ఆ విషయాన్ని చెప్పడానికి అవకాశ ముంటుంది. కాని, ప్రస్తుత పరిస్థితి ఏమిటి? హైకోర్టు జడ్జిమెంట్స్‌కుకూడా దిక్కూ. దివాణం లేకుండాపోతున్నది అంటే ఇంక మనం ఏధోరణిలో పోతున్నామో ఒక్కసారి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. బద్రీవిశాల్ పిట్టిగారు ఈ సభలో హైకోర్టు స్ట్రిక్చర్సుకు సంబంధించి లేవదీశారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గారికి సంబంధించి దానికి వారు సమాధానం చెప్పుకోవలసి వుంటుంది. మునిసిపల్ ఇంజినీర్సు, సూపరిండింటెండ్ ఇంజినీర్సు ప్రమోషన్స్‌కు సంబంధించిన విషయం. సింగిల్ బెంచ్ జడ్జిమెంట్ వచ్చింది. హైకోర్టులో స్ట్రిక్చర్సు వచ్చాయి; డివిజన్ బెంచ్‌కు తరువాత అప్పీలు చేశారు; దానిని ఇంప్లిమెంట్ చేయకుండా, జాప్యంచేసి, డివిజన్ బెంచ్ దగ్గరకు తీసికెళ్లారు. డివిజన్ బెంచ్‌కూడా పూర్తిగా సింగిల్ బెంచ్ జడ్జిమెంటును అప్‌హోల్డ్ చేసిందనే విషయం తమకు తెలుసు. ఎప్పటికీ, మినిస్టరుగారు ఆ ఫైల్ తమదగ్గర పెట్టుకుని కూర్చుంటారు; దానిని అమలుచేయరు. ఎగ్రీవ్ పార్టీని సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తీసుకురండి, మేము దానిని అమలుపెట్టకుండా పెట్టుకుని

కూర్చుంటాము, అని, అసలు అట్లా పెట్టుకుని కూర్చున్నారా, లేదా? ఇవాళ సుప్రింకోర్టుకుపోతే, అది అడ్మిట్ కాలేగనే విషయంగూడా ఒకసారి వెరిఫై చేసుకోండి అని చెబుతున్నాను. ఎగ్రీడ్ పార్టి మళ్లీ కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అని వెళ్లారు. అప్పుడు దీనిని నేను డిఫెండ్ చేయలేను అని అడ్వకేట్ జనరల్ గారు చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడితే, అప్పుడు మినిష్టరుగారు కళ్లుమూసుకుని సంతకం మాత్రం అక్కడ వేస్తారు; అప్పుడు ఎడ్వొకేట్ జనరల్ గారు పైలు తీసికెళ్లి యిది ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది; మా మంత్రిగారు సంతకం పెట్టారు అని రెండు మూడు రోజుల పైము తీసుకుని, చేయడం తమకు తెలుసు. ఈ ధోరణిలో వెడుతుంటే ఇంక ప్రజాస్వామ్యమని మనం సిద్ధాంతాల గురించి ఉపన్యాసాలు చెబితే ఏమి జరుగుతుంది? ప్రొడిషన్స్‌ను ఏర్పాటుచేయవలసిన వారు, సిద్ధాంతాలను సక్రమంగా అమలుపరుపవలసినవారు, తరువాత తరంవారు వచ్చి వేలెత్తి చూపకుండా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను సక్రమంగా అమలు జరపవలసినవారు అమలుజరపకపోతే మాత్రం చాలా ప్రమాదం జరుగుతుందని మనవిజేస్తున్నాను. చివరకు ఏ ఇంజినీరు కొరకు ప్రయత్నం చేశారో ఆయన రిటైర్ అయిపోయినాడు. రెస్పాన్సిబుల్ సిటిజెన్స్‌గా, రెస్పాన్సిబుల్ రిప్రజెంటేటివ్స్‌గా మనం ఇక్కడ పనిచేయవలసివున్నది. వాటిని గౌరవించ వలసి వున్నది. మనమే వాటిని గౌరవించి, సక్రమంగా అమలు చేయనినాడు, ఇంక చదువులేనివారు, అనాథలు, నిరాశ్రయులు, నిస్సహాయులు వీరినుండి మనం ఏమి ఆశిస్తాము? వారు తప్పు చేశారని అనడానికి మనకు హక్కు ఎక్కడనుండివస్తుంది? అని నేను అడగకతప్పదు. స్టాండర్డు ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ చూడాలి. లోకల్ బాడీస్ — జిల్లా పరిషత్తులు, పంచాయతి సమితులు, పంచాయత్ కమిటీలు ఎందుకు సృష్టించాము? స్టాట్యూటరీ బాడీస్‌ను సృష్టించి అన్ని రాష్ట్రాలకంటే మన రాష్ట్రములోనే ప్రథమంగా డిసెంట్రలైజేషను చేసుకున్నామని బ్రహ్మాండంగా చెప్పుకుంటున్నాము. డిసెంట్రలైజేషను చేసి వాటికి అటానమీ యిచ్చి, ఫినాన్సు క్రియేట్ చేసి మిమ్ములను మీరే పరిపాలన చేసుకోండి అని చెప్పిన తరువాత, వాటికి మనం ఏమి గౌరవమిచ్చామని అడుగుతున్నాను. రూరల్ ఎలక్ట్రిఫికేషనులో ఏ విధంగా జరిగిందనేది చూస్తే ఎన్నో ఉదాహరణలు బయటపడతాయి. సర్‌ప్లసెస్ చూస్తే ఏమివుందో కనబడుతుంది. జిల్లా పరిషత్తులను కన్సల్టు చేస్తాము, అక్కడ నుంచి ప్రపోజల్సు తెప్పించుతాము. కాని ఎవరో దొడ్డిదారిన వచ్చి ప్రయత్నం చేసుకొని వ్రాయించుకుంటే ఎన్నో గ్రామాలకు యిచ్చారనేది యిప్పుడు చెప్పకతప్పదు. ఇవన్నీ జరుగుతుంటే ప్రజలు కళ్లు మూసుకొని లేరు, ప్రజాప్రతినిధులు కూడా కళ్ళు మూసుకొనిలేరు. జిల్లాపరిషత్తుల రికమెండేషనులు, ఎ. లిస్టులు, బి. లిస్టులు పోయి యిప్పుడు కొత్తగా యింకొక ఆర్డరు జారీ అయిందట. ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణ చేసి పంచాయతీ సమితులకూ, జిల్లా పరిషత్తులకూ స్వేచ్ఛ, అధికారాలు యిచ్చి, గౌరవం యిచ్చి యీ విధంగా చేయడంలో న్యాయం ఏమి వున్నది? ఇక ఆఫీసరులపైన ప్రెషరు. 24 గంటలలోనూ, 48 గంటలలోనూ సీనియరు ఆఫీసరులను ట్రాన్సఫరు చేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి.

నేను ఉదాహరణలు కూడా చూపగలను. బెడ్డింగు కట్టుకోడానికి కూడా అవకాశం లేకుండా టెలిఫోనుపైన సీనియరు ఆఫీసరులను ట్రాన్సఫరు చేయడం ఏ ఉద్దేశంతో జరుగుతున్నదంటే — కేవలం పంచాయతీ ఎలక్షనులు జరుగుతున్నాయి కనుక, డిలిమిటేషను జరగాలి, ఆయా గ్రామాల విభజన జరగాలి, సమీకరణ జరగాలి కాబట్టి యీ మార్పులు చేస్తున్నట్లు తెలుస్తుంది. కొంతమంది సీనియరు ఆఫీసరులు మంచివారు ఉన్నారు. ప్రెషరు వున్నా అడ్మినిస్ట్రేటివ్ ప్రెస్టీజి నిలుపుకోడానికి ప్రయత్నం చేసేవారిని టెలిఫోనుపైన 24 గంటలలో ట్రాన్సఫరు చేసేస్తే యిక ఏ ఆఫీసరుకైనా నిష్పక్షపాతంగా పనిచేయడానికి ఎక్కడ అవకాశం వుందో ఆలోచించమనండి. స్టే ఆర్డర్సు విషయం ఉన్నది. గ్రామ లెవెలులో జరిగినదానికి ప్రభుత్వానికి మధ్యన ఎన్నో స్టేజస్ ఉన్నాయి. ఆర్. డి. ఒ. తరువాత కలెక్టరు, ఆ తరువాత బోర్డు మెంబరు, ఆపైన సెక్రటరీ ఆ తరువాత ప్రభుత్వం — మంత్రిగారు వుంటే యీ స్టేజస్ అన్ని పోయి గ్రామ స్థాయిలో కూడ గవర్నమెంటు ఇంటర్ఫియరెన్స్ జరుగుతున్నప్పుడు మనము ఎక్కడకు పోతున్నాము, యీ స్టే ఆర్డర్సు ఏమిటి, యీ పెర్సిక్యూషన్ ఏమిటి? ఇది ఎంతవరకూ జరుగుతుంది? ఏ విధంగా జరుగుతోంది?

ఎడ్యుకేషన్ అసెంప్లాయిమెంటు గురించి యిదివరకే మనవి చేశాను. మన విద్యావిధానం ఏ దారిన పోతున్నది? దీనికి ఒక స్టెబిలిటీ అంటూ ఉన్నదా? పది సంవత్సరాలలో పది మార్పులు వస్తే యిక స్టెబిలిటి ఎట్లా ఉంటుంది? ఒకసారి పి. యు. సి. అన్నారు, మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీస్కూల్ అన్నారు, యిప్పుడు జూనియర్ కాలేజస్ అంటున్నారు. ఒక స్థిరత్వం అంటూ లేదు. ఇంటర్మీడియెట్ క్లాసు, బి. ఎ., మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలు, లోయరు సెకండరీ స్కూలు — అయోమయంలో పడినట్లుగా అనుకొంటున్నారు. ఒక స్కీము అప్రూవ్ చేస్తే కొంతకాలంపాటు అయినా వుండాలికదా. స్కైమ్సు ఛేంజి అవుతున్నాయి. మేము కూడా తగు మార్పులు చేసుకుంటున్నామని ఉపన్యాసాలు చెప్పడం కనిపిస్తున్నది. కాని యీ మార్పుల ప్రభావం ఏమిటనేది గమనించాలి. ఇప్పుడు జూనియరు కాలేజీలను తెచ్చి ప్రవేశపెట్టినప్పుడు అవి ఏ విధంగా సంతృప్తిని కలిగిస్తున్నాయో చూడాలి. కొన్ని స్కూల్సు అప్ గ్రేడ్ చేశారు, కొన్ని అట్లాగే వుంటాయట. ఈ డిస్క్రిమినేషను ఎందుకు? జూనియరు కాలేజీలు పెట్టాలంటే 50 వేలు యివ్వాలన్నారు. కొన్ని ప్రాంతాలలో 25 వేలు అన్నారు. కొంతమందికి పైరవి చేసుకున్నవారికి 12 వేలు తరువాత యిస్తామంటే అభిమానం వున్నవారికి ఆ ఆర్డర్సు కూడా వెళ్లాయి. బాక్ వర్డ్ ఏరియాస్‌కు 5 వేలు చాలునని ఆర్డర్సు చేస్తామన్నారు. బాక్ వర్డ్ ఏరియా అనేదానికి నిర్వచనం ఏమిటి? రాయలసీమ, తెలంగాణా, శ్రీకాకుళం, వైజాగ్, కనిగిరి, దర్శి, బొదలి, సర్కారు జిల్లాలలో అప్‌లాండ్ ఏరియాస్ — ఇవన్నీ బాక్‌వర్డు ఏరియాస్ అవునా కాదా? బాక్‌వర్డు ఏరియా అంటే ఏమిటో నిర్వచించి ఆ ప్రకారంగా యిస్తే బాగుంటుంది కాని ప్రభుత్వమే యిది ఫార్వర్డు, యిది బాక్వర్డు అని నిర్ణయించేందుకు డిస్క్రిమినేషను తీసుకుంటే యిందులో రాజకీయాలు వున్నాయని అనకతప్పదు. ఒక చిన్న ఉదాహరణ తీసుకుందాము. రైతులను బాగు

చేస్తాము, ఫర్టిలైజర్సు, పెస్టిసైడ్సు—యివన్నీ యిస్తామన్నప్పుడు అట్లాం యిచ్చి లాభం చేస్తే చేయవచ్చు. మొన్న చరణ్ సింగుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉత్తరప్రదేశ్‌లో ఫర్టిలైజర్సు మీద సేల్సుటాక్సు తీసేశారు. ఫర్టిలైజర్సు సక్రమంగా అందించడానికి ప్రయత్నం చేస్తామంటే ఎంత మంచి నిర్ణయంగా లోకానికి కనిపిస్తున్నది. ప్రభుత్వం యీ మార్పు చేసిందనడానికి వీలుంటుంది. కాని యిక్కడ అప్పులు యిస్తాము, బ్యాంకుల నేషనలైజేషను తరువాత చిన్న చిన్న రైతులకు ఎక్కువగా అప్పులు దొరకడానికి వీలుగా ఏర్పాట్లు కలుగజేస్తున్నాము అంటే సంతోషమే. చాలావరకు చేస్తున్నారు. కాని అమలులో లోపాలు ఉన్నాయి. యిది స్కీములో లోపం కాదు. దీనివల్ల మధ్యదళారీలు ఎక్కడ పోతున్నారని అడుగుతున్నాను. పన స్టేటులో యీ బ్యాంకులలో ఒక్కొక్క బ్రాంచిలో ఏ విధంగా జరుగుతున్నదో సమాచారం చూస్తే తెలుస్తుంది. ఒక ఇంజనుకు 25 వేల రూపాయల ఖరీదు అయితే 5,600 రూపాయలు బిల్లు చేస్తున్నారు. కట్టవలసిన పర్సంటేజ్ డిడక్టు చేసుకొని, సగం మెంబెంటుకూ, సగం బ్యాంకువారికి—యీ విధంగా జరుగుతున్నది. ఏ స్టేటు బ్యాంకు బ్రాంచికైనా వెళ్ళి ఇన్వెస్టిగేటు చేయిస్తే తెలుస్తుంది. 2,500 రూ.లు ఖరీదు చేసేదానికి 2,500 బిల్లు చేస్తున్నారో లేక 3600 రూ. ల బిల్లు చేస్తున్నారో, యీ డబ్బంతా ఎక్కడకు పోతున్నదో విచారణ చేస్తే తెలుస్తుంది. రైతులు వెంటనే డబ్బు పెట్టేది లేదని, 2100 అయితేనేమి, 3,600 అయితేనేమి అని యింతను మాత్రము తీసుకుంటున్నారు, భూములు తాకట్టు పెట్టుకుంటున్నారు. రేపు వసూలు చేసేటప్పుడు రైతుల గుడ్లు బయటపడతాయి, అప్పుడు తెలుస్తుంది రైతులకు. ఈ బ్యాంకుల నుంచి తీసుకునే అప్పులు సద్వినియోగం అయితే రేపు తిరిగి కట్టడానికి వీలవుతుంది కాని అన్‌ప్రొడక్టివ్ పర్పసెస్‌కు—పెళ్ళిళ్లకు వాటికి ఖర్చయిపోతే రేపే చేయాలన్నప్పుడు వారికి ఎంత కష్టమవుతుందో చూడాలి. నేను అక్కడ యిక్కడ అని చెప్పడం లేదు, ప్రభుత్వంవారు తమ యిష్టం వచ్చిన బ్యాంకు తీసుకొని విచారణ చేయించవచ్చు. రైతులు తాత్కాలికంగా మొహినరీ తెచ్చి అక్కడ పెట్టుకోవడం జరుగుతోంది కాని ఏమీ ఉపయోగం కావడం లేదు. మూడు నాలుగు సంవత్సరాల తరువాత యిది రైతుకు ఎట్లా భారమవుతుంది, ఎట్లా తిరిగి తీర్చగలుగుతాడు అనేది కూడా చూడాలి. ఇదివరకే షావుకారు దగ్గర అధిక వడ్డీలకు డబ్బు తెచ్చుకునే రైతు, యిక్కడ భూమి తాకట్టు పెట్టితే ఎంత కష్టపడాలో వేరే చెప్పనక్కరలేదు. ఇప్పుడు పంటలు, ధరలు ఎట్లా ఉన్నాయో మనకు తెలుసు. ధరలు ఒక్కొక్కదానికి పెరుగుతున్నాయి, ఒక్కొక్కదానికి దిగజారిపోతున్నాయి. మిరపకాయల ధర ఎక్కువై పోయింది. బెల్లం ధర తగ్గిపోయి వేసినవారు తలకాయ పట్టుకుకూర్చున్నారు. నేను కూడా కొంత వేశాను, గిట్టుబాటు కాకుండానే పోయింది. ఎక్స్‌పోర్టుకు పర్మిషను యిచ్చి, ధరలు పెరిగేటట్లు చేయగలుగుతారా అంటే ప్రభుత్వం ఎక్కడా కదిలినట్లే కనిపించడం లేదు. స్టీప్ రైజ్, అండ్ స్టీప్ ఫాల్ ఉన్నప్పుడు రైతు ఆర్థిక స్థితి ఒకసారి చెడిపోయినప్పుడు తిరిగి ఎన్ని సంవత్సరాలకు ఆ రైతు బాగుపడతాడో కూడా అర్థం చేసుకోవలసివుంటుంది.

పట్టేదారీ పాస్‌బుక్స్‌అన్నారు. దీనిని అమలుజరపడానికిప్రయత్నంచేశారా, అమలులోకి వచ్చాయా అంటే ఒక పేరాలోని ఒక అక్షరం అమలుచేయకుండా- ఆ కట్టలు అక్కడే వున్నాయి, చెదలు కూడ పట్టినాయి. చెదలు పట్టలేదని రెవిన్యూమంత్రిగారు చెప్పారు. తొంభరలో పాస్ బుక్కుల పదతి అమలు చేస్తే అప్పులు తీసుకోడానికి కూడా వీలుంటుంది. దున్నేవారికే భూమి అనే నినాదం పూర్తిగా ఆంధ్రప్రాంతములో కూడా అమలుచేయవలసివుంటుంది. తెలంగాణలో వున్న ప్రొటెక్టెడ్ టెనెన్సీని యిన్ని సంవత్సరాల నుంచి కూడా ఆంధ్రప్రాంతము నకు కూడా ఎక్స్‌టెండు చేయాలని ప్రయత్నం చేస్తున్నాడు. రికార్డు ఆఫ్ రైట్సు మాత్రం సృష్టించడానికి ప్రయత్నం చేయడం జరుగుతున్నదని ముఖ్య మంత్రిగారు యీ మధ్యన ప్రశ్నోత్తరాల సందర్భంలో చెప్పారు, సంతోషము. దీనిని ఆంధ్రప్రాంతానికి ఎక్స్‌టెండు చేయడానికి యీ అసెంబ్లీ అయిపోయిన తరువాత ఆర్డినెన్సు యిస్యూ చేయాలి. లేకపోతే యీ అసెంబ్లీలోనే బిల్లు తెచ్చి వెంటనే అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి. ఓనస్ ఆఫ్ ప్రూఫ్ దున్నేవారిమీద కాకుండా, తెలంగాణాలో వున్నట్లుగా పట్టాదారు మీదనే వుండేటట్లు పెట్టాలి.

ఇండస్ట్రియల్ ఎస్టేట్సు వున్నాయి. ఇవి ఎక్కడైనా వాస్తవంగా పని చేస్తున్నాయా అని అడుగుతున్నాను. ఒక ఎంక్వయిరీ కమీషనుచేసి ప్రతి జిల్లా లోనూ పర్యటించి, హ్యారిడ్ విజిట్స్ కాకుండా, ఏజిల్లాలో ఏవిధంగా పని చేస్తు న్నాయి, సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అనే విషయం పరిశీలించవ చేయ మనండి, రిపోర్టు వస్తుంది. ఆ కమీషను రిపోర్టు యిచ్చడానికి ఒక టైమ్‌లిమిట్ కూడా పెట్టాలి. రెండు మూడు నెలలు టైమ్‌పెట్టి, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌ను పూర్తిగా పరిశీలన చేయిస్తే, ఏమి ప్రొడక్షను అవుతున్నదో, కోటాలు ఏమి వున్నాయో, ఏమి మాన్యుఫాక్చరు చేస్తున్నారో, ఎవరికి ఉపయోగపడు తున్నాయో తెలుస్తుంది. లేకపోతే ప్రతి జిల్లాలోనూ ఇండస్ట్రియలు ఎస్టేట్స్ పెట్టామని సంతృప్తిపడడానికి పనికివస్తుందే తప్ప ఉపయోగం ఉండదు. అంతే కాదు. సర్వీసెస్ విషయం మరం తీసుకుందాము. అక్కడ ఎంత అసంతృప్తి ఉందో మరొకసారి గుర్తుకు తెస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలోని సర్వీసెస్ మాత్రమేకాదు. ఆంధ్ర ఎన్. జి. వోలు కూడా స్ట్రయిక్ చేస్తామని థ్రెటనింగ్ నోటీసులు ఇస్తున్నారా, లేదా? ఎందుకు చేస్తున్నారు? వారికి కష్టనష్టాలు వుండడంవల్లనే చేస్తున్నారా? లేక పెపరైజ్ చేయడానికి చేస్తున్నారా అనేది చూడాలి. ఎడ్మినిస్ట్రేషనలో అందరికి సంతృప్తి వుండాలి. సంతృప్తి అంటే దోచిపెట్టాలని కాదు. మిగతా ప్రజలకు ఏమీ చేయకుండా ఉద్యోగులకే అంతా దోచిపెట్టాలని నా ఉద్దేశం కాదు. వారి సెక్యూన్ గ్రీవెన్సెస్ చూడాలి. టీచర్లు కొఠారి కమీషను రెకమెండేషన్లపై అడుగుతున్నారు. కౌన్సిల్‌లో రోజూ దీనిపై చర్చ వస్తూనేవుంది. మంత్రిగారు పార్టిలీ, పార్టిలీ అంటున్నారు. దాని నిర్వచనం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఎంతవరకు ఒప్పుకుంటారో లేదో చెబితే ఆలోచన చేస్తామని అంటారు. అది కూడా మూడు నాలుగు రోజు లలో బయటపడుతుంది. అది సంతృప్తికరంగా ఉంటే మేము కూడా సమర్థి

స్తాము. లేకపోతే టీచర్ల సమస్య ఆలోచించవలసిన సమస్య అవుతుంది. ఎవరి సమస్య ఐనా ప్రభుత్వదృష్టికివస్తే న్యాయంగా పరిశీలన చేయాలి. పెన్ డౌన్ స్ట్రయిక్ చేస్తామనో, ఇల్లిగల్‌గా స్ట్రయిక్ చేస్తామనో అంటే, పదో చేస్తామని అంటేనే ప్రభుత్వం కదిలితే అది న్యాయం కాదు. ఏ సమస్య ఐనా దృష్టికి వచ్చినప్పుడు జెన్యున్ గ్రీవెన్సెస్ ఉన్నాయా లేదా అనేది చూచి చేయాలి కాని అందరి పేపెన్సు ఎగ్జాట్ అయే వరకు ఊరుకోవడం న్యాయం కాదు. విలేజి ఆఫీసర్ల గురించి ఇదివరకే తమవద్ద ఉంది. దానిని గురించి ఎడ్జర్న్‌మెంటు మోషను గౌరవసభ్యులు ఇచ్చారు. తెలంగాణా ప్రాంతంలో స్ట్రయిక్‌లో ఉన్నారు, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంలోని ఫెడరేషను వారు కొంతమంది మెమొరాండం తెచ్చి మాకు ఇచ్చారు. మా పదవులు గౌరవప్రదంగా వుండాలని చెబుతూ వచ్చారు. మా గౌరవానికి భంగం కలిగిందని సమ్మెల్ని తిట్టారని రాయలసీమ వారు మెమొరాండం ఇచ్చారు. వారు తప్పుచేస్తే వారిని దండించడానికి ప్రభుత్వానికి శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడు వారిని తిట్టి అగౌరవపరచడం ప్రభుత్వానికి మూలస్థంభాలైన విలేజి ఆఫీసర్లను ఈవిధంగా దూషణచేయడంవల్ల ప్రభుత్వానికి మిగిలేది ఏమిటని అడుగుతున్నాను. వారి గ్రీవెన్సెస్ విషయం వేరు. ఇంత వరకు సాధ్యం, లేకపోతే సాధ్యం కాదని చెబితే బాగుంటుంది. వారు అగౌరవపరచడం న్యాయం కాదని చెప్పవలసి ఉంటుంది. సర్కారుజిల్లాలలోని వారు రెండు మూడు సార్లు వచ్చిన తుఫానువల్ల చాలా బాధపడుతున్నామని చెప్పారు. ఆ రైతులు యింకా బాధపడుతూనే ఉన్నారు. వారందరు రిలీఫ్ యింకా ముట్టలేదని అభ్యర్థిస్తుంటే వారికి రిలీఫ్ యిచ్చే బదులు ఒంగోలు జిల్లా యిచ్చారు. దానినితెచ్చి అడ్డువేశారు; ఒంగోలుజిల్లాకు సైక్లోన్ రిలీఫ్‌కు సంబంధం ఏమిటి? దానికి ఎడిషనల్‌గా ఖర్చు అవుతుంది. నిజమే. కాని సమస్య ఎట్లా తీరుతుంది? ఒంగోలు జిల్లా పన్నే విజయనగరం జిల్లా ఎందుకు రాకూడదు? గవర్నరుగారి ప్రసంగంపై చర్చలో మాట్లాడుతూ చెప్పవలసిన అవసరం కలిగింది. ఎడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్సు కొరకు స్టేట్ ఫైడ్‌గా చేస్తే బాగుంటుంది కాని పొలిటికల్ కారణాల కోసం ఒంగోలు జిల్లాను సృష్టించి సైక్లోన్ రిలీఫ్ కావాలని మొత్తుకునే వారికి ఒంగోలుజిల్లా అంటే సంతృప్తికలుగజేస్తుందనుకోవడం న్యాయకాదు. రాయలసీమ వారు కరువు, కరువు అని ఎన్ని సంవత్సరాలుగానో చెప్పుకుంటున్నారు. వారికి శాశ్వత కరువు నివారణ కొరకు బోర్డు యిస్తామని స్టాట్యూటరీ పవర్సుతో యిస్తామని చెబుతే బాగుంటుంది, కాని.....

(శ్రీ) జి. శివయ్య :—కరువు కరువు అని చెప్పుకోవడం కాదు, యాక్చువల్‌గా ఉంది.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :—అదే మనవి చేస్తున్నాను. వారు సలహా యిచ్చినందుకు సంతోషం. కరువు వుందని వారు అభ్యర్థిస్తుంటే మీరు బోర్డు పెట్టుకోండి అంటున్నారు ఇదివరకు శ్రీశైలం ప్రాజక్టులవల్ల బోర్డులవల్ల కరువు ఎంత వరకు పోయిందో ఆలోచించండి. శాశ్వత కరువు నివారణకై రాయలసీమ ప్రాంతములో ప్రయత్నం జరగలేదని చెప్పకతప్పదు. పొలిటికల్‌గా స్లోగన్స్ ఇవ్వడం

జరుగుతున్నదే కాని శాశ్వతంగా ఏదైనా చేద్దాం అనేది లేదు. ఇక్కడ ఒక 100 బావులు త్రవ్విద్దాం అని కాని మిగతా ప్రాంతాలకంటె 10 పర్సంటు హెచ్చుగా ఎలక్ట్రిసిటీ ఇద్దాం అని కాని చెబితే బాగుంటుంది. మిగతా వోట్ల ఐదు యిస్తే రాయలసీమ కరువుప్రాంతం కాబట్టి 10 యిస్తున్నామంటే సంతృప్తి కలుగుతుంది. బావులు త్రవ్వుకుని ఎలక్ట్రిసిటి పెట్టుకుని బావులలో నీరు లేక పోతే ఏమి చేస్తారు? ఇండస్ట్రియలైజేషన్ను కోరకై రాయలసీమలో ఏమైనా పెట్టారా? అక్కడ ఏమైనా వేరే పథకాలు వున్నాయా? రాయలసీమలో ఇండస్ట్రియలైజ్ చేయడానికి కాని సర్కారు ప్రాంతంలో వరదనిరోధానికి కాని ఒక లాంగ్ రేంజ్ ప్రోగ్రాం తీసుకుని చేసినట్లయితే సమస్య పరిష్కారం అవుతుంది కాని ఇప్పటి పరిస్థితిలో కరువు రావాలి, వరదలు రావాలి, ఢిల్లీకి ట్రంక్ కాల్ చేయాలి, తాత్కాలికంగా మద్రాసు ప్రభుత్వానికి 10 కోట్లు, మనకు 5 కోట్లు ఏదో తక్కెడలో పెట్టి యిచ్చినట్లు యిస్తే ఆ ఐదు కోట్లతో రిలీఫ్ కొరకు ప్రయత్నంచేస్తే ఒకరికి ముట్టి మరొకరికిముట్టక బాధపడుతుంటే ఇంతలో వర్షంవస్తే ఊరుకుని మరిచిపోతుంటే ఈ సమస్య ఎప్పటికైనా పరిష్కారం అవుతుందా అని అడుగుతున్నాను. నిరుద్యోగం విషయం అందరికి తెలుసును. ఎడ్యుకేటెడ్ అన్ఎంప్లాయిమెంటు విషయం మాత్రమే కాదు. గ్రామాలలో ఎంత నిరుద్యోగం ఉందో కూడా చూడాలి. యాక్యుట్ అన్ఎంప్లాయిమెంటు ఉంది చేసేత పని వారు పని లేకుండా బాధపడుతున్నారు. ఎంతెంత స్టాక్సు ఎకుములేట్ అవోయి ఉన్నాయో ఆలోచించారా? వాటిని రిలీజ్ చేసి సమస్య పరిష్కారానికి ఏమైనా ప్రయత్నంచేసారా? 84 లక్షల రూపాయలు వారికి ఇదివరకే రిబేటు రావలసి ఉంది. దానిని వారికి ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేసినదా? యు.పి.లో ఫర్టిలైజర్సుపై సేల్సు టాక్స్ తీసివేసినట్లే యిక్కడికూడా చేయాలి. రైతులకు ఉపయోగపడే క్రాప్ ఇన్సూరెన్సు, కాటిల్ ఇన్సూరెన్సు తీసుకురావాలి. ఇండ్లలో ఇబ్బందులు లేవని కాదు. ఉన్నాయి. వాటిని ఓవర్కం చేయడానికి ప్రయత్నం చేయాలి. డ్రయినేజ్ సెస్సు, బెటర్మెంటు లెవీ, ఎడిషనల్ బెటర్మెంటు లెవీ, ఎడ్వాన్సు బెటర్మెంటు లెవీ ఇన్ని రకాలుగా వేస్తున్నప్పుడు ఒక్కతాలూకాలోనో జిల్లాలలోనో ఎక్స్పెరిమెంటల్గా చేసి చూడాలి. రైతులకు ఏవిధంగా మేలు చేయగలుగుతామో చూడాలి. ఇక షెడ్యూల్ కులాలు, వెనుకబడిన జాతులు షెడ్యూల్ ట్రైబ్స్ ఉన్నాయి. ఒక కోటి రూపాయలు ముద్దగా వారికై పెట్టినంత మాత్రంచేత ఎక్కువ ప్రయోజనం ఉండదు. వారి సమస్యలు జైగాంటిక్గా ఉన్నాయి. ఒక కోటి రూపాయలతో వారి యిండ్ల సమస్య తీరుతుందా? వారి సమస్యలు తీరే పద్ధతిలో ఆలోచించవలసి ఉంటుంది. విశాఖపట్నంజిల్లా శ్రీకాకుళంజిల్లాలో ట్రయిబ్సుకి సంబంధించిన సహకార సంఘాలు పరిస్థితి చూడండి. ఆర్థికస్థోమతులేకుండా వెనుకబడిపోతున్నాయి, అసొసైటీలగురించి ఆలోచనచేస్తే కేవలం ట్రయిబల్స్కొరకు ఏర్పాటుచేసిన కార్పొరేషన్సు ఎంతవరకు ఉపయోగం అవుతున్నాయి, అదేవిధముగా తెలంగాణాప్రాంతం ట్రయిబల్స్కోసం కార్పొరేషను ఎందుకుఏర్పాటుచేయలేదు.

అడవులలో పండు, కాయలెచ్చి సరస్సైసగరలకు అమ్మినప్పుడు ఆర్థికస్థోమతు కలుగుతుంది. కోటిరూపాయలు బడ్జెటులో పెట్టినది ఎంతలాభాన్నిఆపుతుందో. అలలులాభాన్నికాకుండా చూడవలసిన అవసరంఉంది. అది సద్వినియోగం అవుతుందో లేదో చూడవలసిన అవసరం ఉందిఅనే విషయం అర్థంచేసుకోవలసిన అవసరం ఉంటుంది. ఫారెస్టు విషయం చూస్తే లాండ్ ఆర్డర్ మాత్రం ఎక్కడా లేదని అర్థం అవుతున్నది. ఇదివరకు రాయలసీమ ప్రాంతాన్ని రత్నాలసీమ అనేవారు. అటువంటిప్రాంతానికి ప్రస్తుతపు దుర్గతి ఎందుకు వచ్చింది? అక్కడ చెట్లను నరికి రైతులు బాగ్గుగా వాడినారు. మైళ్ళకు మైళ్లు చెట్లూ చేమా లేకుండా ఎడారిగా కనిపిస్తుంది. అందుచేత వర్షాభావం ఏర్పడి కరువుసంభవించడం మనం చూస్తూనేఉన్నాం. లాగ్గు స్కేల్ వేళ్లింగు అఫ్ ట్రీస్ కావడంవల్లనే యిటువంటి జరిగింది. అవిధముగా చేసేహక్కు ప్రభుత్వానికిలేదు. ఒకచెట్టునైనా ఎస్సయిజుచేసి అనుమతిచేయాలంటే మంత్రికి కూడా అధికారంలేదని నాకుతెలుసును. కాబినెట్టుకి వెళ్ళాలి. ప్రతిజిల్లాలో ఒకహాస్పిటల్ కట్టడానికి రెండుసెంట్లభూమి కావలసినప్పుడు కాబినెట్టు పర్మిషన్ యిచ్చారు. కాని ఇవ్వాళ 64 జి. ఓ. లో కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టుకి న్యాయసమ్మతంగా ఆక్రమణగాని ఒక భూమిని ఆక్రమణచేసుకున్నవారికి యిచ్చివేయడానికి సర్వాధికారాలు యిచ్చినాము. అవిధముగాచేస్తే ఒక చెట్టయినా మిగులుతుందా అని అడుగుతున్నాను. ఆలోచనచేయండి. బీదవారికి భూమిదొరికితే నేనుసంతోషిస్తాను. అవిధముగా చేయవద్దని నేనుఅనడంలేదు. ఉన్నవారికే యివ్వడానికి ఎక్సయిజు చేస్తున్నారు. కన్సర్వేటర్ ఎక్సయిజుచేసే అధికారాన్ని తీసుకుని అడవులను నాశనంచేస్తున్నారు. దాన్ని గురించి ఎంక్వయిరీచేయించండి. స్పెసిఫిక్ కేసులో ప్రామిసియిమ్మంటే యివ్వగలను. జి. ఓ. 64 ఎక్కడనుంచి యిస్యూచేసినారు? ఎంతమట్టుకు యిస్యూచేసినారు. కాబినెట్టుచేయవలసినదానిని కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టుకి ఎందుకివ్వవలసి వచ్చింది? ఇది ఎట్లా దుర్వినియోగం అవుతున్నదో గ్రహించి దీనినిమార్చడానికి ఆలోచనచేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను ఇక స్పెషల్ డెవలప్మెంటు కోసమని తెలంగాణా ప్రాంతంలో ప్రతిజిల్లాకు ఒకకోటియిచ్చానుని చెప్పారు. నేను యిదివరకే మనవిచేశాను. Freezing the normal expenditure of all the departments this Rs. 1 crore was given and even this Rs. 1 crore whether it is being spent is ariddle. అనియిదివరకే మనవిచేశాను. దీనిని రీజియనల్ కమిటీలో రెయిజుచేయడం జరిగింది, రీజియనల్ కమిటీ అధ్యక్షులు బడ్జెటు ప్రవేశపెట్టేముందు సమావేశంపిలుస్తారని స్పెసిఫిక్గా థైఫర్కేషనుగాని ఐటంవైజు ఫిగర్సుగాని మాముందువెడతారని శ్రీ చొక్కారావుగారు హామీయిచ్చినారు. బడ్జెటు ప్రవేశపెట్టబడింది. కాని రీజియనల్ కమిటీ సమావేశాన్ని పిలవలేదు. దానిగురించి శ్రీ చొక్కారావుగారు ఒకలెటరువ్రాసినారు. Accordingly on 11th Feb. 1970 I wrote a D. O. letter to the Deputy Chief Minister requesting him to expedite and supply the information before 17-2-70 so that I can convene the meeting. I also phoned to the concerned officials

in this regard. I feel it may not be possible to convene the meeting of the Regional Committee before 19th Feb. 1970. అని చొక్కారావుగారు జవాబు వ్రాసినారు. నేను పెట్టినచార్జీయిది. నార్మ్ లు డిపార్టుమెంటల్ ఖర్చు ఫ్రీజు చేస్తున్నారు. అదసంగా యిచ్చినదానిని ఖర్చుచేసినది గాని ఏమీలేదు. నేను చెప్పినది సరికాదని నిరూపించదలచుకుంటే ఒక్కొక్క జిల్లాకు ప్రతిడిపార్టుమెంటులో నార్మ్లుగా ఖర్చు కావలసినది ఎంతఖర్చయినది, బదనంగా ఈ విధముగా ప్రతి డిపార్టుమెంటుకు ఖర్చు పెట్టారని కంపారిటివ్ స్టేటుమెంటు యిస్తే తమాపణ చెప్పి విత్ డ్రా చేసుకొనడానికి సిద్ధముగా ఉన్నాను. లేకపోతే యిదంతా బూటకమని, మభ్యపెట్టడానికి స్పెషల్ డెవలప్ మెంటు చేస్తున్నామని చెబుతున్నారని రాజకీయంగా ఉపయోగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని అనుకొనడానికి వీలున్నది. పొలసాని నరసింగరావుగారు కరీంనగర్ వెళ్ళి వచ్చారు. 22 లక్షలుమాత్రమే స్పెండ్ అయినది. మిగతాది లాప్స్ ఐపోయింది అనే పరిస్థితి ఉందనుకుంటున్నారు. వన్ క్రోర్ యిచ్చి తెలంగాణాలో ప్రతి జిల్లాకు యిచ్చామనడం వాస్తవం కాదు. ఫైనాన్స్ మినిస్టరుగారు తమ జవాబులో దీనిని సార్ట్ ఔట్ చేసి ప్రతి జిల్లాలో ఈ విధముగా ఖర్చయినది. అదనంగా ఈ విధముగా ఖర్చయినది అని డిపార్టుమెంటువారిగా యిస్తే. ఇంత ఇచ్చినారు ఇంత స్పెండ్ అయినదని యిచ్చినప్పుడు తప్పకుండా నేను యిచ్చిన స్టేటుమెంటును ఉపసంహరించుకొనడానికి సిద్ధముగా ఉన్నాను. వన్ క్రోర్ ప్రతి జిల్లాకు యిచ్చినారని ఒప్పుకోవలసిన పరిస్థితి కలిగితే తప్పకుండా ఒప్పుకోడానికి సిద్ధముగా ఉన్నాను. రేషనింగువిషయం ఇదివరకే చెప్పడం జరిగింది. రేషనింగు వల్ల ఈ ప్రాంతంలోనూ విశాఖపట్నం జిల్లాలో ఎంతవరకు ఉపయోగపడింది, చేద ప్రజానీకం ఏవిధముగా బాధపడుతున్నారు, ప్రయిసెస్ ఏవిధముగా పెరుగుతున్నాయి, హోర్డు చేసుకుని వ్యాపారులు ఎక్కువ ధరలకు అమ్ముడానికి ఏ విధముగా ప్రయత్నం చేస్తున్నారు, లోయర్ స్ట్రేటా ఎట్లా యఫెక్ట్ అవుతున్నది ఆలోచన చేయండి ఒక డెసిషన్ తీసుకునేముందు సంజీవరెడ్డిగారు. డిస్కస్ చేసి కన్విన్స్ అయినతరువాత నిర్ణయం తీసుకునివుంటే బాగుండేది. కాని ఆవిధముగా జరగలేదు. అందుకు విచారిస్తున్నాను. తరువాత భార్గవా కమిటీ రిపోర్టు రానేవచ్చింది. దాని టరమ్స్ ఆఫ్ రిఫరెన్సును మేము మొదలే వ్యతిరేకమని మనవిచేస్తున్నాను. ప్లానింగ్ మినిస్టరుగారు ఎప్పుడయితే ఢిల్లీకి పిలిచినారో వారి 8 పాయింట్సు ప్లాను ప్రజలను సంతృప్తిపరచజాలదని రిజెక్టు చేసిన ఫలితము తెలుసును. అది ఎవరినీ సంతృప్తిపరచజాలదని నేను దానిని వ్యతిరేకించడం జరిగింది. తరువాత మిత్రులు చొక్కారావుగారు టరమ్స్ ఆఫ్ రిఫరెన్సును వైడెన్ చేయాలని అడగడం జరిగింది. లలిత్ కమిటీ రిపోర్టు వచ్చింది. తరువాత భార్గవా కమిటీ అపాయింటుమెంటు జరిగింది. దాని టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు వైడెన్ చేయాలని చొక్కారావుగారు వ్రాసిన కరస్పాండెన్సు బల్లపైన పెట్టడానికి సిద్ధముగా ఉన్నాను. చొక్కారావుగారు రీజియనల్ కమిటీ సభ ముందు పెట్టవలసిన పరిస్థితి కలుగుతుంది. టరమ్స్ ఆఫ్ రిఫరెన్సుతో అగ్రీ

కావడంలేదని చొక్కారావుగారు గట్టిగా హైం మినిస్టరుగారికి వ్రాసినారు. హోం మినిస్టరుగారికి వ్రాసినారు. టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు వైడెన్ చేయాలి 57 వ సంవత్సరపు పెద్దమనుష్యుల ఒప్పందాన్ని దానిలో నమోదుపరచాలి, తరువాత జరిగిన అగ్రిమెంటులను నమోదుపరచాలని, రీజియనల్ కమిటీవైపు నుంచి చేసిన తీర్మానాలేవైతే ఉన్నాయో వాటినికూడా పరిగణించాలని ఈ మూడు అంశాలను భార్గవ కమిటీ టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో చేర్చాలని లేకపోతే ది వెరీ పర్పస్ విల్ బి డిఫీటెడ్ అని ...

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:—వారు కరన్సీ ఎండెన్సు బల్లమీద పెడతాం అన్నారు. అది బల్లమీద పెట్టించాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి:—నేనెవరిని బల్లమీద పెట్టడానికి.

Mr. Deputy Speaker:—That is correspondence between him and.....

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి:—అది తాము చెప్పండి. నాకు తెలిసినంతవరకు నేను చెబుతాను. Mr. Chokkarao has written various letters to the Prime Minister, the Home Minister, the Home Secretary and Mr. Bhargava.

Dr. T. V. S. Chalapathi Rao:—My submission is that the correspondence should be placed on the Table of the House.

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి:—ప్రధాన మంత్రికి వ్రాసిన లెటరులోని చివరి వాక్యము చదువుతాను. Unless and until quick and bold decisions which will leave an impact on the agitation are taken, I am afraid the situation may further deteriorate. I, therefore, request you to take speedy measures to implement your programme. టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఛేంజ్ చేయవలసినదిగా ప్రధానమంత్రికి వ్రాశారు.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:—డేట్ ఏమిటి?

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి:—31 జులైన ప్రధాన మంత్రికి ఒక లెటరు వ్రాశారు. 31-7-69 న చవాన్‌గారికి వ్రాసిన ఒక లెటరు వుంది. 16 జులైన వ్రాసిన లెటరు వుంది. చవాన్‌గారి జవాబు వుంది. భార్గవాకి వ్రాసిన లెటరు వుంది. హోమ్ మినిస్టరుకు వ్రాసిన రెండవ లెటరు వుంది. టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ మార్పించండి లేకపోతే—the very purpose of appointment of the committee will be defeated అని వ్రాసిన లెటరు వుంది. భార్గవా కమిటీ వారు 28 కోట్లు మిగులు నిధులు అని అన్నారు. దానిని ఎవ్వరూ ఒప్పుకోవడానికి సిద్ధముగాలేరు. ఈ హౌస్‌ని కన్సల్ట్ చేయకుండా ఈ కమిటీలను ఏ విధంగా అప్పాయింట్ చేశారు?

డా॥ టి. వి. యస్. చలపతిరావు:—గవర్నమెంటు ఆఫ్ ఇండియా అంగీకరించి టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఏమైనా మార్చారేమో తెలుసుకొంటారా?

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి:—మార్చలేదనేకదా చెబుతున్నాము. ఈ రిపోర్టు ఎవరిని సంతృప్తి పరచజాలదు. రీజినల్ కమిటీలో చర్చించి యునాని

మన్‌గా 107 కోట్లు అని తీర్మానము చేసినప్పుడు తమరుకూడ వున్నారు. మంత్రులు అందరూ వున్నారు. ఎవ్వరూ వ్యతిరేకించలేదు. 107 కోట్లు మిగులు నిధులు అని యునానిమస్‌గా పంపించిన రిజల్యూషను వున్నది, టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ మార్చి 28 కోట్లకు దించితే కేవలము ప్రజలను మభ్యపెట్టగలమనే విషయము కాదు. This is a very serious issue It has to be gone into very deeply and all of us in the Regional Committee or in Assembly have to put up a very strong fight unitedly to save the surpluses of Telangana region for the betterment of Telangana area.

Sri D. Venkatesam :—Was the Regional Committee not given an apportunity to express thair grievances before the Bhargava Committee.

Sri N. Ramachandra Reddy:—Yes, yes.

Sri D. Venkatesham :—When this opportunity was given to the Regional Committee and when they could make a petition to the Bhargava Committee, the question . . . .

Mr. Deputy Speaker :—So far as I understand, what he has contended is that the Terms of Reference has not been changed.

Sri N. Ramachandra Reddy :—According to the unanimous resolution of the Regional Committee, the Chairman of the Regional Committee.....

Sri D. Venkatesham :—The question is whether the Regional Committee appeared before the Bhargava Committee and made out a case for Rs. 107 crores.

Mr. Deputy Speaker :—The Chairman represented the case. It means, the Regional Committee.

Sri N. Ramachandra Reddy :—He protested that the Terms of Reference should be changed; otherwise, he was not going to take part. But, in the meantime, Mr. L. P. Singh, the Central Home Secretary, assured him that "You present, yourself before the Committee: we will consider dispassionately about the terms of reference." Having given the assurance, nothing was done.

Dr. T. V. S. Chalapathi Rao :—The Regional Committee appeared through the Chairman and made out a case.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ గురించి ప్రశ్నోత్తరాల సమయములో ముఖ్యమంత్రిగారిని అడిగాము. అనౌన్స్ చేయకముందు మీకేమైనా కన్సెంట్ యిచ్చారా? సంప్రతింపులు జరిగినవా అంటే నేను చూస్తాను, ఆలోచన చేస్తాను అని ఆ విధంగా సమాధానము చెప్పారనుకోండి. తెలుసుకొంటాము అన్నారు. సర్వీసెస్‌కి సంబంధించి రీజినల్ కమిటీకి పవర్సు అప్పగిస్తాము అంటే దానిని ప్రతిఘటిస్తాము అని ఎన్. జి. ఓ.ల నాయకుడు రామకృష్ణారెడ్డి పత్రికలలో ఒక స్టేటుమెంటు యిచ్చారు. ముఖ్యమంత్రి రీజినల్ కమిటీ చైర్‌మన్‌తో కన్సల్ట్ చేస్తారని మాత్రమే ప్రధానమంత్రి ప్రకటనలో వున్నది. ప్రాంతీయ సంఘము ఉద్యోగుల రక్షణలు చూడలేదని ఉద్యోగుల నాయకుడు ప్రకటన పత్రికలలో యిచ్చారు. అవసరమైతే ప్రత్యక్షచర్య చేస్తామని చెప్పారు. మొత్తము ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. ఓ.ల విషయము వచ్చినప్పుడు వారి సమస్యలు పరిష్కారము కాలేదు. సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు ఒక నెలలో పరిష్కారము చేస్తాము అంటారు. 6 నెలలు అయినా అతీగతీ

లేకుండా వుంటుంది. మద్యనిషేధమును ఆంధ్ర ప్రాంతంలో తీసివేయడమువల్ల కొంత పెచ్చు ఆదాయము వచ్చినది మంత్రివర్గాన్ని 17 నుంచి 28కి పెంచారు. 28 కాకపోతే ఇంకొక 10 పెరుగుతామని లక్ష్యాన్నగారు అంటున్నారు. అది ఈ సమావేశము అయిన తరువాత తెలుస్తుందనుకోండి. ఈ బడ్జెట్‌లో ఏ వర్గము యొక్క సమస్యలను తీర్చగలిగారు అని అడుగుతున్నాను. విద్యార్థులలో అసంతృప్తి. ఉద్యోగస్థులలో అసంతృప్తి. విలేజ్ ఆఫీసర్సులో అసంతృప్తి. కొఠారి కమిషను రికమెండేషన్సని అమలుచేయలేదని టీచర్సులో అసంతృప్తి పొలిటికల్ రీజన్సతో ట్రాన్స్‌ఫర్స్ అవుతున్నవి. పైరవీ చేసుకొనేవారికే ప్రమోషన్స్. ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో కేసులు ఫైల్ట్ అవ్వటానికి, పైరవీ చేసుకొని ఇంజనీర్సును రక్షణ చేసుకొనడానికి ఓ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటును సృష్టించుకొని ఒక ఇంజనీరును పెట్టుకొని ప్రయత్నము చేసుకొంటున్నారు. హైకోర్టు, సుప్రీమ్‌కోర్టు, అక్కడనుంచి డివిజన్ బెంచి, మరల సుప్రీమ్‌కోర్టు, దానికి ఎంక్వెస్ట్ ఆఫ్ కోర్టు, దాని ఇంప్లిమెంటేషను, దీని ఇంప్లిమెంటేషను ఈ గోలతో చస్తున్నారు. కాని సర్వీసులో సెక్యూరిటీ అనేది వుండాలి. నేను 24 గంటలు పని చేస్తాను. నారు రావలసిన ప్రమోషను నాకు వస్తుంది. అని సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ వుంటే ఎఫిషియెన్సీ రిఫ్లెక్ట్ అవుతుంది. పని చక్కగా చేయగలుగుతాడు. కలము పట్టుకొనేవరికి నాకు ప్రమోషను ఎక్కడ వస్తుంది అనేబాధ వుంటే వారు ఏమిపని చేయగలుగుతారు? 24 గంటలూ ఏ రకమైన పైరవీ చేద్దామా అనే ఆలోచన వుంటుంది. 10 సంవత్సరాల సర్వీసు తరువాత మెంటల్‌ని బట్టి తనకు రావలసిన ప్రమోషను రాకపోతే బాధకలిగి ఏమీ పని చేయలేడు. అతనిలోవున్న ఎఫిషియెన్సీ ఏమైనా రిఫ్లెక్ట్ కాగలుగుతుందా అనేది ఆలోచన చేయండి అని మనవిచేస్తున్నాను. సహకార రంగము తీసుకొన్నప్పుడు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ వున్నవి. సొసైటీలు వున్నవి. స్పిన్నింగ్ మిల్స్ వున్నవి. అవి ఏ విధంగా పని చేస్తున్నవో తిరగవేయండి. దీనికి ఒక కమీషను వేయండి. సహకార రంగము ఉండవలసినదే కాని ప్రతి లెవెల్‌లోను అడ్మినిస్ట్రేటివ్ ఇంటర్‌ఫిరెన్స్ స్వేచ్ఛగా పని చేయనివ్వరు. పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో పని సక్రమముగా జరుగుతున్నదా అంటే ఈ ఏడు 5 కోట్లు నష్టమువస్తే వచ్చేఏడు 20 కోట్లు నష్టము వస్తుంది. ఇలాంటి పరిస్థితులలో పబ్లిక్ అండర్ టేకింగ్స్‌యందు అభిమానము వున్నవారికికూడ వాటిని గూర్చి చెప్పడానికి సాహసము లేకపోతున్నది. మేనేజిరియల్ టేలెంటును ఇంప్రూవ్ చేయాలి. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సుకు ట్రయినింగ్ పెడుతున్న విధంగానే నేషనల్ లీడ్ ఎవరికైతే వుంటుందో అటువంటి కేడర్‌ని సెలక్టుచేసి వారికి ట్రయినింగ్ యిచ్చి బిజినెస్ పాయింటు ఆఫ్ వ్యూ వారికి నేర్పించి ఇది తాతా, బిర్లాలదికాదు, ప్రజాజమునలోని అందరికి సంబంధించిన సంపద అని శ్రద్ధతో పని చేసే ఇంటరెస్ట్ క్రియేట్ చేయడానికి ప్రయత్నంచేస్తే పబ్లిక్ అండర్ టేకింగ్స్ బాగుపడడానికి అవకాశము వుంటుంది. లేకపోతే జరగదు. మేనేజిరియల్ ట్రయినింగ్‌కొరకు ప్రయత్నము ఏమీ జరిగినట్లు కన్పించడములేదు. పబ్లిక్ అండర్ టేకింగ్స్ బాగుపడాలంటే తప్పుచేసిన ఆఫీసర్సును కఠినముగా శిక్షించవలసిన

అవసరము వున్నదని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా ఎందుకు నష్టం వస్తున్నదని ఎంక్వయిరి చేశారా? ఇనెఫిసియెన్సీవుంచే వారికి తగిన ట్రెయినింగ్ బిజినెస్ పాయింటు ఆఫ్ వ్యూలో ఇప్పిస్తే పబ్లిక్ అండర్‌టేకింగ్స్ ముందుకు రావడానికి అవకాశం వుంటుంది. సహకార రంగంలో కాని, పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌కు కాని కాంపిటేషన్ వున్నట్లయితే ప్రైవేటు కంపెనీల కాంపిటేషన్‌కు పబ్లిక్ అండర్‌టేకింగ్స్ తట్టుకోలేక వీటిలో పెచ్చు నష్టం రావడానికి అవకాశం వుంటుంది కనుక ఇవన్నీ ఆలోచించవలసిన అవసరం వున్నది.

ఇక ఎలక్ట్రిసిటి ప్రొడక్షన్ చూస్తే 66 లో 11 కోట్ల 82 లక్షలు ఖర్చు పెడితే దీనిలో 45 కోట్లు చూపించారు. దీనితో ప్రొడక్షన్ ఎలా ముందుకు పోతుంది? స్కేర్సిటీ వచ్చే ప్రమాదం వుంది. రామగుండం వస్తే సరిపుచ్చుకొంటామన్నారు. అది సరిపోదు. ఒక విలేజ్ ఫీజిబుల్ అవునా కాదా అనేది చూడడంలేదు. ఎవరు పైరవి చేస్తున్నారో వారి గ్రామాలను మాత్రం తీసుకొనడం జరుగుతున్నది. దీనిలో కరప్షన్ చాలా ఎక్కువగా వుందని నేను ఇదివరకు ముఖ్యమంత్రిగారికి వ్రాసాను, ఈ గ్రామానికి తీసుకువస్తామని బావికి 100 రూపాయల చొప్పున వసూలు చేసిన సంఘటనలు నేను వ్రాసి వారికి పంపాను. వరంగల్లు జిల్లాలో అలా వసూలు చేయడం జరిగింది. మార్కెటింగ్ కమిటి నామినేషన్స్ వేశారు. హైకోర్టు డెసిషన్‌కు గౌరవం లేకపోతే ఎలా? ఎగ్రికల్చర్ సెక్రటరిగారు నాకు ఒక జవాబు వ్రాశారు. హైకోర్టు డెసిషన్ సక్రమంగా వుంది, నీవు వ్రాసిన దానితో నేను ఎగ్రి అవుతున్నాను అని నాకు సమాధానం వ్రాశారు. కాని హైకోర్టు డెసిషన్‌కు వ్యతిరేకంగా మంత్రిగారు ఆర్డరు వేశారా లేదా అనే విషయాన్ని విజయభాస్కర రెడ్డిగారు నోట్ చేసుకొని సమాధానం చెప్పాలని కోరుతున్నాను. హైకోర్టు డెసిషన్‌ను వైయొలెట్ చేసి ఆర్డర్ వేశారా లేదా అని స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. అజంజాహి మిల్స్ కాని, ఇతర కుంటుబడిన మిల్స్ విషయంలో కాని వాటి పరిస్థితిని అవగాహన చేసుకోండి.

గోదావరి డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్‌లో వున్న విషయం గురించి నేను ప్రశ్న పంపితే స్పీకరుగారు డిస్‌ఎలో చేశారు, బడ్జెటులో రైజ్ చేయవచ్చునని చెబుతూ, గోదావరి వాటర్ డిస్‌ప్యూట్‌కు సంబంధించి మహారాష్ట్ర గవర్నమెంటు తమ ఇంజనీర్లను, లాయర్లను యు. ఎస్. ఎ. కు, కెనడాకు పంపించారు. అక్కడ రివర్ వాటర్ తగాదాలు ఏ విధంగా పరిష్కరింపబడుతున్నాయో అన్ని విషయాలు స్టడీ చేసిరమ్మని వారు పంపారు. మనం మాత్రం చేతులు ముడుచుకొని కూర్చున్నాము. మన దురదృష్టవశాత్తూ మంచి లాయరైన నరసరాజుగారు కూడ చనిపోయారు. మనం కూడా వేరే ఎమినెంట్ లాయర్స్‌ను, ఇంజనీర్స్‌ను విదేశాలకు పంపి స్టడీ చేయించి ట్రిబ్యునల్ ముందు పెడితే కాని మనకు న్యాయం జరగదు. అప్పుడే మన న్యాయమైన హక్కు మనం కాపాడుకోటానికి వీలుంటుంది.

ఇక రోడ్ల విషయం వుంది. జిల్లా పరిషత్తులు, లోకల్ బోర్డ్సు, పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు రోడ్స్ వున్నాయి. వీటన్నింటిని ఒకే పరిధిలోకి తీసుకువస్తేనే కోఆర్డినేషను, కోపరేషను వుండి పని బాగా జరుగుతుంది.

అధ్యక్షా, అన్నిటికంటె ముఖ్యమైన విషయం ఒకటి వుంది. నిన్న మేయర్ గారు తమ హాళ్ళు భుక్తంలో వున్న గన్‌పౌండ్రీ-లో ఫౌండేషన్ స్టోన్ వేయడానికి వెళ్ళి ఫౌండేషన్ స్టోన్ వేశారు. పోలీసువారు గానిని తొలగించి మార్టియర్స్‌ను హీనపరిచి ఇక్కడివారి సెంటిమెంట్స్‌ను పుండు చేయటానికి ప్రయత్నిస్తే ఇది నిప్పులో ఉప్పు వేసినట్లు అవుతుందా, లేక ఈ సమస్యను పరిష్కరించటానికి దోహదం చేస్తుందా అని నిస్పక్షపాతంగా ఆలోచించవలసిన అవసరం వుంది. తెలంగాణా సమస్య ముఖ్యమైన సమస్య. ఏదో ఎయిట్ పాయింట్ ప్రోగ్రాంవల్ల కాని, రీజినల్ కమిటి పవర్స్ ఎన్‌హాన్స్ చేసినందు వల్ల కాని ఈ సమస్య పరిష్కారం కాదు. మనం ప్రజాస్వామ్యంలో వున్నాము. ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై నమ్మకం వున్నప్పుడు, ప్రజా సిద్ధాంతాలను గౌరవిస్తున్నప్పుడు, రాబోయే జనరేషన్‌కు ప్రజాస్వామ్యం ముఖ్యం అని చెప్పేటప్పుడు ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం పరిష్కారం చేస్తేనే న్యాయం చేసినవారు అవుతారు. లేకపోతే తెలంగాణా బర్నింగ్ ప్రాబ్లెమును పరిష్కరించ లేము. పోలీసు రాజ్యంతో కాని, మిలటరితో కాని, ఎమ్. ఎల్. ఏ. లను దబాయించి కాని ఏమీ పరిష్కరించలేరు. ఏదో విధంగా చేసినా అది తాత్కాలికమే అవుతుంది కాని ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదు. డెవలప్ మెంటు యాక్టివిటీస్ విషయంలో ఇక్కడి ప్రజలలో అస్థిమితం, అసంతృప్తి వుంది. వీటిని తొలగించాలి. ఏదో వాచ్‌పాచ్ ఎరేంజ్ మెంట్సుతో భార్గవ కమిటి రిపోర్టు ప్రకారమో, ఇంకా 17 కోట్లు లోన్ ఇస్తామనో చెప్పి పరిష్కారం చేస్తామంటే ప్రయోజనం లేదు. ఏదైనా బజార్లలోనే తీర్మానం కావాలంటే ఇక డెమొక్రసి ఎందుకు? వి. బి. రాజు ఢిల్లీ వెళ్ళి వచ్చారు. తెలంగాణా మాదిరి ఇతర రాష్ట్రాల వారు అడిగితే ఏమిటి అని అక్కడ వీరిని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల వారు వస్తే అడిగితే ఎవరు ఆపగలరు? కనుక ప్రజాభిప్రాయాన్ని మన్నించి, వాస్తవ విషయాలను దృష్టిలో పెట్టుకొని, పరిష్కారం చేస్తేనే దీనిని శాశ్వతంగా పరిష్కరించగలము అని మనవి చేస్తున్నాను. అగ్రికల్చరల్ యూనివర్శిటీలో వైస్ చాన్సలరును పెట్టారు. దానిపైన బోర్డు ఆఫ్ మేనేజిమెంట్. దానిని పెట్టిన రోజునే నేను వ్యతిరేకించాను, ఇది సక్రమంగా ఫంక్షను కాదని. This will be a tussle between the Vice-Chancellor and the Board of Management. The very purpose for which it is appointed is defeated. వైస్ చాన్సలరుకు అటానమీ ఉండాలి. ఒక ప్యూనును అపాయింటు చేయాలంటె లేదు. ఇప్పుడు యూనివర్శిటీలలో సెనేట్సు ఉన్నాయి, సిండికేట్సు ఉన్నాయి. ఆ విధంగా ఇక్కడ కూడ పెట్టాలి. బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ పెడితే కావలసిన డెవలప్ మెంటు జరుగదని తెలుసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నించిందా అని అడుగుతున్నాను. అందుకని దానిని ప్రిస్టేజి ఇస్యూగా తీసుకోకుండా అది అమెండు

చేయాలి. లేకపోతే అమెరికా నుంచి సహాయం పొందుతున్నాం కనుక ఆ పాటరన్ ప్రకారంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీ చేశామంటె ఆ పాటరన్ ప్రకారం చేయలేదనేది ఆలోచించాలి. వాస్తవానికి జరిగేదానికి జరగబోయే దానికి కొద్దిగా సంబంధం అటో ఇటో ఉండాలి. The main purpose is research education and extention. They should be coordinated. ఇది అగ్రికల్చరల్ యూనివర్శిటీ ముఖ్య సిద్ధాంతం. రిసెర్చి ఎడ్యుకేషను వారికిచ్చారు. మిగతావి ఇన్ని సంవత్సరాలయినా అగ్రికల్చరల్ యూనివర్శిటీకి ఎందుకు ట్రాన్సఫరు చేయలేదు? ఫైఫర్ కేషను ఏమిటంటె డిస్ట్రిపన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఒకవయిపు ఎక్స్‌టెన్షనుతో అగ్రికల్చరల్ యూనివర్శిటీ ఒకవయిపు. అలాగే పంచాయితీరాజ్‌లో కూడ వెంగళరావు కమిటి అన్నారు ఇంకేదో కమిటి అన్నారు రిపోర్టు తెప్పిస్తామన్నారు. వెంగళ రావు కమిటి అమలు చేశారా అని అడుగుతున్నాను.

Mr. Deputy Speaker:—The House will now take up discussion on the adjournment motion.

## ADJOURNMENT MOTION

*re* :—Arrest of the Mayor of Hyderabad.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నిన్న 28 వ తేదీన తెలంగాణ స్టేగులులో చనిపోయిన వారి గురించి మెమొరియల్ పెట్టాలని ఇంతకుముందు యీ సభలో వచ్చింది. ప్రభుత్వానికి ఏమి మతిపోయిందోకాని కొంపలు మునిగినట్లు పోలీసులను పెట్టారు. యీ గోన్సు పబ్లిక్ గార్డను అవి మునిసిపాలిటిక్రింద ఉన్నవి. వాటిపయిన ప్రభుత్వానికి అధికారంలేదు. 15 లక్షల ప్రజలకు మేయరు సిటికి మొదటి సిటిజను అయిన మేయరువచ్చి నేను స్థాపిస్తున్నానని ముందుకువస్తే ఆయనను అడ్డగించి కొట్టడానికి ప్రభుత్వానికి ఏమి అధికారం ఉంది? లా అండ్ ఆర్డరు అంటె ఇదేనా? ప్రభుత్వం మేము స్టోను వారిని పెట్టనిస్తామా అనుకున్నది కాని వారు పెట్టారు. మేము స్టోను పెట్టిన తరువాత పోలీసుబలగంచేత తీయించారు. ఇదేనా తెలంగాణ ప్రజలకు చేసిన న్యాయం? చచ్చినవారిపై ఓర్వలేని ప్రభుత్వం ఎవరికి కావాలి? తెలంగాణకు సర్వీసుల విషయంలో విద్యా విషయంలో అన్ని విషయాలలోను అన్యాయం జరిగిందని యాజిటేషనుచేస్తే పోలీసులచేత వారిని చంపించారు. ఆ చచ్చినవారి గురించి జ్ఞాపకంగా ఒక నిశానా ఉండాలని అక్కడ స్థాపించాలని మొదట చెప్పాము. తెలంగాణవారు అంత కొరకాకుండా ఉన్నారా? ఇదే సమస్య ఆంధ్రలో జరిగితే మీరు ఏమి చేశారు. ఒక చిన్న మాట పయిన సంజీవరెడ్డి స్టేట్మెన్టును ముక్క ముక్కలు చేసి పారేశారు. ఆంధ్రలో మేముగాని ఇలాచేస్తే ఏరిపారి చంపేవారు. నిన్నటి రోజున బ్లడ్ షెడ్ జరిగేది. మేము ప్రజలను బ్రతిమాలి శాంతింపచేశాము. యీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటె మీరు శాంతంగా ఉండండి అని వారిని శాంతింప చేశాము. పొట్టి శ్రీరాములుగారు ఆంధ్ర-తెలంగాణ ఒకటి కావాలని ప్రాణాలు విడిచారు. ఆయన ప్రాణాలు విడిచారు కాబట్టి ఆంధ్ర-తెలంగాణ ఒకటయింది. ఆంధ్రులగురించి ఎత్తవద్దని 18 సంవత్సరములనుండి నోరుమూసుకుంటె యీనాడు ప్రభుత్వమే తెవదీశింది.

రేపు సికింద్రాబాదులో ఒక పునాదిరాయి పెట్టబోతున్నారు. నిన్న చేసినట్లు రేపుకూడ చేయడానికి వీలులేదు. యీ అసంబ్లీ హాలుకూడ మునిసిపాలిటీదే. ఇక్కడనుంచి లేవదీస్తే మీరు లేచిపోవాలి. ఇవాళ ఎంతోమంది కమ్యూనిస్టుల స్టెట్యూస్ ఉన్నాయి. అని కట్టవద్దన్నారా? నక్సలైట్స్ వారివికూడ స్టెట్యూస్ ఉన్నాయి. వాటికి ఆబ్జక్షను లేదు కాని తెలంగాణావారు స్ట్రగులులో చనిపోయినవారికి మెమొరియలు ఉండవద్దు అనడానికి మీరు అధికారం లేదు, రేపు మీరు బోర్యం చేసుకోవద్దు. యీ పోలీసులు పిచ్చిగుర్కలులాగ పని చేస్తున్నారు, పోలీసులచేత కొట్టిస్తే ఇంకా లెన్షను పెరిగిపోయి అజిటేషను మూను నెలకంటె ఎక్కువగా ఉంటుంది. కనుక దీనికి తావు ఈయవద్దు. మెమొరియల్సు పెట్టకొంటె మీ ముల్లె ఏమి పోయింది? మా సిటీలో మేము మెమొరియల్సు పెట్టుకుంటె ఆబ్జక్టుచేస్తే ఎలాగ? ఆంధ్రలో మమ్ములను పెట్ట నిస్తారా? రేపటిరోజున ఏమయినా గడబిడ జరిగితే పెద్ద యాజిటేషను వస్తుందని దానికి బాధ్యత ప్రభుత్వానిదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) జి. లచ్చన్న :—నాది ఒక చిన్న మనవి. లా అండ్ ఆర్డరుకు సంబంధించి ఒక మినిష్టరుగారు ఉన్నారు. వారు వివరాలు చెప్పవచ్చు. ఈ కార్పొరేషన్‌వారు చేసిన తీర్మానాన్ని గవర్నమెంటువారు సస్పెండు చేస్తూ నోటీసు ఇచ్చారా లేకపోతె షో కాజ్ నోటీసుద్వారా ఎందుకు సస్పెండ్ చేయకూడదని? ఏ విధంగా వ్యవహారము జరిగిందో కార్పొరేషనుకు గవర్నమెంటుకు ఆ సమాచారము సభ్యులకు ఇప్పిస్తే దానిమీద మాత్రము చర్చ సౌమ్యంగా ఉంటుందని నా మనవి.

మిస్టర్ స్పీకర్ :—హోంమినిష్టరుగారు ఇవ్వగలుగుతారు ఆ ఇన్‌ఫర్మేషన్.

(శ్రీ) జె. వెంగళరావు :—షో కాజు నోటీసు ఇచ్చారు. సస్పెండ్ కూడా చేశారు.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :—ఇదివరకు ఒక్కసారి ఇక్కడ షో కాజు నోటిసే ఇచ్చారు, సస్పెండ్ చేయలేదని చెప్పినారు. ఇప్పుడు వీరు ఈ విధంగా చెప్పుతున్నారు.

(శ్రీ) వి. బి రాజు :—ఇప్పుడు వట్టి షో కాజు నోటీసు ఇచ్చారు.

(శ్రీ) జె. వెంగళరావు :—సస్పెండ్ కూడా చేశారు.

Sri V. B. Raju :—It is a Government order of suspension.

(శ్రీ) జి. లచ్చన్న :—షో కాజు నోటీసు ఇచ్చినది నిజమైతే, సస్పెండ్ ఎప్పుడు చేశారు? దానికి జవాబు వచ్చిన తరువాత సస్పెన్షన్ ఆర్డర్ పాస్ చేశారా లేక జవాబు రాకముందే సస్పెన్షన్ ఆర్డరు పాస్ చేశారా?

(శ్రీ) జె. వెంగళరావు :—ఆ కన్సర్నెడ్ మినిష్టరు లేదు. ఉన్నమాట చెప్పుతున్నాను. షో కాజు నోటీసు ఇచ్చినారు, అంతవరకుకూడా యాక్షన్ తీసుకోవద్దని ప్రొహిబిట్ చేసినారు. షోకాజు నోటీసుకు జవాబు రాకముందు, యాక్షన్ తీసుకోవద్దు అని చెప్పే అధికారము గవర్నమెంటుకు ఉన్నది.

(శ్రీ) కె. లక్ష్మీనరసింహారావు :—స్పీకరుగారు అడ్‌జర్న్‌మెంటు మోషన్ ఆలోచన చేసినారు. దానిమీద డిస్కషన్ జరుగుతున్నది. అటువంటప్పుడు దానికి సంబంధించిన మునిసిపాలిటీస్ మినిస్టరు సభలో లేడు అంచె దీనిమీద డిస్కషన్ ఏ విధంగా చేయగలుగుతాము. దీనికి రిప్లై ఏ విధంగా ఇవ్వగలుగుతారు? అసలు కన్సర్న్‌డ్ మినిస్టరు లేనప్పుడు మనము డిస్కస్ చేయడానికి అధికారము ఉన్నదా అని.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—హౌసులో ఇచ్చింది గనుక డిస్కస్ చేయడానికి వీలున్నది.

(శ్రీ) జె. వెంగళరావు :—ఇప్పుడు మేయర్‌ను అరెస్ట్ చేయడానికి వచ్చినటువంటి అడ్‌జర్న్‌మెంటు మోషన్ ఇది.

మిస్టర్ స్పీకర్ :—దీనిని హౌసు కన్సిడరేషన్‌లోకి తీసుకోవచ్చు హోం మినిస్టరు రిప్లయి ఇస్తారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అయిదు గంటలప్పుడు 7 టు 9 టైము ఇస్తామని చెప్పినారు. అటువంటప్పుడు కన్‌సర్న్‌డ్ మినిస్టరు ఉండాలి. మెంబర్సు ఏమైనా అడిగితే వారు జవాబు చెప్పాలి. ఇంతకుముందు హోం మినిస్టరు సరేనని అన్నారు, ఆ తరువాత ఇది నా సబ్జక్ట్ కాదు. నేను చెప్పను అని అన్నారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—ఇప్పుడు హోం మినిస్టరు ఏమి చెప్పారంచె, ఆ మినిస్టరుగారు లేరు. నాకు తెలియదు అని. అయితే ఇది జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఆఫ్ ది కౌన్సిల్ కదా....

మిస్టర్ స్పీకర్ :—వివరాలు ఉన్నంతవరకు చెప్పుతారు. ఇప్పుడు లచ్చన్నగారి క్లారిఫికేషన్‌కు వారు చెప్పారు.

Dr. T. V. S. Chalapathi Rao:— The genesis of the whole trouble is the interference of the Government with the resolution passed by the Corporation. Therefore the House must be appraised as to what is the nature of the resolution adopted by the Corporation. Does it attract the particular section of the Corporation Act to issue a show-cause notice. Was it issued? All that material must be available if we want to make out a case against the Government. The principle of joint responsibility is also there because it is arising as a result of the statement made by the Hon'ble Home Minister just now on the floor of the House.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—లచ్చన్నగారు అడిగినదానికి వారు జవాబు చెప్పుతారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—అయితే చెప్పమనండి, ఏ తారీఖున కార్పొరేషన్‌వారు తీర్మానము చేశారు, ఏ రోజున షో కాజ్ నోటీసు ఇచ్చారు. ఎప్పుడు రిప్లయి దానికి వచ్చింది, ఎప్పుడు సస్పెండు చేశారు అని. Without all this material information being furnished to the House, how do you expect this House to do justice on this most important adjournment motion.

Mr. Deputy Speaker:—Probably when the adjournment was allowed, these clarifications were not sought. In view of the importance of what has happened yesterday and to-day the adjournment motion was sought and it was allowed. Now at this stage, I do not know whether the Minister has that data and the content of the resolution. The members who will participate in the discussion will enlighten you on that. If it is with them they can do it.

Dr. T. V. S. Chalapathi Rao :—Should not the Government imagine that all these questions would be raised and that they must be ready with all the material information.

Sri V. B. Raju ;—During the course of the debate many things will come. I may submit the hon. Members will place whatever information is available with them before the House eventhough the Government may refuse to do so. It is not a secret matter.

(శ్రీ జి. అచ్చన్న :—రాజుగారు చెప్పింది సరిగా ఉంటుంది గాని, మాకు ప్రత్యక్షంగా సరియైన భోగట్టా లేకపోతే కష్టము. అన్నిటికి ఇన్ఫర్మేషన్ అండ్ బిట్స్ అని చెప్పి, ఇలా ఉంటే అది తప్పు, అలా ఉంటే ఇది తప్పు అని చెప్పాలంటే కష్టము. అందువల్ల ఒక స్పష్టమైన ఇన్ఫర్మేషన్ ఉంటే, మా అభిప్రాయాలు చెప్పడానికి అవకాశము ఉంటుంది గదా అని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—ఇప్పుడు ఇన్ఫర్మేషన్ ఎంతవరకు ఉన్నదో అంతవరకు అందజేస్తారు.

(శ్రీ జి. రాజారాం (నుస్తులాపూర్) :—ప్రభుత్వమువద్ద ఇన్ఫర్మేషన్ లేదని చెప్పడం చాలా అసంగతము. లేకపోతే వాయిదా వేయండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—లేదండి. లీవ్ ఆఫ్ ది హౌస్ కోరినారు, ఇవ్వబడింది.

(శ్రీ జి. రాజారాం :—మరి వారిని డైరెక్ట్ చేయండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—ఎట్లా పీలవుతుంది.

Sri G. Raja Ram :—You direct the Government to be ready with it.

(శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—రెండు గంటలపేపు ఏమిచేశారని.

Mr. Deputy Speaker:—If the House wants to discuss after the information is furnished, I have no objection.

(శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—రెండు గంటలు కైము ఉన్నది కదండి. రెండు గంటలు తరువాతకూడా కన్సర్న్డ్ మినిస్టర్ ఇప్పుడు లేకపోతే ఎట్లా ?

Mr. Deputy Speaker :—If the House wants that they should get all this information and then discuss, I have no objection.

(శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—అటువంటప్పుడు, కన్సర్న్డ్ మినిస్టర్ లేడంటే ఏమి చెప్పాలి ? Every thing we want here.

Mr. Deputy Speaker :—Then do the members like to discuss today or tomorrow ?

Sri V. B. Raju :—It is already decided. Let the debate be allowed.

(Mr. Speaker in the Chair)

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय। यह जो शो काज़ नोटिस है सरकार के पास कई मोटर है किसी को भेजकर मंगा सकते हैं। लेकिन सरकार हिमालय की शांति की तरह है तो काम कैसे चलेगा। मैं आपके द्वारा लच्चन्ना साहब और चलपति राव साहब से कहना चाहता हूं कि

Health Housing & Municipal Administration Dept. Memorandum No. 31/K-1-70-MA. D/ 2-2-1970.

उस में सबजेक्ट है :—

Sub:-Suspension of Resolution No. 17 dated 17-1-70 passed at the special general body meeting of the Municipal Corporation of Hyderabad-show-cause notice issued—

यह शो काज नोटिस जो इश्यू हुआ है वह बहुत महत्व पूर्ण है।

इस में जो रेफरेंस दिये गये हैं :—

Reference:-(1) Resolution No. 17 d/17-1-70 of the Hyderabad Municipal Corporation; (2) Confidential communication of the communication of the Commissioner, Hyderabad Municipal Corporation d/21-3-70 (3) Letter of the Chairman, Standing Committee, Municipal Corporation Hyderabad, dated 24-1-70 addressed to the Minister for Municipal Administration; (4) Letter of Leader of Congress Municipal Party Hyderabad dated 24-1-70 addressed to the Minister for Municipal Administration; (5) Objections from the Public dated 24-1-70 addressed to the Minister, Municipal Administration; (6, Confidential D. O. letter from Inspector General of Police d/ 27-1-70 addressed to the Deputy Secretary, Health, Housing and Municipal Administration with enclosure from Commissioner of Police 2/CR/P/70 d/ 27-1-70.

पहले मैं पूरा मेमोरेंडम पढ देना चाहता हूं ताकि मंत्री साहब भी समझ जायें :—

Mr. Speaker :— I will point out only one thing. This is a very important matter on which number of members would like to speak. I have no powers under the rules-beyond two hours if the discussion goes on, straightway. I have to close the discussion. There is no question of adjourning discussion on an adjournment motion. The rule is very clear and if you want to speak of other things, it is left to you.

श्री बदरी विशाल पित्ती :—जब आप कुरसी पर नहीं थे यह सवाल आया था।

Mr. Speaker :—Let me point out. The rule is very clear because it says: "provided that if the debate is not concluded within two hours from the time at which it was commenced, it shall automatically terminate and thereafter no question shall be put." It is

left to you. I am only pointing out for the information of the members. It is left to you. There is no question of adjourning a discussion on an adjournment motion under any circumstances. It is left to you.

श्री बदरी विशाल पित्ती :—रेजोल्युशन यह है :

"Whereas the Municipal Corporation, Hyderabad at its special general body meeting held on the 17th January, 1970 resolved by its resolution No. 17 to erect two memorials for the martyrs who laid down their lives for the achievement of separate Telangana State during recent agitation, one at the Municipal Gun Park opposite to the Assembly Buildings, Hyderabad, another at Clock Tower Park, Secunderabad and sanction a sum of Rs. 25,000 for each memorial from the budget head "purchase and installation of statues of national leaders" and directed the Commissioner to start work emergently under the relevant sanction of the Hyderabad Municipal Corporation Act, 1955; whereas the lands covered by the parks known as Municipal Gun Parks known as Municipal Gun Park in Hyderabad and Clock Tower Park in Secunderabad, are not the property of the Municipal Corporation of Hyderabad but are the property of the Government of Andhra Pradesh and there is nothing to indicate that the land in the said two parks was at any time transferred for any other purpose except for the purposes of Hyderabad Municipal Corporation Act.

इस संबन्ध में मैं मुनिस्पिल कारपोरेशन हैदराबाद के बजेट ६७-६८ के अपेनडिक्स 'जी' को आप के सामने रखता हूं

List of play-grounds, parks, traffic islands of Municipal Corporation, Hyderabad for the year 1967 68.

इस में कहा गया है सिकन्दराबाद में जो मुनिस्पल पार्क है वह सरोजनी देवी रोड क्लाक टावर, नंबर आफ गारडंस १, नंबर आफ पार्क १ इस के बाद पृष्ठ १९३ अपेंडिक्स 'ई' म बिलडिंग्स के एटम ५१ में क्लाक टावर गारडन एंड फनसिंग। यह कारपोरेशन का बजेट है। सरकार को डिसप्युट करने या गलत बात कहने से पहले इसकी जांच करलेना चाहिए। जहां तक मिलकियत का सवाल है यह साबित हो जाता है कि यह मुनिस्पल कारपोरेशन की मिलकियत है। इसमें है कि—

".....Wheotreas the memorials to be erected in commemoration of certain citizens of the State are not statues of national leaders falling within the heading "Purchase and Installation of statues of National Leaders"; as memorials are not statues and the citizens in whose commemoration the memorials are to be erected are not national leaders.....Therefore the sanction of Rs. 50,000 for the two memorials is not permissible under the Municipal Corporation Budget Head "Purchase and Installation of Statues of National Leaders".....and whereas the erection of the two memorials in the parks and the expenditure contemplated therefor would be in contravention and in excess of the powers under the Corporation Act; and the erection of the two memorials in the two parks, Hyderabad and Secunderabad is likely to lead to breach of peace, now, therefore in exercise of the powers conferred by the provisions of the Act, the Government of Andhra Pradesh propose to suspend the execution of

the resolution No. 17 dated 17-1-70 passed at the special general body meeting of Hyderabad Municipal Corporation on the grounds aforesaid jointly as well as severally.....Under the proviso to the said clause, the Government give notice to the Municipal Corporation of Hyderabad to show cause within 30 days.....

इस में कई झूटी बातें कही गई हैं। इस में कहते हैं।

"..to show cause within 30 days from the date of receipt of this communication as to why the execution of the said resolution should not be suspended. Any explanation or objection of the Corporation to the above proposal should be sent within 30 days to the Special Secretary to the Government, H. H. & M. A. Department, Hyderabad. If no explanation or objection is received by Government within the period specified above, it will be presumed that the Corporation has no explanation or objection to offer against the proposal and further action will be taken under the provisions of the said Act. Under clause (a) of sub-section (2) of Sec. 679 of the Municipal Corporation Act, 1955, the Government hereby prevent the erection of such memorials by the Municipal Corporation of Hyderabad or by the Commissioner or any of its other officers or contractors pending further action on the suspension of the said resolution.."

इस में दूसरी बात यह कहते हैं ३० दिन के अन्दर शो काज नोटिस का उत्तर दें तीसरी जगह यह कहते हैं कि उस रेजोल्युशन को ससपेंड किया गया है जिस तेज रफतार के साथ यह सब घटनाअें हुअी हैं १७ जनवरी को यह नोटिस दिया गया। २० तारीख को म्युनिस्पल कारपोरेशन की जनरल बाडी समारक खडा करने का फैसला करती है २ तारीख को सरकार की तरफ से आरडर निकल जाता है २ तारीख वेसे ३० दिन भी नहीं हुअे कारपोरेशन से जवाब भी नहीं आया। यह सरकारी की नियत का पता चलता है। इस में कई गलत बातें कही गई है। कहीं शो काज कहा जाता है कहीं ससपेंड करने के लिए कहा जाता है। बहुत सी गलत बातें कही गई हैं। सवाल यह है कि यह जमीन है किस की। मैने सुबुत दिया, कारपोरेशन का बजेट बतलाया कि यह कारपोरेशन की जमीन है। जहां तक गन पार्क हैदराबाद का सवाल है १९६३में सरकार ने कारपोरेशन को लिखा था। १९६४ में कारपोरेशन ने इस में बिजली और फव्वारे लगाने १२०००० रुपये खर्च किए। उस समय के सरकार के मुनिस्पल मंत्री श्री अलापती व्यंकट रामैया साहब ने इस का उद्घाटन किया था। जो बजेट स्टीमेट और मवाद मैं ने पेश किया है उस से साबित हो जाता है कि यह पार्क कारपोरेशन की मिलकियत है।

कल जो घटना हुअी, मैयर जो शहर का पहला नागरिक है सरकार ने उनके साथ दुर्व्योहार किया। मुनिस्पल कारपोरेशन ने एक तीरमानम् पास किया। उसके अनुसार मुनिस्पल कारपोरेशन के मैयर उस का शीलान्यास करने के लिए गन पार्क आए। इस बीच में पोलिस का दखल आजाता है। पोलिस ने मुनिस्पल कारपोरेशन की प्रापरटी का नाजायज, गैरकानूनी अनैतिक कबजा कर लिया। मुनिस्पल कारपोरेशन चुनी हुअी संस्था है जिसके वोटर्स की लिस्त होती है। यह उस की मिलकियत है। यह अैसा ही है कि चोर किसी घर में घुस कर आजाए और घर के मालिक से कहे कि यह तुमहारी मिलकियत नहीं

मेरी मिलकियत है इस तरह सरकार का रवैया रहा । मैं जानना चाहता हूं कि सरकार ने किस कानून और नियम के आधार पर हैदराबाद का गन पार्क और सिकन्दराबाद का ब्लाक टावर गारडन पर कबजा किया।

अब सवाल यह उठता है कि २ तारीख के बाद ३० दिन भी पूरे नही हुए २३ तारीख का जब मैयर मुनिस्पल कारपोरेशन के फैसले के अनुसार वहां आते है तो ऐसा मालूम होता है कि पोलिस का राज है। अफसोस की बात है कि यह घटनाऐं गैरजमहूरी ही नही अमानवीय भी है। जिस जगह किसी आदमी को अपने मृतकों को श्रद्धा देने की इजाजत नही मिलती वह एक राज रहन के लायक नहीं रहता। निजाम राज भी जो निरंकुश राज कहा जाता है उस समय भी किसी भी धर्म के मानने वालों को अपने मृतकों का सम्मान-पूर्वक दाहसंस्कार करने और उनके समारक बनाने का पूरा अधिकार था। और जैसा कि राजू साहब ने कहा मदिर मस्जिद बनाने का जिस जगह अधिकार है और जहां अपने मृतकों का समारक नही बनाया जा सकता वह सूबा अपनी एकता बरकरार रखने के लायक नही। सरकार न झूट के आधार पर कदम उठाया है। जो अप्रजातांत्रिक है और सरकार ने अमानवीय काम भी किए है। हैदराबाद के पहले नागरिक मैयर के साथ लज्जापूर्वक व्योहार किया जाता है, उनकी खीचातानी हुअी और उनको घसीटा गया। इस सदन के सदस्य मानिकराव साहब को पोलिस वाले, और डी. सी. पी. ने मारने की धमकी दी अगर यही प्रजातंत्र है तो इसके खतरनाक नतीजे निकलेंगे। यह मानवीय प्रश्न सदन में उठा है। अगर इस पर पारटी की दृष्टि से विचार किया जाता है तो मै यह कहूंगा कि किसी भी सभ्य देश में अपने मरे हुअे लोगों का समारक बनाने से रोका जाय तो उस का विरोध करना आवश्यक हो जाता है। कल पोलिस का जो रवैया रहा उस के बारे में मंत्री अपने अफसरों की दी हुअी रिपोर्ट सुनाने की बजाय सोच समझकर जवाब दें। इस में ब्रीच आफ पीस का कारण बतलाया गया है। लेकिन सरकार ही न ब्रीच आफ पीस का न्योता दिया। जनता को प्रोवोक किया और खिलाफवरजी करने पर मजबूर किया। अब तो सरकार के पास पी. डी. एक्ट का हथयार आगया है और वह इस को इस्तेमाल करने के लिए अवसर ढूंढना चाहती है इसी लिए जनता को उकसा रही है।

जहां तक कल का कार्यक्रम है हो सकता है कि जे. व्यंगलराव साहब गोली लाठी इस्तेमाल करें लेकिन यह उनको शोभा देने वाली चीज नही है। सरकार को इसपर गंभीरतापूर्वक सोचना चाहिये। इस तरह के कामों से यह राज चलने वाला नहीं है। रावण का राज नहीं चला, दुर्योधन का राज नहीं चला, उसी तरह जे. व्यंगलराव का राज नहीं चलेगा ब्रह्मानन्द रेड्डी का राज नही चलेगा।

(Mr. Speake in the Chair)

Sri S. Jaipal Reddy :— Mr. Speaker, Sir, from the situation of yesterday, two fundamental questions arise. One is whether the resolution passed by the Corporation can be stayed and stopped by the Government. Second, after the Government has stayed the resolution of the Corporation, how the First Citizen of the City-the so-called First Citizen of the City.... .. ,

Sri N. Ramachandra Reddy :— We have to take serious objection for the word "socalled".

Mr. Speaker :— An elected person cannot be called "socalled".

Dr. T. V. S. Chalapathi Rao :— He has to withdraw. Can we call an elected per on in that manner. Can we say "socalled" Chief Minister. Similarly in the case of the Worshipful Mayor also.

Mr. Speaker :— Mr. Jaipal Reddy, the Mayor is called the First Citizen of the City, not socalled, but he is called so by the public and everybody.

Sri N. Ramachandra Reddy :— We don't want to hear your interpretation and clarification. Let him withdraw.

(Interruptions)

Sri S. Jaipal Reddy :— They are not allowing me to say what I want to.

Sri N. Ramachandra Reddy :— We will not allow him unless he withdraws.

Sri S. Jaipal Reddy :— I never meant any disrespect to the position of the Mayor.

Sri N. Ramachandra Reddy :— He has to give interpretation for "socalled"

Sri S. Jaipal Reddy :— He is stopping my interpretation.

Sri N. Ramachandra Reddy :— If that is his view, certainly we will stop.

Sri S. Jaipal Reddy :— I do not mean any disrespect to the position of Mayor.

Sri N. Ramachandra Reddy :— Either he will have to withdraw or make an explanation; there is no question of meaning or not meaning.

Sri S. Jaipal Reddy :— If it has wounded the feelings of hon. Members I do not mind withdrawing it. I did not mean any disrespect, to the position of Mayor.

Sri G. Rajaram :— Withdrawal cannot be conditional.

(Interruptions).

Sri S. Jaipal Reddy :— Mr. Speaker, I withdraw that word.

Mr. Speaker :— Are they satisfied now?

Sri N. Ramachandra Reddy :— Yes.

Sri S. Jaipal Reddy :— The second question is whether the Mayor after the Government has stayed a particular reccommendation or resolution of the Corporation can defy the prohibitory order and commit an offence himself So far as the first question is concerned, nobody can and need object to the erection of memorial to the martyrs or those who lost lives in Telangana agitation.

But the Government has a duty to see that these Memorials are erected at certain places and if difference of opinion arose between the Government and Corporation, it was open for the Corporation to conduct negotiations and the question need not be precipitated in the

manner it was done yesterday. From the speeches of my friends, the Hon'ble Members of the House, I construe the Government in principle was not as such opposed to the erection of Memorials but at a certain place. But this could be discussed and negotiated and decided upon between the Corporation and the Government. That has not been done. There is a clear political reason why this has not been done. The Telangana agitation was there. Some people who have developed vested interest in such agitation were looking for some pretext which would spark off some movement again and such people decided upon this particular *modus operandi* to give new leases of life to the agitation what had definitely subsided. These people were not merly interested on the agitation but otherwise also interested in committing maximum possible violence, because they thought that their agitation would not sustain itself without violence. Therefore, they have decided to defy the prohibitary orders and then go in a very ceremonious manner which was not befetting for a person like a Mayor, the first Citizen of the Twin Cities and try to arouse the feelings of the people. But the people who were planning systematic violence were not really happy yesterday because that some firing did not take place so that the agitation would have further provoked or again today to say that the Government was guilty of having committed violence against the people, etc. I would like to bring to your kind notice that these people who have developed a vested interest in violence will not let go any opportunity for sparking off the agitation. Separatist leaders were saying that they will start another phase, the final phase of the agitation. They are now condemning the Government for having taken precautionary measures to prevent violence and see that the order of the Government would be honoured. Mr. Speaker, Sir, that no Government in the World could tolerate certain people from violating its own order for its moral or legal existence. The Government has passed an order. The righteousness or otherwise of the order, it is altogether anarchy to violate it physically and thus arouse the feelings and thereby provide room for mass violence. Who were in fact responsible for police lathicharge and Tear-gass and for things like that ? It is these people who wanted to create some situation wherein mass violence would arouse. Yesterday, it was these peopole who in their blind fury; in their bitterness in their total frustration wanted to catch up any straw and it was one such straw yesterday. Therefore, I feel that the Government was not at all in the wrong yesterday for the steps it has taken to meet the challenge to the law and order situation yesterday. If the Government did not take up any steps, the Government, I may submit, Sir, had no right to survive, legally. or morally. Thank you, Sir.

శ్రీ వి. వి. రాజు :—అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు చేసిన ఉపన్యాసం ఏదయితే వున్నదో అటువైపు నుంచి దానిని చూస్తే, యీ సమస్యను ఏ విధంగానైనా పరిష్కరించే మార్గం వెతుకుదాం, కార్పొరేషన్‌ను గౌరవిద్దాం, యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిద్దాం అనేదేమీ కనబడడంలేదు. నాకు జ్ఞాపకం వస్తున్నది, అప్పుడప్పుడు, చరిత్ర, 'హిస్టరీ రిపీట్స్ ఇట్ సెల్ఫ్' అంటారు. అది నిజంలాగా కనబడుతున్నది. అసలు యీ ఉద్యమాన్ని మరచిపోయాశేమో విద్యార్థులు అని విద్యా మంత్రిగారు, జూన్ మూడు, నాలుగు తేదీలలో ఎగ్జామినేషన్స్ పెట్టారు. యాకువల్‌గా వారు ప్రొవోక్ చేయబడ్డారు,

దీనివల్ల. ఆరోజున విజయవాడలో పట్టినగతే మనకు యిక్కడ పట్టింది. ఇప్పుడు మళ్ళీ మరచిపోయారేమోనని మునిసిపల్ కార్పొరేషన్ మెమోరియల్ పెట్టబోతుంటే, దీనికి అడ్డం వచ్చారు. నాకు ఆశ్చర్యం కలుగుతున్నది. అసలు ఎవరు ఎటువంటి సలహా యిచ్చారు వారికి? ఏమైనాసరే స్టేట్‌ను పగలగొట్టి అంతఃకలహాలు లేవగొట్టటానికి దారితీసే యీ సలహా ఎవరిచ్చారు వారికి? అధ్యక్షస్థానంలో కూర్చున్న మీరుగూడా స్టేట్‌లో భాగం కాబట్టి, మీరుకూడా యీ విషయాన్నిగూర్చి ఆలోచించవలసివుంటుందని మనవిజేస్తున్నాను. పోతే, నేను ఒక మాట మీకు మనవిజేస్తాను. రెండు నగరాలకు సంబంధించిన పెద్ద కార్పొరేషన్ యిది. వారు రిజల్యూషన్ పాస్ చేస్తే, దీనికి ఎంత మంది అనుకూలంగా వోట్ చేశారు, ఎగెనెస్ట్‌గా ఎంత మంది వోట్ చేశారు అని గవర్నమెంటు వారికి వ్రాసింది. ఎంత తొందరగా యీ విషయమై ప్రభుత్వం యాక్ట్ చేసిందో చెప్పలేము. పదిహేనో శాఖీయ నిర్ణయం రాగానే, పది రోజుల్లో ప్రభుత్వం ధనాధన్ చేసిపారేసింది. ఉత్తరం వ్రాసింది గవర్నమెంటు ఎంత మంది అనుకూలం, ఎంత మంది ప్రతికూలం అని. దానికి కమిషన్‌గారు జవాబు చెప్పారు. "The question of voting of the resulution does not arise as it was passed unanimously" యునానిమస్‌గా పాస్ చేసిన రిజల్యూషన్‌ను తృణీకరిస్తే, మనం చేసినదానికి గవర్నమెంట్ ఆఫ్ యిండియా ఎట్లా గౌరవమిస్తుంది? మనం డెమొక్రసీలో వున్నామా, ఇంకా నిజాం కాలపు ఆటోక్రసీలో వున్నామా? మేయరుగారు యిక్కడనే వున్నారుగదా, వారిని పిలిపించి మాట్లాడ వచ్చునుగదా. ఆయన ఎంతో దూరంలో లేరే. ఇంతకష్ట కట్టడమా? వారు చేసిన పాపమేమిటి? చచ్చిపోయిన వారికి మెమొరియల్. పేరు పెట్టలేదుగదా. నేను చెబుతూవుండేవాడిని– బ్రతికి వుంటే స్టాచ్యు వేయవద్దు అని. చనిపోతే విరోధి అయినా, వారి యింటికి వెళ్ళి కుటుంబానికి సానుభూతి తెలుపుతామే. అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం. ఒక్క చావుకుకూడా మనం జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టలేదు. ఒక్క ఫైరింగుకు కూడా మనం జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టలేదు. ఇదే బ్రిటిష్ వారి జమానాలో అయితే జుడిషియల్ ఎంక్వయిరీ జరగాలని గోలపెట్టేవాళ్లం మనమంతా. ఇది ఎటువైపు వెడుతున్నది? వెల్‌ఫేర్ స్టేటా? పోలీస్ స్టేట్‌కు పోతున్నదా? అసలు ఈ భూమి ఎవరిది? ఆలపాటి వెంకట్రామయ్యగారు 1968 లో వాండోవర్ చేశారు. 1974 లో ఓపెన్ చేశారు. వారు యిప్పటి వరకూ దానిమీద 1,28,172 రూపాయలు ఖర్చు చేశారు. వారే మెయింటైన్ చేస్తున్నారు. కాని వారు అక్కడ పాయిఖానాలు కట్టలేదు, దానిని పాడు చేయలేదు, అందులో ఫౌంటేన్స్ పెట్టారు. అది అసెంబ్లీ ముందరవుంది. మనమంతా సౌఖ్యంగా వుండాలని పెట్టారు. దానిలో మెమోరియల్ కడతామంటే కోపం ఎందుకు? కోపంవస్తే రామచంద్రారెడ్డిగారిమీద, వి. వి. రాజుగారిమీద అపోజిషను లీడర్‌మీద వుండాలి వుంటే. అసలు అదికూడా అనవసరం అసలు మనిషికి పెద్ద విరోధి ఎవరు అంటే కోపమే. కోపం వచ్చినప్పుడు 50 పౌనుల బరువు పోతుంది మనిషికి, ఫిజికల్‌గానేకాదు, మెంటల్‌గాకూడా పోతుంది. అసలు కోపం ఎందుకు, సులభంగా పోయేదానికి ఈ విధంగా చేయడం

ఎందుకు? నోటీసు యిచ్చారు. ఇది ఇ[illegible] నోటీసా? ఎవరు డ్రాఫ్ట్ చేశారు? మెమోరియల్ కట్టితే బ్రీచ్ ఆఫ్ పీస్ అవుతుందా? If we erect the Memorials, will it come to breach of Peace? Is it the functioning of the Democracy in this country and in this State? ఏమైనా గాని, యీ డెమొక్రసికోసం ఎంతైనా త్యాగం చేయడానికి తయారుగా వున్నాము. ప్రజలలోవున్న అసంతృప్తిని మనం ప్రతిబింబించకపోబట్టే ఈ గతి పట్టింది. పొలిటీషియనుకు ఈ నాడు బజారులోవున్న విలువ ఏమిటి? బజారులో పొలిటికల్ పార్టీలు అంటే ఏసుకుంటున్నారో చూడండి. ఇప్పుడు కొత్త జనరేషను వచ్చింది. వారికి మనకూ సంబంధం పోయింది. మనలను గురించి వారికి చెడ్డ భావం వుంది. ఇటువంటి సమయంలో ఎవరైనా ఏమి సలహా ఇవ్వగలిగిన పని. అపోజిషను ధర్మం ప్రజలలోవున్న అసంతృప్తిని ప్రతిబింబించడమే. నేనుకూడా పోరపాటు చేశానని అందరిమందూ ఒప్పుకుంటున్నాను, నేనుకూడా అపోజిషన్‌ను పీకెన్ చేశాను తెలియక. డెమొక్రసీలో అనుభవం లేక పీకెన్ చేశాను. గవర్నమెంటు స్టేబుల్‌గా, శక్తివంతంగా వుండాలంటే....it becomes a steam roller policy. నే నిప్పుడు గుర్తిస్తున్నాను. ఏ వ్యక్తిగాని, ఏ వర్గంగాని తన శక్తిని మించి బలపడకూడదు దేశంలో. దానివల్ల దేశంలో ప్రమాదంవున్నది. ఇది అనుభవంవల్ల గుర్తిస్తున్నాము. కాబట్టి యిరుముందు పోనివ్వము. దన్ ఫార్ అండ్ నో ఫర్దర్. ఆంధ్ర ప్రదేశ్‌కు నష్టం జరిగింది. కాని డెమొక్రసీకి నష్టం కాకూడదు యిక్కడ. ఆ వార్కును వాడు మెయింటెయిన్ చేస్తున్నారు. ఇప్పుడు మనం కూర్చున్న భవనం 1952 లో అసెంబ్లీ ఏర్పడ్డప్పుడు కార్పొరేషను వారి కాళ్ళు పట్టుకొని వారినుంచి తీసుకున్నాము. ఇది వారి టౌను హాలు. వారి టౌను హాలు వారికి కావాలని వారు గోలపెట్టుతున్నారు. మనం డబ్బు లేదని వారి యింట్లో కూర్చున్నామని. యిది యింట్లో తిని ఇంటి వాసాలు లెక్కపెట్టినట్లు ఉన్నది. వారి హాలులో కూర్చుని, వారి పక్కలో వారు మెమోరియల్ కట్టుకుంటామంటే వారిమీద ఈ పని చేశాము మనం. ఈ రకంగా మాట్లాడుతూ వుంటేఎట్లా? నిన్న చేసిన నేరంఏమిటి? వెంగళరావుగారికి ఎందుకు కోపంరావాలి? రిజల్యూషను ఉన్నది. మేయరుకు డైరెక్టివ్ ఇచ్చారు, అమలు చేయమని. కార్పొరేషనువారు మళ్ళా కన్సిడర్ చేసి, సస్పెన్షన్ ఆర్డరు కన్సిడరు చేసి—యిందులో ఉత్తరాలు రిఫరెన్సులు యిచ్చారు, కాగితాలుకూడా వారికి యివ్వలేదు వారు తీర్మానం చేశారు, ఇదివరకు అయిన తీర్మానం అమలు చేయండి, ఫౌండేషను స్టోను వేయాలి అన్నారు. మేయరు అక్కడకు వచ్చారు. మేయరువచ్చి ఫౌండేషను రాయి వేశారు. ఇది నేరమా? అప్పుడే లేవలేదు కదా, వేసిన స్టాట్యూస్ ఉన్నాయి కనుకనా, వేసుకున్న స్టాట్యూస్ ఉన్నాయి కనుకనా? మేయరు రాయివేస్తే ఎందుకు ఇంత జిద్—ద్వేషంతోకూడిన ఈ పటుదల ఎందుకు వారికి? రేపు మేయరు చీఫ్ మినిస్టరుగారువస్తే వెంగళ రావును అరెస్టు చేయవలసినదేనా? మొగలు సామ్రాజ్యంలో తండ్రిని కొడుకు జైలులో వెట్టేవాడు తాను అధికారంలోకి రావడానికి. ఆ సాంప్రదాయం మనకువద్దు. దానివల్ల చాలా ప్రమాదంవున్నది. ఇది తెలంగాణా, ఆంధ్ర

సమస్య కాదని నేను మనవిచేస్తున్నాను. ఈ సభలో తెలంగాణా-ఆంధ్ర సమస్య మీద ద్వేషంగా మాట్లాడవద్దు. బేసిక్ ఫండమెంటల్ రైట్ యిది. It is a democratice right of a democratic body. వారిని ప్రభుత్వం ఏ విధంగా గౌరవం చేయాలి? జిల్లా పరిషత్తునుగాని, కార్పొరేషన్‌నుగాని ఎట్లా చూడాలి? ఒక్క మంచిమాటచాలు. పొట్టమీద కొట్టకు, కొట్టితే వెన్నకకొట్టు, ఫరవా లేదు అని వుంది. మనుషులను విన్ ఓవర్ చేయాలంటే యీ విధంగా బాధ పెట్టికాదు. బెదిరించి, ఒత్తిడిచేసి, బాధలుపెట్టి, జైలులోపెట్టి చేస్తే యీ ఉద్యమం తగ్గిపోతుందనుకుంటే వాళ్ళు 70 వ సంవత్సరంలో లేరని మనవి చేస్తున్నాను. What has happened in Vietnam for a very big power like America. వియత్నాం విషయంలో ఏమయింది? కళ్ళముందు కనిపిస్తున్న విషయం యిది. కొత్త జనరేషను వచ్చింది. ఇప్పుడే తెలిసింది, కొన్నిచోట్ల రాళ్ళు అడ్డం పెట్టేశారట. ఎవరుచేస్తున్నారు యిదంతా? ఎందుకు అవుతున్నది? అసలు ఈ పాములబుట్టను ఎందుకు కదిలిస్తారు? నేను ఇదివరకే చెప్పాను. గాంధిభవన్‌లో పి. సి. సి. మీటింగులో చెప్పాను. సముద్రములో యీదేవారికి తెలుసును. సముద్రంలో పెద్ద అలజడి—అల వచ్చినప్పుడు తల కాస్త వంచుకుంటే అదే పోతుంది. ఆ తరువాత తల ఎత్తుకోవచ్చు. కాని అల వచ్చినప్పుడు తల వంచకుండా ఆ అంతే తల ఎగిరిపోతుంది. పెద్ద ఉప్పెన వచ్చినప్పుడు తల వంచితే ఏమవుతుంది? ఈమాత్రం సహనం, ఓర్పు లేకపోతే ప్రజలను ఎట్లా ముందుకు తీసుకుపోగలుగుతాము? మునిసిపల్ కార్పొరేషను వారు అక్కడ రాయిపెట్టితే ఏమయింది? అందువల్ల నేను హోం మినిస్టరుగారితో మనవి చేసేదేమంటే—కర్ర, కత్తి చూపించవద్దు అని. ఒక పోలీసు ఆఫీసరు రిటైరు అయిన తరువాత ప్రమాదం వుంటుంది, యూనిఫారం వుండదు, యిక బజారులో పోలేడు, ఇంట్లోనే కూర్చోవలసి వుంటుంది.

మనం అధికారంలో వున్నప్పుడు ఏమి చేస్తామో ప్రజలు మరచిపోరు. మనంచేసిన మంచి ప్రజలు జ్ఞాపకం పెట్టుకోరు, పెట్టుకోవలసిన అవసరంలేదు. మంచి చేయడం ధర్మంకాబట్టి. కాని ఏ చెడు చేసినా జ్ఞాపకం పెట్టుకుంటారు ప్రజలు. చీమ అయినా జ్ఞాపకం పెట్టుకుంటుంది. అరెస్టు చేయాలికాని సత్యాగ్రహంచేస్తే కొడతారా? హోం మినిస్టరును అడుగుతున్నాను నేను. నిజాం ప్రభుత్వంతో పోరాడినవారు, ప్యూడలిజంతో పోరాడినవారు—ఎప్పుడైనా యిటువంటిది జరిగిందా? విమలాదేవిగారు చక్కగా చెప్పారు. పున్నారెడ్డిగారు దొంగతనం చేస్తే ముద్దుపెట్టుకుంటామా అన్నారు. You have no right to punish a man by yourself. He must be punished by a Court. Till it is proved by a Court that he is a culprit, no punishment can be given. సత్యాగ్రహం చేసేవారిని కొడతారా? ఎంతమందిని కొడతారు? ఎంత మందికి ఎన్ని దెబ్బలు తగిలాయో అన్ని ఇటికలు ఈ డెమోక్రసీ స్ట్రక్చరునుంచి పడిపోతున్నాయన్నమాట. ఒక్కొక్క యిటికి పడిపోతున్నది, యిక యింక ఉండదు. నేనూ పదిమందితో మాట్లాడివచ్చాను. We have missed the bus in this country, Sir. ఈ దేశంలో సింగిల్ పార్టీ గవర్నమెంటులకు భవిష్యత్తు లేకుండా పోతున్నది. Whatever, it is, whether it is good or bad, only

the Coilation of Democratic forces seems to be the hope. ఈ నాయకత్వమూ, యీ పద్ధతి, అధికారంలో వుండడానికి చేసే చర్యలన్నీ కూడా డెమొక్రసీని ధ్వంసంచేస్తున్నాయి. పొలిటికల్ స్లూయిడిటీ వున్నది. కనుక మనకు సహనంకావాలి. నిన్న జరిగిన వ్యవహారంమీద హోం మినిస్టరును స్వయంగా ఎంక్వయిరీ చేయమని ప్రార్థిస్తున్నాను. ఇది ద్వేషంతోకాదు. వారిని ఎందుకు తీసుకుపోయారు? చెన్నారెడ్డిగారిని పట్టుకుపోయారా? మంత్రిగారు పోలీసు యిచ్చిన రిపోర్టు చదివితే దానివల్ల ఉపయోగం ఏమిటి? ఇది కరెక్టు కాదు. కుర్చీలో కూర్చుని వాగ్వివాదాలు, రిఫరెన్సులూకాదు. చెన్నారెడ్డి గారిని పట్టుకుపోయారు. ఆయనను అరెస్టు చేశారో లేదో తెలియదు, ఒకాయన చేశారంటారు, ఇంకొకరు లేదంటారు. ఇవన్నీ ఏమిటి? వీరందరూ ఎవరు? మనం ఉద్యోగులముకాము. వియ్ ఆర్ ఎలెక్టెడ్ పీపుల్. రేపు వెంగళరావు గారి పనికూడా ఇంతేకావచ్చు. నె. 151 ప్రకారం సైరలు చొంగ అని వెడతారు. మనగతి ఏమిటి? మొన్న పి. డి. ఆక్టు పాస్ చేయించారు. On any ground, he can haul up Mr. V. B. Raju and Vengal Rao. ఇంత పవరు యిచ్చిన తరువాత మనం ఎందుకు? డెమోక్రసీ ఎందుకు? మన పూర్వులు స్వతంత్రం తెప్పిస్తే మనం చేస్తున్న ఘనకార్యం ఏమిటి? పండిత పుత్రులమాదిరి వుంది. సుపుత్రా కొంప పీకరా అని. ఏభై సంవత్సరాల తరువాత మనం పోలీసులకు యీ అధికారాలు అప్పగిస్తే యెట్లా? క్షమించాలి, ఎక్కువ సమయం తీసుకున్నాను ప్రభుత్వాన్ని సవినయంగా ప్రార్థిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేకపోయినా ఆయన వింటూనే వుంటారు.

Sir, they should withdraw the suspension order immediately, if you want to restore peace and order in the capital City. That is the first thing that you should do. There is no question of prestige here. For the sake of peace and tranquility, we must do that. We have to live and survive here, Sir. హోం మినిస్టరుగారిని ప్రార్థిస్తున్నాను; సవినయంగా. I am requesting my colleague, the Home Minister.

శ్రీ జి. శివయ్య :—ఎప్పుడు, సర్?

Sri V. B. Raju :—He is my colleague in the Assembly. నాకు వచ్చిన రిపోర్టునుబట్టి జరిగింది కనుక్కున్నాను—ఏమి జరిగింది? చాలా అన్యాయం జరిగింది. ఒక స్త్రీని చెయ్యి పట్టుకుని లాగుతారా? Can you dare do it? Particularly when a lady is our Prime Minister. నా భార్యను కాని, చెల్లెలినికాని అట్లాచేస్తే కడుపు మండదానాకు? మన తరువాత వచ్చే వారికి ఇదేనా మనం ఇచ్చేది? ఆంధ్రప్రదేశ్‌కు ఏ గతి పట్టింది? ఇది ఆంధ్ర తెలంగాణా సమస్యకాదు. సామాన్య ప్రజలు బాధపడకూడదు. ఈ సూచనలు చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ టి. సత్యనారాయణ (మహబూబ్‌నగర్):—అధ్యక్షా, మన దేశం ప్రజాస్వామిక దేశం. మన రాజ్యాంగంలో నాలుగు సంస్థలను సర్వ స్వతంత్ర సంస్థలుగా గుర్తించాము—జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్, యూనివర్సిటీలు, కార్పొరేషను. ఒక సంస మరొక సంస్థ వ్యవహారాలలో జోక్యం కలిగించుకుని

లా అండ్ ఆర్డరు చేతిలోనికి తీసుకోవాలని రాజ్యాంగంలోలేదు. ఇది మనదేశంలో అలవాటు అయిపోతుంది. ఎగ్జిక్యూటివ్‌కు పోలీసు బలం వుంది. మిలటరీ బలం వుంది. ఆయుధాలు ఉపయోగించవచ్చును. ఎవరికి బలం వుంటే వారిదే అనుకుంటే రాజ్యాంగంలో ఈ క్లాజు తీసివేయడం మంచిది. ఈ రకంగా చూచినప్పుడు ప్రభుత్వం తీసుకున్న స్టాండు తప్పుగా కనిపిస్తుంది. రికార్డు బట్టి మునిసిపల్ కార్పొరేషనుకు పార్కుమీద అధికారం ఉన్నట్లు అర్థం అవుతుంది. ప్రత్యేకంగా లాండ్ ఎక్వయిర్ చేయాలన్నా లీగల్‌గా ప్రొసీజరు వుంది. ఈ విధంగా ఫోర్సుపెట్టి పార్కులు ఆక్రమించుకోడం దుర్మార్గమైన పని అని అభిప్రాయపడుతున్నాము. ఇటువంటి మెమోరియల్స్ అనేకచోట్ల వేసారు. గతంలో ఈ విషయమై సంతాపతీర్మానాలుకూడా చేసాం. ఇది ప్రభుత్వం ప్రతిష్ఠకు సంబంధించిన సమస్యగా కనబడుతున్నది. సంతాపతీర్మానం చేసినప్పుడు ఇటువంటి భావంలేదు. ఇప్పుడు ఎందుకు రావాలో తెలియడంలేదు. చాలా గౌరవించవలసిన అవసరం వుంది. ఆ స్టోనును తీసివేయడమనే మొదటి తప్పు పోలీసు చేసినదని చెప్పవలసి వుంటుంది. మేయరును అరెస్టు చేయడం రెండవ తప్పు అనుకుంటున్నాను. స్టోను స్థాపించడం జరిగింది. బైటకు పోయిన తరువాత 14 మందిని అరెస్టు చేయడం అన్యాయం అనిపిస్తున్నది. ఏ కాజ్ కొరకు చనిపోయినా మనం గౌరవించవలసిన అవసరం వుంది. మేము ఇంటిగ్రేషనిస్టులము అయినప్పటికి ఈ విషయంలో తెలంగాణా ఆంధ్ర అనే సమన్యగా కాకుండా చనిపోయినవారిని గౌరవించవలసిన అవసరం వుంది. వారికి స్టోను వేసినంతమాత్రంచేత నష్టంలేదు. మేము విశాలాంధ్ర కావాలనే వారం ఐనప్పటికి 300 మంది వరకు చనిపోయినప్పుడు వారి కుటుంబాలను హార్ట్ చేసిన వారైనారు కాబట్టి వారి ఫీలింగ్స్‌ను రెచ్చకొట్టే కార్యక్రమం చేసినవారైనారని మనవిచేస్తూ వెంటనే ఆర్డరు విత్‌డ్రా చేసుకుని మేయరును విడుదలచేసి మిమోరియల్ స్టోనును ఆ విధంగానే ఉంచడం మంచిదని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

(శ్రీ ఎ. పున్నారెడ్డి (ఆలేరు):—అధ్యక్షా, శాసన సభ కూడా సంతాపం తెలిపింది. మాకు సానుభూతిలేదని కాదు. మంత్రిగా వున్నప్పుడు రాజు గారు కూడా సమైక్య ఆంధ్ర అన్న వారే. వారు ప్రతిపక్షంలోనికి వచ్చిన తరువాతనే వీరిపై సానుభూతి రావటం అంటే శోచనీయమైన విషయం. మాకు సంపూర్ణమైన సానుభూతి ఉంది. తెలంగాణాలో చచ్చిన వారు తెలంగాణా పిల్లలు. వారు చనిపోయినందుకు మాకు సానుభూతి లేకపోవడమనే ప్రశ్న లేదు. ప్రత్యేక తెలంగాణా వాదం వచ్చినప్పుడు మేము చెప్పాం—మీకు ఉండబడే కష్టసుఖాలు ప్రభుత్వం ముందు పెట్టండి, పరిష్కారం చేసుకుందామని అన్నాం. అంతేకాని ఇదంతా ఒక రాజకీయ చదరంగం మాదిరి ఉంది. రెండు రోజులు ముందుగానే పోలీసు కమీషనరు హోండోవర్ చేసుకున్నట్లు డిక్లేరు చేశారు. దీనిని ఆధారంగా చేసుకుని తెలంగాణాలో మరల ఉద్యమాన్ని నడపాలనే రాజకీయ ఉద్దేశం ఉందనేదే విషయంకాని చనిపోయిన వారిపై మాకు సానుభూతి లేదని కాదు. వారందరికంటె మాకు ఎక్కువ సానుభూతి వుంది. మేము తెలంగాణాలో ఉన్న వారం. ఎక్కడనుంచో ఇక్కడకు బ్రతకడానికి వచ్చిన వారం కాదు. ఇక్కడ

పుట్టాం. ఇక్కడనే పెరిగాము. ఇక్కడనే చచ్చిపోతాం. మా పిల్లలు చచ్చిపోతే మాకు సానుభూతి లేదా? పిల్లలు తమ హక్కులు పోతాయని ఉద్యోగాలు రావని ఉద్యమం చేస్తే రాజకీయాల కోసం ప్రజలలో చెలామణీ కావడంకోసం పలుకుబడి ఉంటుందనే ఉద్దేశంతో కొందరు ఇందులో ప్రవేశించారు. వి. బి. రాజు గారు మంత్రిగా ఉండగా తెలంగాణా విషయంలో ఆయనకు తెలియకుండా చేసినది ఒక్కటి కూడా లేదు. ఈ మాటలన్నీ తాను మంత్రిగా ఉన్నప్పుడు ఏమైనాయి? ఆయన ఆ పదవిలో వీరగానే మేము ప్రజలకు ద్రోహం చేసినవారం ఐనామా? ప్రజలసమస్యలుతీసుకోండి. సమైక్యఆంధ్రలో వాటినిఎట్లాపాధించాలో ఆలోచించండి. పోచంపాడు ప్రాజెక్టు విషయం రామచంద్రారెడ్డిగారు చెప్పారు. అదివాస్తవమే. గట్టిగాచెప్పి మనహక్కులకోసం పోరాడవలసిందే. ఎంతోనష్టమైంది. డెమాక్రసీలో పబ్లిక్ ఒపీనియన్ తీసుకోవాలంటున్నారు. తీసుకోవాలి. వాస్తవం, ఆ విధముగా చెప్పే 82 మంది గౌరవసభ్యులు రాజీనామా ఇచ్చి వారి వారి నియోజకవర్గాలలో మళ్లీ గెలిచి వస్తే తప్పకుండా శిరసావహిస్తాము. వాస్తవ విషయాలను అర్థం చేసుకుంటే ఎంతమంది జనం ఉన్నారు, మునిసిపల్ మేయరుకు అధికారం ఉండవచ్చు. కాని పోలీసుకు వ్యాండ్ ఓవర్ చేసిన తరువాత హౌస్ముందు ఈ విషయం తీసుకురావలసినది. కాని సెపరేట్ తెలంగాణా ఉద్యమం మళ్లా ఆరంభం చేయాలని రెచ్చగొట్టే ఆలోచనతో చేసినట్లు కనిపిస్తున్నది. సానుభూతి ఎవరికిలేదు? ఆ 800 ముది ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలపట్ల మాకు కూడా సంపూర్ణంగా సానుభూతి ఉంది తెలంగాణా ప్రజలపట్ల అభిమానం ఒలకపోస్తున్న మాజీ రెవెన్యూ మంత్రిగారు బంజరుభూముల పంపకంలో ఎన్ని పంచారు? నేను స్వయంగా ఒక గ్రామ పంచాయతిగురించి చెప్పాను. స్వయంగా చూస్తానన్నారు. కాని చూడలేదు. డెమాక్రసీని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది ప్రభుత్వం ఏవిధంగా చేయాలి? మన అసెంబ్లి వుంది. తీర్మానంచేసి అయ్యా యిది మునిసిపల్ కార్పొరేషనుది, దీనిని వ్యాండ్ ఓవర్ చేయండి అని చెబితే బాగా వుండేది. అంతేగాని సెపరేట్ తెలంగాణాపోరాటానికి నాంది గా దీనిని వినియోగించుకోలని చూశారు అయితే జనం తెలుకున్నది. ప్రజలు తిరగబడుతున్నారు. పి. డి. ఆర్టు ఎందుకు అంటున్నారు. ఇప్పటి పరిస్థితులలో అది చాలా అవసరం. 10 ఎకరాలు, 20 ఎకరాలు ఉన్న మా వంటి వారికి భయంలేదు. ఉన్నా పోయినా మాకామినేషన్ ఏముంది? మేము ఇక్కడనే పుట్టాం, ఇక్కడనే పెరిగాం, ఇక్కడ చస్తాం. ఎం. ఎల్. ఏ. గా ఉండవచ్చు. పోవచ్చు. కాని ఎవరు డామినేట్ చేస్తున్నారు. తెలుగు మాట్లాడలేని వారు వేరే భాషలో ఉపన్యాసం ఇచ్చే వారు డామినేషన్ చేస్తున్నారు. తెలుగు మాతృభాష మాట్లాడేవారిని ఇక్కడ ఉండడానికి వీలు లేదన్ని చెప్పే వారికి ఎక్కడనుంచోవచ్చి ఏదో భాషలో మాట్లాడేవారికి మాట్లాడే హక్కు ఎక్కడిది? మేము ఇక్కడే పుట్టాము, ఇక్కడే పెరిగాము, ఇక్కడే చస్తాము. సక్సలైట్లయినా ఏరాజ్యమైనా మేము నల్లగొండజిల్లాలో బ్రతకాలి. మరోకచోటికి పోయి బ్రతికేపరిస్థితిలేదు. డెమాక్రసీ అంటున్నారు. అలా అనే వారు రాజీనామాలు ఇచ్చి మళ్ళీ ఎన్నికలలో పాల్గొని ఇక్కడికి వస్తే

వారి అభిప్రాయాన్ని శిరసావహిస్తాం. ప్రభుత్వం ఒక ఆర్డరు వేసిన దానిని ఉల్లంఘించారు మేయరు. ప్రభుత్వ అవస్థలు ఎవరికి తెలుస్తాయి. అటు కూర్చున్న మిత్రులు ప్రభుత్వం ఏమీ చేయడంలేదన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని విమర్శించే కమ్యూనిస్టులు ఆమె బ్యాంకులను నేషనలైజ్ చేసిన దగ్గరనుంచి ఆమెను పొగుడుతున్నారు. భయం ఎందుకు అంటున్నారు. ప్రజాస్వామ్యంలో ఒక ఖానూన్ చేసిన తరువాత దానిని అందరూ నిన్నించవలసినదే. సానుభూతి విషయంలో మాకు కూడా సానుభూతి ఉంది. లేదని కాదు.

మిస్టర్ స్పీకర్ :—నేను 8-40 కి మంత్రిగారిని పిలుస్తాను. అంతవరకు మీలో ఎవరెవరు ఎంతవరకు మాట్లాడతారో మీరే అడ్జస్టు చేసుకోండి.

(శ్రీ) జి. లచ్చన్న :—సహకార సేద్యం మాదిరిగా పైము మామిదనే పెట్టారు.

Mr. Speaker :—I am only requesting you to adjust yourself according to the time.

(శ్రీ) కె. లక్ష్మణ్ బాపూజీ :—ఒకగంట ఎక్స్‌టెండ్ చేయండి.

Mr. Speaker :—There is no question of extending the time. I have no powers under the rules. I shall now read the rule...

" Provided that if the debate is not concluded within two hours from the time at which it was commenced, it shall automatically terminate and there after no question shall be put."

Therefore, I have no powers to extend.

(శ్రీ) జి. లచ్చన్న :—అధ్యక్షా, ఈ ఆర్డరు ఇప్పుడే (శ్రీ) బ్రదీవిశాల్ పిత్తీ గారు చదివి వినిపించారు. మళ్ళీ చదవాలంటే పైమ్ చాలదు. మొత్తం మీద జనవరి 17 వ తేదీన కార్పొరేషను రిజల్యూషను పాసు చేసినది. మొదలు ఈ ఆర్డరు ఎప్పుడు పుట్టిందంటే ఫిబ్రవరి 2 వ తేదీన పుట్టింది. ఈమధ్య మొత్తం 15 రోజులలో 6 గురుకి సంబంధించి ఇందులో రిఫరెన్సులు ఉన్నాయి. కాన్ఫి డెన్సియలు లెటర్ ఆఫ్ మునిసిపల్ కమిషనర్, స్టాండింగుకమిటీ చైర్మన్ ఒకటి ఉంది. లెటర్ ఆఫ్ ది కాంగ్రెస్ ఉంది. పెటిషన్స్ ఫ్రం పబ్లిక్ ఉంది. కాన్ఫి డెన్సియల్ డి.ఓ. ఆఫ్ ఐ.జి.పి. ఆఫ్ పోలీసు ఉంది. ఇవన్నీ కూడా వారంతట వారే ప్రాశారా లేపోతే స్విచ్‌నొక్కితే ప్రాయమంటే ప్రాశారో చదువుకున్న వారందరికి అర్థం అవుతున్నది. అంత తొందరగా చేయబడినది. ఎవరు చేసిన ఆర్డరు ఎవరు చేశారు ఎలా చెడగొట్టడానికి వీలుంటుంది అని కావలసిన ఆధారాలు ఎలా సృష్టించుకోవలసిన ఆతృతతో గవర్నమెంటు చాలా తొందరపడి కక్కుర్తిపడి ప్రాయించుకున్న విషయాలున్నాయని ప్రతివారికి అర్థం అవుతుంది. ఆర్డరు ఇస్యూ చేయడంలో ఆక్టు తెప్పించి చూస్తే సస్పెండుచేసే అధికారంఉంది. కార్పొరేషను ఆక్టులో సెక్షను ఈవిధంగా ఉంది.

"..... show cause within thirty days from the date of receipt of this communication as to why execution of the said resolution should not be so suspended." సస్పెండు ఎందుకు చేయకూడదని 30 రోజులలో సంజాయిషీ కోరారు. రద్దు ఎందుకు చేయకూడదని కోరలేదు.

సస్పెండు చేయడానికి సంజాయిషీ అడిగారు. 7 వ పేరాలో ఏమి అన్నారంటే ఆ విధంగా 30 రోజులలో సంజాయిషీ చెప్పలేకపోతే మాకు సంజాయిషీ ఆధారం లేదని భావించుకుంటామన్నారు. 8 వ పేరాలో ఏమన్నారంటే మేము దీనిని ఎగ్జిక్యూషన్ను ప్రొహిబిట్ చేస్తున్నామన్నారు. షోకాజ్ అడిగినప్పుడు ఎందుకు సస్పెండు చేయకూడదని అడిగినారు. 30 రోజులలో ఎందుకు కాన్సిల్ చేయ కూడదని అడిగితే కొంతవరకు అర్థం ఉండునేమో, నాకు తెలిసిన భాష గాని, విజ్ఞానం గాని. అది ఏమీ లేకుండా ఎందుకు రద్దు చేయకూడదు అని 30 రోజు లలో సంజాయిషీ ఇవ్వాలని ఒకపేరాలో అడుగుతారు. 8 వ పేరాలో ప్రొహిబిట్ చేస్తున్నామని ఆన్నారు. పరస్పర విరుద్ధంగా వుంది. ఆశ్చర్యంగా, గాభ రాగా, ఏదో ఒక విధంగా తీర్మానాన్ని నల్లిపై చెద్దామని తప్పటడుగులు వేసి కొందరగా డిపార్టుమెంటు వారిచేత వ్రాయించినట్లుగా కన్పిస్తున్నది. ఈపొపట్టీ కార్పొరేషనుది కాదని అంటే దానికి హోండ్ ఓవర్ చేసినట్లుగా కొన్ని నిదర్శ నాలను గౌరవసభ్యులుచూపించారు. గవర్నమెంటు ఇచ్చిన ప్రాపర్టీని వెనుకకు తీసుకోడానికి కూడా ఒక ప్రొసీజరు వుంది. ఈరోజు ఇల్లు ఇచ్చి రేపు ప్రొద్దునే ఇంటిలో పోలీసులను చొరబెట్టి ఇల్లు నీది కాదని అంటారా? అధికారి పక్షం నుంచి పున్నారెడ్డిగారు చాల బాగా మాట్లాడారు. ఎక్కడనుంచో వచ్చి తెలంగాణా గురించి మాట్లాడేహక్కు మీకు ఏమివుంది అన్నారు. ఒకమాట మాత్రం లోపల వుంది. బయట పడలేదు. ఆంధ్రులను ఇక్కడ నుంచి బొమ్మని చెప్పే భావము వారిలో కూడ వున్నదని ఆమాటవల్ల నాకు అర్థంఅవుతున్నది ఎక్కడ నుంచో వచ్చిన వి. బి. రాజుగారు ఇక్కడ ఎందుకుమాట్లాడాలి అనేది వారు పైకి ఎంత వాదన చేసినా లోపలవున్న సెంటిమెంటు ఇది. ప్రజాసమితి అధ్యక్షులైన చెన్నారెడ్డిగారు గత 8 మాసాలనుంచి చాల అవస్థ పడుతున్నారు. ఎట్లాగైనా ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని లేవదీసి ప్రజలను రెచ్చగొడదామని సభలు చేశారు. తీర్మానాలు చేశారు. కాని అలసిపోయిన ప్రజలు ఎక్కడా రెస్పాన్స్ ఇవ్వలేదు. చెన్నారెడ్డిగారి ప్రయత్నానికి. కాని బ్రహ్మానంద రెడ్డిగారు ఫరవా లేదు నేను ఇస్తాను అని ఈ అవకాశం ఇచ్చారు. కాబట్టి ఇది బ్రహ్మానంద రెడ్డి గారు ఇచ్చిన అవకాశం. వారు ఏమి తీర్మానం చేసుకున్నా వాయిగావిడిచిపెట్టి వుంటే 100 మంది వద్దురో, 200 మంది వద్దురో పునాది చాయి వేయడానికి. ఇప్పుడు మన అందరికి సమాధిరాయి క్రింద మారుతోంది. ఎవరు ఈ సలహా ఇచ్చారు? అని బసవరాజుగారు అడిగారు. బసవరాజుగారు ఈ సలహాలు ఇచ్చే చార్జి ఎవరికి ఇచ్చి వచ్చారో నాకు తెలియదు.

మిస్టర్ స్పీకర్ :—మీకు ఇచ్చేదానికి ఇటు వచ్చినారు.

(శ్రీ జి. లచ్చన్న:—సోషలిస్టిక్ పేటరన్ ఆఫ్ సొసైటీ పెంచరు. అందులో కొంత కాలం. ఇందులో కొంత కాలం, స్పీకర్ గారికి కొంత కాలం సలహాలు ఇస్తారు. ఎంతమంది ఆంధ్రులు వరంగల్ నుంచి పారిపోయారు? హోం డిపార్టు మెంటు అసిస్టెంటు సెక్రటరీ నిన్న రాళ్ళదెబ్బలు తిని హాస్పిటల్లో వుండే పరిస్థితి ఈ గవర్నమెంటుయొక్క దుర్మార్గపు రాజనీతివల్ల జరగలేదా? ఎవరివల్ల వచ్చి నది? ఎందుకు వచ్చినది? కూర్చున్నవారిని రెచ్చగొట్టి ఎందుకు తెలివితక్కువ

పనులు చేసుకొనడము ? హాయిగా వేరుపడదాం బాబూ అంటే కాదు ఆంధ్ర ప్రదేశ్ అంటారు. ఎవరిగురించి ఈ ఆంధ్రప్రదేశ్. కృష్ణాజిల్లావాడు ఖమ్మంలో వచ్చి పని చేయడానికి వీలులేదుఅని ఆర్డర్సు పాస్ చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకునే నైతికతకి వున్నదా ? అదనపు చీఫ్ సెక్రటరీని వేసుకొనడానికి సిగ్గు, లజ్జ లేకుండా వేసుకొనడానికి సిద్ధపడిన ఈ ప్రభుత్వం ఎవరి గురించి ఈ ఈ ఆంధ్రప్రదేశ్. నా సంతకాలు, ఇంకొకరి సంతకాలు గురించి కాదు. ఎవరి క్షేమం గురించి తందనాలు అడుగుతున్నారు? నెమ్మదిగా పోతున్న దానికి ఎందుకు పోవాలి? వెంగళరావు గారికి విపరీతమైన వికృత ఆకారం కల్పించడానికి బ్రహ్మానందరెడ్డి గారు వేసిన రాజకీయ కుతంత్రమా. ఇంత పోలీసు బలగం వుండగా మేయరు నలుగురితోను పార్క్‌లో పునాది రాయి వేశారంటే లోపాయికారీగా అండర్ స్టాండింగ్ వున్నదా లేదా? ఇది ఏమిటో అర్థము కాకుండా వున్నది. ప్రజలు ఏమి అనుకొంటున్నారు? మనకు మెజారిటీఉంది. చేతులు ఎత్తుకొంటున్నాం, సభలు చేసుకొంటున్నాం, తీర్మానాలు అయిపోతున్నవి ఫరవాలేదని అనుకొనడం కాదు. భవిష్యత్తును ఆలోచించండి. దేన్ని గురించి ఈ వ్యవహారమంతా ? రెండు కాపురాలు అయితే రోగం ఎవరికి వచ్చినది ? ఎవరికి వచ్చిన రోగం ఇది, ఇక్కడ వున్న వారి క్షేమం వారు ఏమి చూడగలిగారు? ఇంత పోలీసు బలగం వుంటి ఏమి చూడగలిగారు? రాళ్ళదెబ్బలు, చెప్పుదెబ్బలు తినడానికా? దేన్ని గురించి ఇదంతా చేస్తున్నారు? ఇప్పుడైనా ఏమి కొంప మునిగిపోయినది? మెమోరియల్ పెట్టుకొనడానికి అనుమతి ఇస్తే ఏమి కొంప మునిగిపోయినది? వెనుక ఆంధ్ర గవర్నమెంటు కర్నూలులో వుండగా ఇటువంటి ఎలెక్షన్‌తోనే ఉలిక్కిపడ్డది. బెజవాడలో ఒక సెంటరులో రంగాగారి స్టాట్యూ పెడదామని మునిసిపాలిటీ తీర్మానం చేస్తే—డాక్టరు చలపతి రావుగారు చైర్మన్‌గావున్నారు. పనికిరాదని కర్నూలులోవున్న గవర్నమెంటు అడ్డు పెట్టింది. తరువాత దానిని సర్దుకొన్నారు. ఇక్కడ సర్దుకొనలేదు కావాలని తద్దినం పెంచుకున్నారు. స్వయంకృతాపరాధమే. ఇది బ్రహ్మానంద రెడ్డిగారి ధర్మం తప్ప రెండవవారిది కాదు. ఇప్పుడైనా పట్టుదలకు, ప్రతిష్ట లకు పోకులాడకుండా ప్రజల క్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని గౌరవంగా, మర్యాదగా ఈ సస్పెన్సన్ ఆర్డరును విత్‌డ్రా చేయడం మంచిదని చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, ఈ మోషన్ చెట్టారు. బాగానే వున్నది చచ్చినవారి కుటుంబాలకు ఈ మోషనువల్ల సహాకారము దొరుకుతుందా? ఏదైనా సహాకారం దొరకేదానికి ఏదైనా చేస్తే చాల ఆనందించే వాన్ని. భోజనంచేసి విస్తళ్ళు పారవేస్తే కుక్కలువచ్చి ఆమెతుకులు తినబోతూ వుంటే ఆ కుక్కలను వెళ్ళగొట్టి ఆ మెతుకులను తినే 5, 6 ఏండ్ల పిల్లలను ఈ హైదరాబాదు నగరంలోనే చూశాను. దీనిలో ఏమాత్రం అబద్ధంలేదు.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడిచల్) :—ఎక్కడ ?

శ్రీ పి. పిచ్చయ్య :—ఇక్కడే చూపిస్తాను. మనకు ఆనందాలు, భోగ భాగ్యాలతో సరిపోతూ వుంటే మనకు ఎక్కడ కన్పిస్తుంది బీదవారి కష్టాలు.

ఆమె పేదది, నేను పేదవాన్ని. ఆమె సమస్య, నా సమస్య కాదు. రెక్కలు వంపి, గడ్డపార పట్టుకొని కష్టపడి బ్రతికే ప్రజానీకం చాలమంది వున్నారే. ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన సేట్స్, మార్వాడీలు ప్రజల రక్తాన్ని పీల్చితే ఈ రోజున కోటీశ్వరులు అవుతున్నారే. ఎంతోమంది ఇతర దేశాల నుంచి వచ్చి కోట్ల రూపాయలు సంపాదించి, పెద్ద బిల్డింగ్సు కట్టినవారు గడ్డపార పేసి సంపాదించారా? అవన్నీ మాత్రం ఎందుకు పంచకూడదు? నా ఆస్థి కూడ పంచడానికి నేను సిద్ధముగా వున్నాను నాది తాటాకుల గుడిసె. దానిని పంచితే నా గుడిసె నాకే వస్తుందనుకోండి. పాల్వంచలోనూ, కొత్తగూడెంలోనూ ఈ ఉద్యమాన్ని నేనే ఎందుకు స్టార్టు చేశానో చెబుతాను వినండి. పాల్వంచలో ఒక పవరు హౌస్ తయారయినది. 10, 12 వందల మందిని అప్పాయింట్ చేస్తే దానిలో 100, 140 మందిని తెలంగాణా వారిని వేసి తక్కిన వారికి ఆంధ్రనుంచి తీసుకునివచ్చి వేశారు. ఆ అన్యాయం జరిగింది. ఉద్యోగాలు ఇవ్వడంలో అన్యాయం జరిగిన మాట నిజము. తెలంగాణా అభివృద్ధిలో కొంత అన్యాయం జరిగింది. దానిలో ఏమీ సందేహం లేదు. యథార్థాన్ని ఒప్పుకోవలసిందే. లోపాలు వుంటే సరిదిద్దాలి. అందుకు నేనే సత్యాగ్రహం ప్రారంభించాను. మోమెంటు బయలుదేరింది. ఇదే బాగుందని పదవులు పోయిన వారు ప్రత్యేక తెలంగాణా అంటూ అందులో ప్రవేశించారు. నేనుచేసింది ఒకదానికోసం అయితే ఇదే ఛాన్సు దొరికిందికదా, దీనిని వదిలితే మంచిదికాదని పదవులు పోయినవారు దానిని గట్టిగా పట్టుకున్నారు. లచ్చన్న గారు మాకు బంధువే. ఆయనకు ఇక్కడ ఒక బంగళా వుంది. ఆయనకూ నామాదిరి తాటాకుపాక వుండాలి. ప్రభుత్వం ఏదో చేస్తున్నది, లోపాలు వుంటే సరిదిద్దుకోవాలి. ప్రభుత్వంయిచ్చిన ఆర్డరును ఉల్లంఘించబట్టే పోలీసులు స్వాధీనపరచుకొన్నారు. ఏదోవిధంగా అరాచకం కల్గించి ప్రభుత్వాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తే పాపం. ఆపాపం తప్పక తగులుతుంది. మనపదవుల కోసం ఈ పాపం చేస్తే ఇహంలో తప్పించుకొన్నపరంలో మాత్రం ఆకుక్కల్ని కొట్టి మెతుకులు ఏరుకొని తినే ఆ పిల్లలబ్రతుకుల మాదిరి బ్రతుకులే వస్తాయని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—నిన్న రాజధాని నగరంలో జరిగిన దురదృష్టసంఘటన చాలా విచారకరమైనది. ఈ సంఘటనకు దారితీసిన పరిస్థితి పరిశీలిస్తే ఇందులో రెండు మూడు ముఖ్యమైన విషయాలు బయటబడ్డాయి. ఒకటి ఇండికేట్ కాంగ్రెస్ పార్టికి బాసిజం ప్రాధాన్యత, వుండికాని స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య సిద్ధాంతాలయందుగాని, ప్రజాస్వామ్య తంత్రాలను బలపర్చడం వారి మాటలయందు వుండికాని ఆచరణలో ఎక్కడా లేదని గోచరిస్తుందది. రెండవవిషయం ఒక ఇల్లీగల్ యాక్ట్ ఆఫ్ ది కాంగ్రెసేషన్ సెట్ రైట్ చేయాలని ప్రభుత్వం ఇంకోఇల్లీగల్ యాక్ట్ చేసినట్లుగా మనకు రుజువు అవుతున్నది. మూడవ విషయం నేను ఈ ఎడ్జరన్ మెంట్ మోషన్‌ను బలపరుస్తునందువల్ల నేను ప్రత్యేక తెలంగాణా వాదిగా, ఆ ఆందోళనను బలపరుస్తున్నా వాడిగా నమ్మబావించవద్దని కోరుతున్నాను. ఆ చంద్రార్కం,

చిరకాలం విశాలాంధ్ర వర్ధిల్లాలి, సజీవంగా ఉండాలి అనే కోరేవాడిని. విశాలాంధ్ర విచ్ఛిత్తి అయి ప్రత్యేక తెలంగాణా ఏర్పాడాలిఅనే కోరెహక్కు, అధికారం రాజ్యాంగం క్రింద వారికి వుంది. బ్రహ్మానందరెడ్డిగారిని రాజీనామా ఇవ్వమంచేనాకు బలమైన మెజారటి వుంది అనేందుకు రాజీనామఇవ్వాలి అని అటున్నారు. అలాగే కార్పొరేషను చూడా ప్రజాస్వామ్య సంస్థకదా. వారి మెజారటీని కూడా గుర్తించవలసిన అవసరంఉన్నదాలేదా? అధ్యక్షా, బ్రిటిష్‌వారి కాలంలో ఏమిజరిగిందో నాకంటే తమరికే బాగా తెలుసు. అఖిల భారత కాంగ్రెస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాటం జరిగినప్పుడు విజయవాడ మునిసిపాలిటికి కీర్తిశేషులు తమకు ముందు ఈ స్థానం అలంకరించిన కీర్తిశేషులు కాళేశ్వరరావుగారు చైర్మన్‌గా వున్నారు. గుంటూరు మునిసిపాలిటికి నడింపల్లి నరసింహారావుగారు చైర్మన్‌గా వున్నారు. కాలికట్ మునిసిపాలిటికీ మాధవ మీనన్‌గారు చైర్మన్‌గా వున్నారు. వారు ఏమి చేశారో తమకు తెలుసు. త్రివర్ణ పతాకాన్ని, రాట్నంవున్న పతాకాన్ని కాంగ్రెసు భవనాలమీద ఎగుర వేశారు. మునిసిపల్ స్కూల్స్‌లో రాట్నపరిశ్రమ ప్రవేశ పెట్టి పాఠశాలలలో నేర్పాలన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం దానిని సవాలుగా తీసుకోలేదు. ఇది బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికి సవాలు అని జైపాల్ రెడ్డిగారు చెప్పారు కాని ఆనాడు బ్రిటీష్‌వారు పోలీసులను పంపి జండాలను తీయించలేదు. స్కూల్స్‌లో రాట్నాలను తొలగించి ఆ రాట్నాలను అయిన ఖర్చుకుసర్చార్జి చేస్తామనిఅనలేదు. బ్రిటిష్‌వారికి ప్రస్తుతం ప్రజాస్వామ్య సిద్ధాంతాల మీద గౌరవం వుంది., అది వారిపాలసికి విరుద్ధమయినప్పటికీ, బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వంమాదిరి నాశనం చేయడానికి వారు పూనుకోలేదు. ప్రజాసామ్య మూలసిద్ధాంతాలను అమలుజర పాలని మనం అనుకొన్నామో అప్పుడేకార్పొరేషన్ తీర్మానాన్ని గౌరవించ వలసిన అవసరం ఉంది. రద్దుచేసే అధికారం సెక్షన్ 126 క్రింద మనకు వున్నా అంత కొంపలుపోయేపరిస్థితి ఏమివుంది? ఫస్టు సిటిజన్ ఆఫ్ ది సిటీ మేయర్‌కదా ప్రెసిడెంటుగారు వచ్చినప్పుడు రిసీవ్ చేసుకొనేవారు కదా. అలాంటివారిని గౌరవించవలసిన ఔదార్యత లేదా? లచ్చన్నగారుచెప్పినట్లు నిద్రపోతున్న ఉద్యమాన్ని లేవదీరు. ప్రిస్టేజ్ క్వశ్చన్ కాకుండా, వాదోపవాదాలు చేసుకోకుండా ప్రజాస్వామ్య సిద్ధాంతాలను గౌరవించడానికి ఇండికేట్ కాంగ్రెస్ ఏర్పడిందని అంటున్నారు. అది మాటల్లోకాక చేతల్లో చూపించండి. ఆడవారి చేతులు విరచారట. విమలాదేవిగారుచెప్పారు పిల్లలను కొట్టారని, ఇది ప్రతిష్ట పెంచేవిషయమా? ఈసందర్భములో అమాయకులైనప్రజలు చిక్కునపడుతున్నారు 29 జనవరిన జరిగిన సంఘటన యింకా మర్చిపోలేదు. ఏదో పీడకల అనుకుంచే నిజమైన పీడకలగా తయారైనది. నిన్నటిరోజు వరంగల్లునుండి వచ్చిన విద్యార్థులను కలుసుకొన్నాను. అన్ని కాలేజీలకు వెళ్లి ఆంధ్ర విద్యార్థులను వెళ్లిపొమ్మని, వీధులలో పోస్టర్స్ అంటించి ఈ వీధిలో ఇంతమంది ఆంధ్రులు వున్నారు, వీరంతావెళ్లిపోవాలి అని తెలిపారట. నాకు నిన్నరా త్రిపడినరకు మీరు హైదరాబాదు వెళ్లకండి అని ఫోన్ చేశారు. రైలులోవస్తే ఎక్కడ పడిపోతుందోనని విమానంలో వచ్చాను. బ్రిటిష్‌వారి కాలంలో ఎప్పుడైనా

కెన్సన్ ఇలా వుంచారా? ఇటువంటి ఉన్మాదం వచ్చినప్పుడు సబూర్బన్ కలెక్టర్ వంటివారిని స్పెషల్ ట్రయిన్‌లో పంపించి, మోతీలాల్ నెహ్రూగారిని పిలిపించి రాయబారాలు జరిపాగు. అటువంటి పని ఇక్కడ చేశారా? 45 కోట్లు అని భార్గవ కమిటి తీర్మానం ఇస్తే అది ఆంధ్రుల నెత్తిన కొడతారట. దానివల్ల ఆంధ్రలో ఉన్మాదం రెచ్చగొట్టేపరిస్థితి వస్తుంది. జంటిల్ మన్ ఒడంబడికకు మించి చేయటానికి కేంద్రప్రభుత్వానికి ఎక్కడ అధికారం వుంది? నిజంగా ప్రజా వాంఛ ప్రత్యేక తెలంగాణా వైపు వుంటే ఇందిరాగాంధి గాని, లచ్చన్నగారు కాని, బ్రహ్మానందరెడ్డిగారు గాని, వి. బి. రాజుగారు కాని ఆపగలరా? నిన్న జరిగిన సంఘటనకు దారితీసిన ఇల్లీగల్ ఆర్డర్‌ను ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోవాలి, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వున్న ఆంధ్ర కుటుంబాలకురక్షణ కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆరక్షణ కల్పించకపోతే రాజీనామా ఇవ్వడం తప్ప వేరు మార్గం లేదు. మెజారిటి మెజారిటి అని గుడ్డి సాకులు చెబితే ప్రయోజనం లేదు. మెజారిటి వున్న ప్రభుత్వాలు కామరాజ్ ప్లాన్ క్రింద రద్దు అయిన సంగతి గుర్తులో వుంచుకోవాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—అధ్యక్షా, బ్రహ్మానందరెడ్డి గారి ప్రభుత్వంలో జరిగినగొప్పతనంఏమంటే యీ తెలంగాణ మృతవీరుల స్మారక సమస్య తెలంగాణ లెజిస్లేటర్సు బ్రేకిరిబెంచెస్ ద్వారానే వ్యతిరేకించగలిగారు. ఇది చరిత్రలో గొప్పసాధనగా ఉంటుందని చెబుతున్నాను. ఆంధ్రప్రాంతంనుంచి వచ్చినసభ్యులు మృతవీరుల స్మారకచిహ్నంనెలకొల్పడానికి అనుకూలంగా మాట్లాడినప్పుడు.....

Sri S. Jaipal Reddy :—The hon. Member is trying to twist the facts. The M. L. As of Telangana from the Treasury Benches are not opposed to erection of memorial as such.

Mr. Speaker :—That is his (Sri Jayapal Reddi) view.

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ :—ఒకరూకూడ ఎరక్టుచేయవద్దని అనలేదు. బ్రేకిరిబెంచెస్‌లో ఉన్న తెలంగాణ లెజిస్లేటర్సుతోడ్పడితే స్వాగతం ఇస్తాము. ఆ విధంగా చరిత్రలో ఎప్పటికి ఉండిపోయేవిషయం. సమస్యలు ఏవిధంగా పరిష్కరించాలి అని చర్చిస్తున్నసమయంలో బ్రహ్మానందరెడ్డిగారు వ్యక్తిగతంగా దూషించే విధంగా యీ అవకాశం వాడుకునే దానిలో కృతకృత్యులయినారు. పదవులు పోయినతరువాత యీ ఉద్యమానికి దిగారనేది సరయిందికాదు. తెలుగురానివారు మార్వాడీలు యీ ఉద్యమంలో ముందున్నారనేమాట చాల తప్పు. గ్రామగ్రామాలలో తెలంగాణ కావాలనే పరిస్థితి ఉన్నప్పుడు ఇందులో తెలుగురాని వారి ప్రభావం ఉందంటే అది చాలతప్పు. సందేహం ఉంటే ప్రజాభిప్రాయం సేకరించడానికి ఎందుకు జంకుతారు? ఇక్కడ వ్యక్తిగతంగా దూషించుకుంటూ స్వార్థంతో ప్రవర్తిస్తున్నారనేదికాదు సమస్య. తెలంగాణ ఉద్యమంలో చాలమంది చనిపోయారు. యీమధ్యవుసులో సంతాపతీర్మానంకూడ చేశారు. అప్పుడు మేము జయిలులో ఉన్నాము. అలాంటప్పుడు స్మారకచిహ్నం ఏర్పాటుచేసే కార్యక్రమంలో అడ్డం పడ్డామా లేక నిర్మాణాత్మకంగా ఒక వైఖరి అవలంబిస్తామా అనేది మనముందున్న సమస్య. ప్రభుత్వం అనవసరంగా

బోక్యం చేసుకుంటున్నదని ఆ నాడు చెప్పాము. నేడూ మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి అధికారాలున్నాయా లేదా అనేది నేనుచెప్పను. అదిపక్కకు పెట్టి ఇదితెలివితోకూడిన చర్యా తెలివితక్కువతో కూడినచర్యా అనే విషయం మనం మాట్లాడాలి. ఇది ప్రభుత్వపు తెలివితక్కువతనపు చర్య అనడంలో సందేహం లేదు. ప్రతిసారిప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు దృష్టిలో పెట్టుకోకుండా తెలివితక్కువగా వ్యవహరిస్తే యీ చట్టం కానూను ఏమీ అక్కరలేదు. ప్రజలు ముందుకు దూసుకుపోతారు. ప్రభుత్వం పోలీసు బలగంద్వారా ప్రతివారిని అణచివేస్తాం అంటే కుదరదు. నేను యీ ఉద్యమంలో అహింసాపునాదులపైననే పనిచేస్తున్నాను. కాని నాకుమాత్రం భయం కలుగకపోలేదు. ప్రభుత్వచర్యలు ప్రజలను హింసాత్మక చర్యలకు పూనుకునేలాగున ఉన్నాయి. దానికి ప్రభుత్వ బాధ్యత ఉంది. జుడిషియల్ ఎంక్వయిరీ మొదటినుంచినేటివరకు చేయమని అనేకసార్లుకోరినాము. కొంతమంది మిత్రులు మేము మంత్రులుగా ఉండి ఏమి చేశామని అనవచ్చు. నేనుకోరినాగాని నైతికంగావారికి దయరాలేదు. అయ్యా మీరు మమ్మల్నినిలవండి మేము మంత్రిగా ఉండి ఏమిచేశామో ఏమిచేయలేదో ముఖ్యమంత్రిగారు అధికారంలో ఉండి ఏ విధంగా చేయనివ్వలేదో చెబుదామనుకుంటే ఎవరూ సమయంఇవ్వలేదు. ప్రజలు కోరిన స్మారక నిర్మాణాన్ని ఆపడానికి పోలీసుల ద్వారాపూనుకుని ఏదో పోలీసులద్వారాచేస్తాంఅంటే అనేక హృదయాలకు దుఃఖానికికారణభూతం అయింది యీ ప్రభుత్వం. ఏదో ఎలక్షను బై ఎలక్షను అన్నారు. సికింద్రాబాదు బై ఎలక్షను వస్తోంది ఆ బై ఎలక్షనులో ప్రత్యేక తెలంగాణ వాదులు గెలుస్తారా లేక ఆంధ్రప్రదేశ్ వాదానుకునేవారు గెలుస్తారోతెలుస్తుంది. బి. సంజీవరెడ్డిగారున్నప్పుడు అన్నాం. తెలంగాణ వారు అందరూ రాజీనామా చేయండి ఎలక్షను పెడదాం అన్నాం. మేముకూడ సిద్ధంగానే ఉన్నాం. కాదంటారా మేమే రాజీనామా చేస్తాం. మొదట తీర్మానం చేయండి. రాజీనామా చేసినవారు 60 శాతం గెలిచినా ఒప్పుకుందాం ప్రత్యేక తెలంగాణాకు అని తీర్మానంచేయండి. మేము రాజీనామా చేసి బై ఎలక్షనుకు పోతాం. ఆఖరుకు యీ హౌస్ యునానిమస్‌గా రిజల్యూషనుపాస్ చేసి ఆదరించిందో ఆ విధంగానే రేపు సికింద్రాబాదులో జరుగుతుంది. అందుకు నేను యీ ప్రభుత్వమును అడిగేది మీకు ఎటువంటి అధికారాలున్నా అవి న్యాయమయినవయినా రేపు సికింద్రాబాదులో ఫౌండేషను స్టోన్ పెట్టే విషయంలో అడ్డువచ్చే అన్ని చర్యలు విరమించి మీరు సహకరిస్తారాలేదా అనేది చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద చాలామంది మిత్రులు మాట్లాడారు. నేను క్లుప్తంగా కొన్ని విషయాలు మాత్రము చెప్పి ఉద్రేకాలకు గాని లేకపోతే కాంట్రవర్సీస్‌లోకి గాని వెళ్లకుండా నేను మనవిచేయదలచుకొన్నాను. అసలు, ఈ సంఘటన ఎందుకు జరిగింది అనేటటువంటి విషయము లచ్చన్నగారు, చలపతిరావుగారు, వి. బి. రాజుగారు చెప్పారు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌వారు ఆ రెండు స్థలాల్లో ఈ మెమోరియల్స్ నిర్మాణం చేయాలనేటటువంటి తీర్మానం చేయడం, దానిమీద ప్రభుత్వము ఉత్తరువులు ఇవ్వడం, ఈ కారణం వలన ఇది ఉద్భవించింది అన్న

మాట నేను వేరే చెప్పవలసిన అవసరంలేదు. ఇప్పుడే లచ్చన్నగారు చెప్పారు, ఎందుకు రాష్ట్ర ప్రభుత్వము ఇంత తొందరగా, ఇంత పట్టుదల చూపించారు. తమ ద్వారా లచ్చన్నగారికి, ఇతర పెద్దలకు మనవిచేస్తున్నాను కార్పొరేషన్ కూడా దీని మీద ఎందుకు ఇంత జిత్తు, వి. బి. రాజుగారు చెప్పినట్లుగా, దీని మీద ఎందుకు ఇంత జిత్తు రావాలని, వారు కూడా దీని మీద తొందరపడి ఎందుకు రావాలని వారిని ఇది ప్రశాంతంగా ఆలోచించమని కోరుతున్నాను. ఈ మెమోరియల్స్ విషయంలో నిజంగా అదే కావాలని మనమందరము కోరుకొంటే, ఈ తగాదా అక్కరలేదని చెప్పుతున్నాను. ఇది సాకుగా పెట్టుకొని, మళ్ళీ ఉద్యమాన్ని లేవనెత్తాలి, ఉద్రేకాలు పెంచాలి అంటే తప్ప, నిజంగా మనందరికి చనిపోయిన వారి మీద సానుభూతి ఉండి, వారికి స్మారక చిహ్నాలు నిర్మాణం చేయాలి అని అనుకొన్నప్పుడు, దీని మీద ఇంత తగాదా అక్కరలేదు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఇప్పుడు గవర్నమెంటు నోటీసు ఇచ్చింది. ప్రశాంతంగా కూర్చొని, ఎవరిది హక్కు, ఏమిటి అనేటటువంటిది ఆలోచించుకొని చేసుకొంటే. ఈ విచారకరమైన పరిస్థితులు రావు. ఇప్పుడు నాకు చాలా సంతోషము. కొండా లక్ష్మణ్ గారు ఒక మాట మాట్లాడారు. మిగతావారు అంతా గవర్నమెంటు హక్కు చాలెంజ్ చేసినా వారు చెప్పలేదు. వారు కూడా వ్యతిరేకంగా అంటున్నారు. గవర్నమెంటుకు హక్కు ఏమాత్రము ఉన్నది. కార్పొరేషను సబార్డినేట్ కాదని కూడా వారు చెప్పారు. అందుచేత, దానిలోకి పోకుండా, నిజంగా గనుక మనకు చనిపోయినవారి మీద సానుభూతి ఉంటే, నిజంగా స్మారక చిహ్నాలు నిర్మించాలి అనే కోరిక ఉంటే దానికి మార్గము ఇది కాదు, దానికి మార్గాలు అనేకము ఉన్నాయి. వి. బి. రాజుగారితో నాకు 20 సంవత్సరాలు పరిచయము ఉన్నది. కొన్నాళ్ళు అనుకూలంగాను, కొన్నాళ్ళు వ్యతిరేకంగాను పని చేసేటటువంటి పరిస్థితులు కూడా వచ్చినాయి. నేనుఒకటే మనవిచేస్తున్నానుఇప్పుడు. వారు అంత ఉద్రేకంగా మా అంగరి గురించి చెప్పారు. ఈ ఉద్యమంలో చనిపోయినటువంటి వారు ఎంత మంది, ఫైరింగ్సు ఎన్ని జరిగినాయో రాజుగారు మినిష్టరుగా ఉన్నప్పుడు, ఆ జాబితా తమ ముందు నేను పెడతాను, మరి నేను ఉన్నప్పుడు ఎన్ని జరిగినాయో నేను చెప్పుతాను. మినిష్టరుగా ఉన్నందుకు దానికి బాధ్యత వహించవలసిందే. ఈవేళ బయటికి వెళ్ళిపోయినానని దానిని తేలికగా మాట్లాడకూడదు, బాధ్యత నెత్తి మీద వేసుకోవలసిందే. ఎందుచేతనంటే బయటి నుండి ఉపన్యాసాలు చెప్పితే కాదు. లోపల ఉన్నప్పుడు మనము ఏమి చేశాము, మనము ఎంతవరకు బాధ్యత తీసుకొన్నాము, అనాడు ఎందుకు ఈ ఉపన్యాసము చెప్పలేదు అనేటటువంటిది కూడా ఒకసారి పరిశీలించుకోవలసిందని కోరుతున్నాను. వారు పెద్దలు నా కంటె, కనుక నేను వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. రాజుగారికి ఎంత ఇంటరెస్ట్ ఉన్నదో మా అందరికి కూడా అంతే ఇంటరెస్ట్ ఉన్నదని మనవి చేస్తున్నాను. కాని ఎందు కోసం ఇంత ఉద్రేక పరిస్థితులు తీసుకురావాలి, జరిగిపోయినటువంటి విచార కరమైన సంఘటనలు అన్నీ మరల ఎందుకోసం పునరావృతం చేయవలసిన అవసరం వచ్చింది? ఈనాడు నిజంగా మనకు దానిమీద శ్రద్ధ ఉంటే దానికి

మార్గము లేకపోలేదు. కాని దానిమీద స్టేట్ గవర్నమెంటును చాలెంజ్ చేసి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌ను అడ్డము పెట్టంకొని ఈ పరిస్థితులను సృష్టించడానికి మాత్రము దయచేసి ప్రయత్నం చేయవద్దు అని నేను సవినయంగా నా స్నేహితులకు మనవి చేస్తున్నాను. వారు చెప్పారు, ఆ నోటీసు ఉన్నది, యాక్టు ఉన్నది అని వారు చెప్పారు. వాటన్నింటిలోకి నేను వెళ్లదలచుకోలేదు. ఎందుకోసం అంటె ఎవరికి హక్కు ఉంటే కూడా అది తేల్చుకోవచ్చు, తొందరపడ నవసరంలేదు, కార్పొరేషన్‌కు టనర్‌షిప్ ఉందా, లేక స్టేట్ గవర్నమెంటుకు టనర్‌షిప్ ఉందా అనేది చూచుకోవచ్చు దానికి తొందరపడ నవసరంలేదు. పోలీసు ఎందుకు దీనిలోకి వచ్చింది.....ఇంటరప్షన్..... ఈ పరిస్థితులలో మళ్లీ గనుక ఏదైనా జరిగితే, రక్తపాతము అయితే, అదైతె, ఇదైతే అని ఉపన్యాసాలు చెప్పితే లాభము లేదు. దానివలన చెడు చేసినటువంటి వాళ్ళు అవుతాము. ఈ రక్తపాతం అనడం సంతోషము కాదు, పెద్ద విషయం కాదు. దానిని ఎట్లా నివారించాలి అనేటటువంటిది ఈనాడు మనందరము కలిసి ఆలోచించాలనే నేను స్నేహితులందరిని ప్రార్థిస్తున్నాను. నిజంగా మీకు ఇంటరెస్ట్ ఉంటె, ఈ మెమోరియల్స్ నిర్మాణము అవసరం ఉంటే, వారిని గౌరవించాలని అనుకొంటే, దానికి మార్గము లేకపోలేదు. మేము అంతా కూడా మీతో ప్రశాంతంగా కూర్చొని ఆలోచించము అని ఎప్పుడూ చెప్పలేదే. కాని ఆ పరిస్థితులను ఎక్కడ సృష్టించాము. ఇది సాకుగా తీసుకొని, దానికి ఉద్రేకాలు తీసుకొని అసలు వాళ్ల కంటె బయటి వాళ్లు ఎక్కువగా కౌంటర్ చాలెంజ్ చేయవలసిన పరిస్థితి ఎందుకు క్రియెట్ చేసుకోవలసిన అవసరం వచ్చింది. అందుచేత నేను మనవి చేస్తున్నాను, ఈ పరిస్థితులలో బయటవాళ్ళు కలుగజేసుకోకుండా, మునిసిపల్ కార్పొరేషన్ వారికి స్టేట్ గవర్నమెంటుకు వదలి పెట్టి ఉంటే ఈ పరిస్థితులు వచ్చి ఉండేవి కావు బయటివారు దీనిని ఉపయోగించుకోకపోతె నని మరొకసారి మనవి చేస్తున్నాను. రాజుగారు ఏ గకంగా అయితే మా అందరికి విజ్ఞప్తి చేశారో వారికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను ; దయచేసి ఈ సమస్యను రాష్ట్ర గవర్నమెంటుకు, మునిసిపల్ కార్పొరేషన్‌కు వదలిపెట్టండి, వారు పరిష్కారం చేసుకొనేదానికి ఆలోచిస్తారు, బయటివారు దీనిలో కలుగజేసుకొని ఉద్రేకమైన ఉపన్యాసాలు చెప్పడం మంచిది కాదు అని నేను వారిని ప్రార్థిస్తున్నాను. అంతే కాకుండా ఇంకొకటి కూడా చెప్పారు, శివయ్యగారు కూడా చెప్పారు, ఇంకొకరు చెప్పారు ; పోలీసు డిపార్టుమెంటుకు ఏమి ఉన్నదని. ఈ పరిస్థితులలో గవర్నమెంటు యొక్క రైట్ ఛాలెంజ్ చేసి అక్కడ ఏదో అరాచక చర్యలు కలుగజేస్తామని అన్నప్పుడు, శాంతి బద్రతలు దృష్ట్యా ఇప్పుడు పోలీసు డిపార్టుమెంటు చర్య తీసుకోకతప్పదు. మునిసిపాలిటీకి రైట్ ఉండవచ్చు, గవర్నమెంటు రైట్ ఉండవచ్చు, అది తరువాత విషయము.....ఇంటరప్షన్ బై శ్రీమతి ఈశ్వరీ బాయి.....పబ్లిక్ గార్డన్సే కాదు, అవసరమైతే ఈశ్వరీబాయిగారి యిల్లు కూడా స్వాధీనం చేసుకోవచ్చు. పోలీసు ఈ యాక్టు ప్రకారం ఏ వ్యక్తి యొక్క ఇల్లు అయినా కూడా, అవసరమైతే తీసుకోవచ్చు. రాష్ట్రం యొక్క

హైదరాబాదు పట్టణము యొక్క శాంతిభద్రతలు ముఖ్యమైనటయితే, అవసరం వచ్చినప్పుడు, ఈ సెక్షను ప్రకారము పోలీసుకు అధికారము ఉన్నది. ఆ సెక్షను ప్రకారము పోలీసు డిక్లేర్ చేసింది దానిని స్వాధీనము చేసుకొంటామని. ఈ విషయంలో మేయరుగారికి అనుమానం వచ్చి వారు స్వయముగా డిప్యూటీ కమీషనరు దగ్గరకు వచ్చి, రెండు రోజులు ముందు వచ్చి, చర్చించడం జరిగింది. నేను ఒకటే మనవి చేస్తున్నాను, మేయరును అరెస్ట్ చేయడం గాని, ఇంకా ఎవరినైనా అరెస్టు చేయడం గాని సంతోషకరమైన విషయం కాదు. కాని ధర్మము నిర్వహించవలసియున్నది. నేను ఒకటే మనవి చేస్తున్నాను, మేయరుకు గాని, ఇతర పెద్దలకు గాని 'లా' ను గౌరవించవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను.

(శ్రీ జి. లచ్చన్న :—ప్రెండ్లీ అట్మాస్ఫియర్ అంటున్నారు. అటువంటప్పుడు మరి మేయరును, ఇతరులను విడుదల చేస్తే బాగుంటుందేమో.

(శ్రీ జె. వెంగళరావు :— నేను చెప్పుతున్నాను. మేయరుగారికి గాని, ఇతర గౌరవ సభ్యులకు గాని శాసనాన్ని గౌరవించవలసిన బాధ్యత లేదా. ఆయన ఫస్ట్ సిటిజన్ ఆఫ్ ది సిటీ అన్నారు. నిజమే, ఆయనను గౌరవించ వలసిందే, కాదనడానికి వీలు లేదు. ఫస్ట్ ఫస్ట్ సిటిజన్ ఆఫ్ ది సిటీ అయినటువంటి వారే 'లా' ను గౌరవించనప్పుడు, 'లా' ను బ్రేక్ చేసినప్పుడు, దానికి ఎట్లా మార్గము అనేటటువంటి విషయము ఆలోచిస్తే పాపము, వారి కంటె వారి వెనకాల ఉన్నవారికి దీనిలో బాధ్యత ఉన్నదని చెప్పక తప్పదు. నేను ఇందాక చెప్పినట్లుగా రాష్ట్ర గవర్నమెంటుకు. కార్పొరేషనుకు వదలిపెట్టి ఉంటే ఈనాడు ఈ పరిస్థితి, ఏర్పడిఉండేదికాదు. ఈ పట్టుదలవల్ల ఉద్రేకాలు ఎక్కువచేసి దీనితో ఏదో సాధించాలని ఆలోచించడంవలన ఈ ప్రమాదం ఏర్పడింది అనేటటువంటి విషయముకూడా నేను చెపుతున్నాను వారు చెప్పారు. అక్కడికి వచ్చినప్పుడు, పోలీసు కార్టన్ ఉండగా వారు వచ్చి అక్కడ అది చేసినప్పుడు వారిని అరెస్ట్ చేయడం జరిగింది. ప్రొహిబిటరీ ఆర్డర్ ఉన్నది. అక్కడ సెక్షన్ 6(1)-ఎ క్రింద పోలీసు ప్రాపర్టీ క్రింద దానిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కావాలని చెప్పి, దానిని బ్రేక్ చేయాలని చెప్పి ఈ రకంగా చేస్తే, పోలీసు అరెస్ట్ చేయకుండా వేరే మార్గము లేదు. తరువాత మ్యాన్ హ్యాండల్ చేశారని కూడా చెప్పారు. అది యథార్థము కాదు. నేను స్వయముగా విచారించాను.

డా. టి.వి.ఎస్. చలపతిరావు :—అంతమంది పోలీసులు ఉన్నప్పుడు వారు ఎట్లా ప్రవేశించగలిగారండి ?

(శ్రీ జె. వెంగళరావు :—దెబ్బలు తిన్నప్పుడేమో చేతనైన పోలీసులు అన్నారు. వదలిపెట్టినప్పుడేమో చేతగాని పోలీసులు అంటున్నారు, రెండు మాటలు మీరే చెప్పుతున్నారు. వారు వేసిన తరువాత, వారు ఉల్లంఘించ డానికి ప్రయత్నం చేసినప్పుడు, వారిని అరెస్ట్ చేయడం. సరే వారే పోలీసు డిపార్ట్ మెంటు పెద్ద ఆఫీసర్సును దూషణంగా మాట్లాడడం, వారిమీద చేయి

చేసుకోవడంకూడా జరిగింది. ఇవన్నీ ఆ జరిగినప్పుడు, పోలీసు ఆఫీసర్సు ఎంతో ప్రశాంతంగా వారి ధర్మాన్ని నిర్వర్తించారు; ఎంతో న్యాయంగా నిర్వర్తించారు అని నేను వి.బి.రాజుగారితో మనవిచేస్తున్నాను. మీరు స్వయంగా విచారించండి. ఎవరో చెప్పిన మగాటలు కాదు. నన్ను మీరు విచారించమని అన్నారు. మీరు కూడా విచారించండని ప్రార్థిస్తున్నాను.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :– దానికి జుడిషియల్ ఎన్‌క్వయిరీ చేసినట్ల యితే బయట పడుతుంది.

(శ్రీ) జె. వెంగళరావు :– మీరు, రాజుగారు మంత్రులుగా ఉన్నప్పుడు ఎన్ని జుడిషియల్ ఎన్‌క్వయిరీస్ చేశారో నాకు తెలుసు. ఇంకెవరయినా మాట్లాడితే దానికి వెయిట్ ఉన్నది, నేను ఒప్పుకొంటాను గాని మీరు, రాజుగారు మాట్లాడితే నేను ఒప్పుకోను. అక్కడ పోలీసువారు ఎంతో జాగ్రత్తగా, నిగ్రహంతో ప్రవర్తించారు. ప్రొహిబిటరీ ఆర్డర్సును డివై చేసి కొంతమంది స్త్రీలు అక్కడికి వచ్చినప్పుడు కూడా వారు ఎంతో మర్యాదతో చెప్పారు. అక్కడకు వెళ్లినవారితో నేను మాట్లాడాను. వారు ప్రశాంతంగా వారిని వెళ్లిపోవలసిందిగా ప్రార్థిస్తేకూడ వినకుండా పోలీసు ఆఫీసర్సుమీద రాళ్లు వేయటం, దౌర్జన్యం చేయటం, పోలీసు ఆఫీసర్సుకు దెబ్బలు తగలటం తమకు తెలియంది కాదు. అట్లాంటి గత్యంతరంలేని పరిస్థితులలో పోలీసు చర్యలు తీసుకోవలసివచ్చినదని మనవిచేస్తున్నాను. అరెస్టుచేసిన 15 మందిని కోర్టువారి ఎదుట హాజరు పెట్టటం జరిగిందని మనవిచేస్తున్నాను,

Mr. Speaker :—I am not putting the motion to vote.

(శ్రీ) కోండాలక్ష్మణ్ బాపూజీ :– ఓటు ఆవసరం లేదు. Tomorrow he should see that nothing happens.

(శ్రీ) వి.బి.రాజు :– అధ్యక్షా, హోమ్ మినిస్టరుగారు మాట్లాడినారు అంటే గవర్నమెంటు మాట్లాడినట్లే కదా. వారు రెండు విషయాలు చెప్పారు. ఒకటి కార్పొరేషన్‌కు గవర్నమెంటుకు ఇది వదలిపెట్టవలసినది; తక్కినవారు ఇందులో జోక్యం కలుగచేసుకోకూడదు అని చెప్పారు. వారితోపాటు అది నేను కూడా యాక్సెప్ట్ చేస్తున్నాను Iam accepting the challenges అసలు కార్పొరేషన్‌కు గవర్నమెంటుకు మధ్య జరిగినదాంట్లో జోక్యం ఎవరిది ఉన్నదో నిజంగా మీరు కనుక్కోవాలని కోరుతున్నాను. వారు చెప్పిన రెండవ విషయం–వారిని వదలిపెట్టినతరువాత, అందరం కూర్చుని ఆ మెమోరియల్‌కోసం మార్గం ఉన్నది అన్నారు. అది కమిట్‌మెంట్.

(శ్రీ) జె. వెంగళరావు :– నేను కమిట్‌మెంట్‌గా అనలేదు. నిజంగా ఇంటరెస్ట్ ఉంటే ఆలోచించవచ్చు అన్నాను.

(శ్రీ) వి.బి రాజు :—నేను ఒప్పుకొన్నాను. ఆలోచిద్దాం.

మిస్టర్ స్పీకర్ :—మీరు వారు అందరూ కూర్చుని ఆలోచన చేసి ఏదో ఒక నిర్ణయం చేయండి.

శ్రీ వి.బి.రాజు :— హోమ్ మినిస్టర్ గారు, మేయరు–ఇద్దరు కూర్చు నిచే స్తే..

శ్రీ జె. వెంగళరావు :—ఆది మా ఇద్దరికే వదలిపెట్టి ఉంటే యీ బాధ వచ్చేది కాదు.

మిస్టర్ స్పీకర్ :—రేపు ఉదయం 8.30 గం. ల వరకు సభను వాయిదా వేయడమైనది.

The House then adjourned till half-past eight of the clock on Wednesday the 25th February, 1970.